# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం, ఆగస్టు 11, 2025 | సంపుటి - 20 | సంచిక 211 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## కాటారంలో నేడు మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన



కాటారం : రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు నేడు కాటారంలో పర్యటించనున్నట్లు కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కాటారం సబ్ డివిజన్‌లోని మహాముత్తారం, పలిమెల, మహాదేవపూర్, మల్హార్‌రావు, కాటారం మండలాలకు సంబంధించిన లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, సిఎమ్మార్‌ఎఫ్ చెక్కులు, కళ్యాణలక్ష్మీచెక్కులు, మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రీపాద చిల్డ్రన్ పార్కు, మద్దులాపల్లి, ధర్మసాగర్, అంకుషాపూర్, రేగులగూడెం నూతనంగా మంజూరైన గ్రామపంచాయితీ భవనాలు, అంగన్వాడీ భవనాలకు శంఖుస్థాపన చేయనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

2



## దేవాదుల ప్రాజెక్టు పూర్తికి కట్టుబడి ఉన్నాం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్ : దేవాదుల ప్రాజెక్ట్‌కు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో నిర్మించడానికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ములుగు, ఆగస్ట్ 10: దేవాదుల ప్రాజెక్ట్‌కు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో నిర్మించడానికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. అయితే ఈ ప్రాజక్ట్ కారణంగా.. పొరుగునున్న ఛత్తీస్‌గఢ్‌లో మునిగిపోయే ప్రాంతాలకు పరిహారం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఇక ఈ ప్రాజెక్ట్ భూసేకరణకు సంబంధించి.. సాధ్యమైనంత త్వరగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లను ఆయన ఆదేశించారు. రైతులకు న్యాయబద్ధమైన.. మానవీయ కోణంలో ఆలోచించి పరిహారం అందిస్తామని పేర్కొన్నారు. 2లో


# కబ్జాలపై ఫుల్ ఫోకస్

### రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ : తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో వర్షాలు, వరదలపై ప్రజలకు ఎప్పటికప్పుడు మెసేజ్‌ల ద్వారా అలర్ట్ ఇస్తున్నామని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు సూచించారు. భారీ వర్షాల కారణంగా హైదరాబాద్ మహా నగరంలో ఏర్పడిన సమస్యలపై ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి పొన్నం విలేకర్లతో మాట్లాడుతూ.. ఓఆర్ఆర్ లోపల వర్షాల కారణంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వరదలు, ఇబ్బందులు అనేవి ఇవాళ ఒక్క రోజే ఏర్పడిన సమస్య కాదని ఆయన పేర్కొన్నారు. 1931 జనాభాకు అనుగుణంగా పెట్టిన వ్యవస్థ నేటికీ పని చేస్తోం దన్నారు. హైదరాబాద్‌లో తాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థపై ఎప్పటి కప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నామని చెప్పారు. జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, హైడ్రా, వాటర్ బోర్డ్, ట్రాఫిక్ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు.

మిగతా 2లో



2

## నేడు ఇడి విచారణకు నటుడు రానా

బెట్టింగ్ యాప్ ప్రమోషన్ల కేసులో సోమవారం నటుడు రానా ఇడి విచారణకు హాజరుకానున్నారు. నటులు, యాంకర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్యూయెన్సర్లు, టీవీ హొస్ట్‌లతో సహా 29 మందిపై అక్రమ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించినందుకు ఇడి కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసు జంగ్లీ రమ్మీ, ఎ23, జీట్‌విన్, పారిమ్యాచ్, టోటస్ 365 వంటి ప్లాట్ ఫామ్‌లకు చెల్లించిన ప్రమోషన్లపై నమోదైంది. 1867 పబ్లిక్ జూదం చట్టం కింద పంజాగుట్ట, మియాపూర్, సైబరాబాద్, సూర్యాపేటలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలలో ఐదు వేరువేరు ఎఫ్‌ఐఆర్‌ను నమోయ్యాయి.

## వాళ్లు ప్రతి ఒక్కరికీ తామే బాస్‌లు అనుకుంటున్నారు..



### అమెరికాపై రక్షణమంత్రి రాజ్‌నాథ్ ఫైర్

అమెరికా తనపట్ల వ్యవహరిస్తున్న తీరుపై భారత్ మరోసారి మండిపడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. భారత వస్తువులపై అదనంగా 25 శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో రాజ్‌నాథ్ తాజా వ్యాఖ్యలు చేశారు. కొన్ని దేశాలు భారత ఆర్థిక పురోగతిని అసూయతో చూస్తూ ఆ పురోగతిని 2లో



## త్వరలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

### బెంగళూరులో ప్రధాని నరేంద్ర మోదీ

బెంగళూరు: ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి బెంగళూరుకు వచ్చాను అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బెంగళూరులో ఆయన మూడు వందేభారత్ రైళ్లు, మెట్రో ఎల్లో మార్గాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ విజయంలో బెంగళూరు కూడా భాగస్వామి అని తెలిపారు. ఉగ్రవాదుల స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని పేర్కొన్నారు. మౌలిక సౌకర్యాలు మరింత అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టామని అన్నారు. మౌలిక సౌకర్యాల కల్పనలో బెంగళూరు రోల్‌మోడల్‌గా నిలిచిందని కొనియాడారు. ప్రపంచంలో భారత్ మూడో అతి పెద్ద మెట్రో నెట్‌వర్క్ కలిగి ఉందని తెలిపారు. భారత్ వేగవంతమైన అభివృద్ధిని నమోదు చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. 2లో

## హైదరాబాద్‌లో సీఎం ఆకస్మిక పర్యటన



హైదరాబాద్, ఆగస్ట్ 10: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో హైదరాబాద్ మహానగరం తడిసి ముద్దవుతోంది. వరుసగా ప్రతి రోజూ నగరంలో ఏదో ఒక ప్రాంతంలో భారీ వర్షం కురుస్తూనే ఉంది. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు నానావస్థలు పడుతున్నారు. రహదారులపై సైతం భారీగా వర్షపు నీరు నిలిచి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీలోని మురుగు నీరు సైతం రహదారులపైకి భారీగా వచ్చి చేరుతుంది. అలాగే ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. అలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. ఆదివారం హైదరాబాద్‌లోని వరద ముంపు ప్రాంతాలను ఉన్నతాధికారులతో కలిసి ఆయన స్వయంగా పరిశీలించారు. ఆ క్రమంలో బల్కంపేటలోని ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. అందులో భాగంగా బస్తీ వాసులతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మంచి నీరు ఎలా వస్తుంది.. అందులో ఏమైనా మురుగు నీరు కలుస్తోందా? అంటూ వారిని మిగతా 2లో



2

## రాహుల్ గాంధీకి కర్నాటక ఎన్నికల అధికారి నోటీసులు..!

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కర్నాటక రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నోటీసులు జారీ చేశారు. ఇటీవల ఓట్ల దొంగతనంపై ఆయన చేసిన ఆరోపణలకు సంబంధించి డాక్యుమెంటరీ ఆధారాలను సమర్పించాలని కోరారు. మహదేవపుర నియోజకవర్గంలోనే నకిలీ ఎంట్రీలు, ఫేక్ అడ్రస్‌లు, ఒకే చోట రిజిస్ట్రేషన్ ద్వారా 1,00,250 ఓట్లు దొంగిలించారని రాహుల్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈసీఐ డేటా ఆధారంగా 70 సంవత్సరాల ఓటరు శకున్ రాణి రెండుసార్లు ఓటు వేశారన్న రాహుల్ ఆరోపణలపై నోటీసుల్లో పేర్కొంది.

# ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా కృషి

ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి కృష్ణ, గోదావరి జలాలను వినియోగించుకుంటూ సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర, ఎర్రుపాలెం మండలాలకు సాగునీరు అందించేందుకు 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం పనులకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్ట రాగమయి లతో కలిసి శంకుస్థాపన చేశారు.



### 630 కోట్లతో 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ

సంవత్సర కాలంలో జవహర్ ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలి.

సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలిస్తాం.

బనకచెర్ల ప్రాజెక్టు అన్ని దశలలో అడ్డుకుంటాం.

శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం బట్టి, మంత్రులు ఉత్తంకుమార్, కోమటిరెడ్డి, పొంగులేటి, వాకాటి శ్రీహరి.

ఖమ్మం : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నాగార్జునసాగర్ 3వ జోన్ లో ఉన్న ఆయకట్టుకు రెండవ జోన్ నుంచి సాగు నీరు అందించాలని ఈ ప్రాంత ప్రజలు కొన్ని దశాబ్దాలుగా పాలకులకు అనేక సార్లు విజ్ఞప్తి చేశారని అన్నారు. మధిర ప్రాంతంలో కట్టలేరు, వైరా, మున్నెరు నదులు ప్రవహిస్తున్నా నీరు మనకు అందలేదని అన్నారు. కట్టలేరు ప్రాజెక్టు ఆధునికరణ పూర్తి చేశామని అన్నారు. 2012 ప్రాంతంలో జవహర్ ఎత్తిపోతల పథకానికి మంజూరు ప్రతిపాదనలు సమర్పించామని, గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురి చేశారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం దృష్టికి ఈ ప్రాజెక్టు తీసుకుని వచ్చి, సర్వే నిర్వహించి, నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మధిర ప్రాంతంలో అధికంగా వ్యవసాయంపై ప్రజలు ఆధారపడి ఉన్నారని, నీటిని సద్వినియోగం చేసుకుంటేనే ఇక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. చిరకాలం గుర్తుండే అద్భుతమైన ప్రాజెక్టుకు నేడు శంకుస్థాపన చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. పాలేరు నుంచి సత్తుపల్లి వరకు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారానే పంటలు పండుతున్నాయని అన్నారు. ప్రతి రోజూ 11 టీఎంసీల నీరు ఆంధ్రప్రదేశ్ తీసుకునేలా పనులు చేస్తుందని 2లో



# బీజేపీలో చేరిన గువ్వల

### కండువా కప్పి స్వాగతం పలికిన అధ్యక్షుడు రాంచందర్ రావు

హైదరాబాద్ : రానున్న రోజుల్లో వివిధ పార్టీల నుంచి తమ పార్టీలోకి అనేక మంది నాయకులు పెద్ద ఎత్తున రానున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల రాజు ఆదివారం బిజెపిలో చేరారు. నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి గువ్వల తన అనుచరులతో వచ్చారు. పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావుకు గువ్వల మెడలో పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు ప్రసంగిస్తూ అవుటర్ రింగ్ రోడ్డు వద్ద గ్రేటర్‌కు గేట్ వే ఆఫ్ హైదరాబాద్ స్వాగత ద్వారం నిర్మించాలని అధికారులను ఆదేశించడాన్ని ప్రస్తావిస్తూ బిజెపిలోకి గేట్ వే ఆఫ్ తెలంగాణగా మారుతుందన్నారు.

మిగతా 2లో

# కాటారంలో నేడు మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన

ఏఎంసీ పాలకవర్గం ప్రమాణస్వీకారం.. కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు హాజరు కానున్నారు. ఏఎంసీ చైర్‌పర్సన్‌గా పంతకాని తిర్మల సమ్మయ్య, వైస్ చైర్మన్‌తో పాటు సభ్యులతో కూడిన పాలకవర్గం ప్రమాణస్వీకారం చేయనున్నారు.

# బీజేపీలో చేరిన గువ్వల

ఇప్పుడు బాలరాజు చేరినట్లే ఇంకా వివిధ పార్టీల నుంచి అనేక మంది నాయకులు రాబోతున్నారని ఆయన తెలిపారు. మేధావులు, న్యాయవాదులు, రైతులు, యువకులు, మహిళలు, నిరుద్యోగులు బిజెపిలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. తాను పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత 16 జిల్లాల్లో 3500 కిలో మీటర్ల వరకూ పర్యటించానని అన్నారు. ఈ సందర్భంగా వేలాది మంది కార్యకర్తలను కలుసుకున్నానని, దారి పొడుగునా ప్రజలు తమ సమస్యల గురించి చెప్పారని ఆయన తెలిపారు. కాంగ్రెస్‌ను ప్రజలు విశ్వసించి ఓట్లు వేసి గెలిపిస్తే, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలన చూశారు కాబట్టి ఒక దఫా బిజెపికి అధికారం ఇచ్చి చూడండి అని ఆయన కోరారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఫేక్ ఓట్లు, ఓట్ల చోరీ అంటూ కొత్త రాగం అందుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని రాంచందర్ రావు విమర్శించారు. హిమాచల్ ప్రదేశ్, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ గెలుపొందినప్పుడు ఫేక్ ఓట్లు, ఓట్ల చోరీ గుర్తు రాలేదా? అని ఆయన ప్రశ్నించారు. బిజెపి ఓడినా, గెలుపొందినా ప్రజాస్వామ్యాన్ని విశ్వసిస్తుందని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రసంగిస్తూ దేశ భక్తి కలిగిన అనేక మంది ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలు బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. ప్రధాని మోడి ప్రతి పేద వాడికి సంక్షేమం, ప్రభుత్వ ఫలాలు, గౌరవం అందాలని ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. నిబద్ధత గల కార్యకర్తగా పని చేస్తానని గువ్వల తెలిపారు.

# కబ్జాలపై ఫుల్ ఫోకస్

141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో 84 పూర్తయ్యాయన్నారు మంత్రి పొన్నం. మిగిలిన పాయింట్స్ పై చర్యలు సైతం తీసుకుంటామని చెప్పారు. అయితే ప్రభుత్వం ఎంత చేస్తున్నా.. ప్రజల వైపు నుంచి సహకారం సైతం కావాలన్నారు. ఇక నగరంలోని అన్ని ప్రాంతాల్లో వాటర్ లాగింగ్ పాయింట్స్ పై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఇక, నగరంలో కబ్జా, ఆక్రమణలపై స్పెషల్ ఫోకస్ పెట్టామని తెలిపారు. హైడ్రాకు అధికారం ఇచ్చి.. అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రకృతి వల్ల జరుగుతుంది కాబట్టి అందరం కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ప్రజల కోసం అప్రమత్తంగా పని చేయాలని అధికారులకు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. వర్షం నీళ్లు వృథా కాకుండా.. వాటిని పరిరక్షించాలన్నారు. వర్షపు నీటి సంరక్షణపై దృష్టి సారించాలని నగరంలోని అపార్ట్‌మెంట్ వాసులకు ఆయన సూచించారు. దీని వల్ల గ్రౌండ్ వాటర్ పెరిగి ఎండాకాలంలో ఆ నీరు తిరిగి మనకు ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం వివరించారు.

# రిపోర్ట్ చూసి నిర్ఘాంతపోయాం

ఈ ప్రాజెక్ట్‌ను తమ హయాంలోనే పూర్తి చేస్తామని ప్రకటించారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ అందించిన రిపోర్టును సంక్షిప్తం చేసిన ముగ్గురు అధికారులు కమిషన్ నివేదిక చూసి తాము నిర్ఘాంతపోయామన్నారు. కాళేశ్వరం డిజైన్ చేసింది వారే.. కూలిపోయింది వారి హయంలోనే అంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. కాళేశ్వరంపై విచారణకు కమిషన్ ఆదేశిస్తే.. గత పాలకుల అవినీతి, అసమర్థత కారణంగానే కూలిపోయిందని చెప్పారని తెలిపారు. ఈ రిపోర్ట్ తాను కానీ.. సీఎం రేవంత్ రెడ్డి కానీ ఇవ్వలేదని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఇందులో ఎలాంటి రాజకీయాలు లేవని మంత్రి ఉత్తమ్ కుండబద్దలు కొట్టారు. ప్రాజెక్ట్ నిర్మించి.. కూల్చి మళ్ళీ మేమే కడతామంటే ఎలా అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. నీటిని మూడు బ్యారేజీల్లో నిలువ ఉంచ వద్దని ఎన్‌డీఎస్‌ఏ గతంలోనే స్పష్టం చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయినా నీటిని విడుదల చేస్తే గ్రామాలు కొట్టుకు పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాము తుమ్మడిహట్టి ప్రాజెక్ట్ నిర్మించి తీరుతామని స్పష్టం చేశారు. ఇక ఏపీలో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌కు తాము పూర్తి వ్యతిరేకమని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని కేంద్రానికి స్పష్టం చేశామని ఆయన గుర్తు చేశారు. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ అంశంలో తాము చట్టపరంగా.. న్యాయ పరంగా ముందుకు వెళతానని మంత్రి ఉత్తమ్ వివరించారు.

# మాట మార్చిన ఎంఎల్ఏ మల్లారెడ్డి

మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మరోసారి మాట మార్చేశారు. ఇకపై రాజకీయాలకు దూరంగా ఉంటూ విద్యా సంస్థలను నడుపుకుంటానని చెప్పిన ఎమ్మెల్యే మల్లారెడ్డి 24 గంటల్లోనే తాను అలా అనలేదని చెప్పారు.రాజకీయాల్లో రిటైర్‌మెంట్ లేదని,తన చివరి శ్వాస వరకు ప్రజాసేవలోనే ఉంటానని తెలిపారు. ఆదివారం మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటానని తాను అనలేదన్నారు.శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన ఎంపిగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేశానని, ఇకపై రాజకీయాలకు దూరంగా ఉంటూ దేశవ్యాప్తంగా విద్యాసంస్థలను పెడతానని పేర్కొన్నారు. ఆయన మాట్లాడిన మాటలు రాష్ట్ర వ్యాప్తంగా వైరల్‌గా మారిపోయాయి. బిజెపి, టిడిపి పార్టీలో చేరుతున్నారా అని ఓ విలేకరి అడగగా తాను ఏ పార్టీలోకి పోనని, ఇంకా ఎమ్మెల్యేగా మూడు సంవత్సరాల పదవీ కాలం ఉందని,బిఆర్ఎస్‌లోనే కొనసాగుతానని మాత్రమే చెప్పానని పేర్కొన్నారు.ఈ విషయమై జవహర్‌నగర్‌లో మీడియాతో మాట్లాడుతూ తన వయస్సు 73 ఏళ్లని జపాన్‌లో ఏ విధంగా రిటైర్‌మెంట్ అనేది ఉండదో%ౕ%తనకు కూడా రాజకీయాల్లో రిటైర్‌మెంట్ ఉండదన్నారు.




# ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా కృషి

ఈ దోపిడి ఇలాగే కొనసాగితే 20 రోజులలో శ్రీశైలం ఖాళీ అవుతుందని, నాగార్జునసాగర్ చివరి ఆయకట్టు సాగు నీరు అందేలా పోరాటాలు కొనసాగించాలని అన్నారు. జలవనరుల శాఖ నుంచి కోర్టు వరకు అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ రాయలసీమ ప్రాజెక్టులు, బనకచర్ల ప్రాజెక్టు అడ్డుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం 7 మండలాలను ఏపి కు కట్టబెట్టడం అన్యాయమని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుకు ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని, తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసిన తర్వాత, వరద జిల్లాలో మన హక్కు తేలిన తర్వాతే కింది రాష్ట్రాలు ప్రాజెక్టుల గురించి ఆలోచించాలని ఆయన అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ, గత పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను గత పాలకులు మోసం చేశారని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తున్నామని అన్నారు. వరి పండించిన రైతులకు గిట్టుబాటు ధరతో పాటు క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన రైతులు పండించిన సన్న రకం ధాన్యాన్ని బియ్యం గా మార్చి పేద ప్రజలకు రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. వైద్య , విద్యా, వ్యవసాయ రంగాలలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. తక్కువ ఖర్చు 630 కోట్లతో 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే దిశగా జవహర్ ఎత్తిపోతల పథకం ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు బలోపేతం చేయాలని ఆయన కోరారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం ప్రాంతంతో తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని అన్నారు. మధిర ప్రాంతానికి గేమ్ చేంజర్ గా జవహర్ ఎత్తిపోతల పథకం ఉంటుందని అన్నారు. 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం పనులను సంవత్సరం లోపు పూర్తి చేయాలని మంత్రి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జవహర్ ఎత్తిపోతల పథకం ద్వారా 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని, వైరా నదిలో 120 రోజులలో 4 టీఎంసీలు ఎత్తిపోసెలా ఈ ప్రాజెక్టు రూప కల్పన చేశామని, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 190 ఎకరాల భూ సేకరణ చేయాల్సి ఉంటుందని దీనికోసం ప్రత్యేకంగా 45 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. మధిర మండలంలో 13 వేల ఎకరాల, ఎర్రుపాలెం మండలంలో 19 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అన్నారు. గత పాలకులు చేసిన అస్తవ్యస్త పాలన కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చితికి పోయిందని, అటువంటి సమయంలో ఆర్థిక శాఖ, విద్యుత్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న డిప్యూటీ సీఎం అద్భుతంగా పనిచేస్తున్నారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ పేదల సంక్షేమాన్ని కొనసాగిస్తున్నారని, అదే సమయంలో పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పుష్కలంగా గోదావరి నది జలాలు తీసుకొని వస్తామని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకంగా పనిచేస్తుందని, గోదావరి నది బోర్డు నుంచి సిడబ్ల్యుసి వరకు ప్రతి దశలో ఆ ప్రాజెక్టును అడ్డుకుంటామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో గత పాలకులు చేసిన అవినీతి కారణంగానే ఆ ప్రాజెక్టు కూలిపోయిందని జస్టిస్ కమిషన్ రిపోర్ట్ అందించిందని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, దిండి, సీతారామ, పాలమూరు, దేవాదుల ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ప్రతి అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామన్నారు. భూ భారతితో పేద రైతులకు న్యాయం చేశామన్నారు. రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. రూ. 1200 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. వంగవీడుకు డబల్ రోడ్ వేస్తామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,లి జోన్ 3 లో ఉన్న బ్రాంచీ కేనాల్ మీద మధిర, ఎర్రుపాలెంలో 33 వేల ఎకరాల ఆయకట్టు ఉన్నా నీరు సరిగ్గా అందక రైతులు అనేక ఇబ్బందులకు గురి అయ్యారని తెలిపారు. 630 కోట్ల 30 లక్షల రూపాయలను ఖర్చు చేసి జవహర్ ఎత్తిపోతల పథకం నిర్మించడం ద్వారా ఆంధ్ర తో సంబంధం లేకుండా జోన్ 3 ఆయకట్టు జోన్ 2 పరిధిలోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. గోదావరి నీటిని పాలేరు తీసుకొని వచ్చి కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ఉన్న 33 వేల ఎకరాల రెండు పంటలు పండుతూ సస్యశ్యామలంగా పండించడం కోసం ఈ స్కీం ఉపయోగపడుతుందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం, ఉగాది నుండి రేషన్ కార్డు ద్వారా నాణ్యమైన సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు జారీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. మొదటి విడత కింద 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు అందుతుందని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా డబ్బులు పడుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఇర్రిగేషన్ సీఈ రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇడి విచారణకు నటుడు రానా

ఈ కేసులో మనీలాండరింగ్ జరిగిందనే కోణంలో ఇడి అధికారులు దృష్టి సారించారు. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఇసిఐఆర్) నమోదు చేసింది. ఇందులో బాగంగా కేసులో ఉన్న నిందితులను వరుసగా ఇడి విచారిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో నటులు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండలను విచారించగా, సోమవారం దగ్గుబాటి రానా విచారణకు హాజరుకానున్నారు. ఈ మేరకు ఇప్పటికే విచారణకు హాజరుకావాలంటూ రానాకు ఇడి అధికారులు నోటీసులు జారీ చేశారు. కాగా, ఇదే కేసులో 13వ తేదీన నటి మంచు లక్ష్మివిచారణకు హాజరు కానున్నారు.

# హైదరాబాద్‌లో సీఎం ఆకస్మిక పర్యటన

స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే అంతకుముందు అమీర్‌పేట మైత్రీవనం సమీప ంలోని గంగూబాయి బస్తీ, బుద్ధ నగర్‌ను ఆయన సందర్శించారు. స్థానికుల సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను వెంటనే యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలాగే వర్షాల నేపథ్య ంలో సహాయక చర్యలపై సీఎం ఆరా తీశారు. ఈ వరద ప్రభావంపై హైడ్రా కమిషనర్ సహా ఇతర అధికారులను ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా డ్రైనేజీ వ్యవస్థను సైతం పరిశీలించారు. ముంపు సమస్య రాకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మంత్రి పొన్నం సమీక్ష.. మరోవైపు.. హైదరా బాద్‌లో భారీ వర్షాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం సచివాలయంలో ఉన్నతాధికారు లతో సమీక్ష నిర్వహించారు. లోతట్టు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికా రులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఆ క్రమంలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద అప్రమ త్తంగా ఉండాలని హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండీని ఆదేశించారు. అలాగే నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ముఖ్యమైన కూడళ్లలో ట్రాఫిక్ సిబ్బందికి విడతల వారీగా డ్యూటీలు వేయాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

# వాళ్లు ప్రతి ఒక్కరికీ తామే బాస్‌లు అనుకుంటున్నారు..

అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. కొందరు 'బాస్'లు భారతదేశం వేగంగా అభివృద్ధి చెందడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. 'మనమే అందరికీ బాస్ అయితే, భారత్ ఇంత వేగంగా ఎలా అభివృద్ధి చెందుతోంది అని వాళ్లు అసూయ పడుతున్నారు' అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మధ్యప్రదేశ్‌లోని రైసెన్ జిల్లా ఉమరియా గ్రామంలో బీఈఎంఎల్ కొత్త యూనిట్‌కు శంకుస్థాపన చేసిన సందర్భంగా రాజ్‌నాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని దేశాలు భారతీయ ఉత్పత్తులను ఇతర దేశాల ఉత్పత్తుల కంటే ఖరీదైనవిగా చేయడానికి ప్రయత్నిస్తున్నాయని రాజ్‌నాథ్ ఆరోపించారు. తద్వారా ధరలు పెరిగితే ప్రపంచం వాటిని కొనడం మానేస్తుందని ఆ దేశాలు భావిస్తున్నాయని అన్నారు. అయితే భారత్ వేగంగా ముందుకు సాగుతోందని, ఇప్పుడు ఏ శక్తీ భారత్‌ను ప్రపంచంలో గొప్ప శక్తిగా ఎదగకుండా ఆపలేదని చెప్పారు.

# రాహుల్ గాంధీకి కర్నాటక ఎన్నికల అధికారి నోటీసులు..!

సీఈవో కార్యాలయం ప్రాథమిక విచారణలో ఆమె ఒకేసారి మాత్రమే ఓటు వేసిందని పేర్కొంది. శకున్ రాణి లేదంటే.. మరెవరైనా సరే రెండుసార్లు ఓటు వేశారని మీరు నిర్ధారించిన సంబంధిత పత్రాలను అందించాలని.. తద్వారా వివరణాత్మకంగా విచారణ చేపట్టవచ్చని సీఈవో అన్బుకుమార్ నోటీసుల్లో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రజంటేషన్‌లో చూపించిన టిక్ మార్క్ చేసిన పత్రం పోలింగ్ అధికారి జారీ చేసిన పత్రం కూడా కాదని వెల్లడైందని ఆయన పేర్కొన్నారు. న్యూఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ బీజేపీకి ప్రయోజనం చేకూర్చేందుకు ఎన్నికలను ఈసీ కొరియోగ్రఫీ చేస్తోందని ఆరోపించారు. ఈ సమావేశంలోనే మహదేవపుర నియోజకవర్గంలో ఫేక్ ఓటర్ల నమోదు, ఫేక్ చిరునామాలు, ఒకే చోట బల్క్ రిజిస్ట్రేషన్ ద్వారా లక్షకుపైగా ఓట్లను దొంగిలించినట్లుగా రాహుల్ ఆరోపించారు. ఇది ఎన్నికల కమిషన్ డేటా అని.. ఈ సమాచారాన్ని ఎవరూ తిరస్కరించలేరన్నారు. అయితే, ఈసీని మరోసారి టార్గెట్ చేస్తూ %జశీవఎష్ట్రశీతీఱ.ఱఅ% వెబ్‌సైట్‌ను లాంచ్ చేశారు. ఇందులో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఢిల్లీకి వెంకయ్యనాయుడు..

## ఆసక్తికర పరిణామాలు..!

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఢిల్లీ పర్యటనలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆయన ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి కీలక నేతలతో భేటీ అయ్యారు. అలాగే, ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశం, ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్‌ను కలిశారు. దేశ్‌బంధు గుప్త రోడ్‌లో కొత్తగా నిర్మించిన రాష్ట్రీయ్ స్వయం సేవక్ సంఘ్ కార్యాలయం 'కేశవ్ కుంజ్'ను ఆదివారం సందర్శించిన ఆయన.. సంస్థ ప్రాంగణంలో ఉన్న 'శ్రీ కేశవ్ బలీరాం హెడ్గేవార్' విగ్రహానికి నివాళు లర్పించారు. వెంకయ్య వెంట ఆయన మిత్రులు డాక్టర్ కామినేని శ్రీనివాస్, తుమ్మల రంగారావు ఉన్నారు. శనివారం ప్రధాని మోదీతో సమావేశమైన వెంకయ్య నాయుడు ఢిల్లీలో ప్రత్యేకంగా సమావేశమైన ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ ఒక వైపు ఉప రాష్ట్రపతి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల, మరోవైపు పార్టీ జాతీయ అధ్యక్షుడి నియామకం తదితర పరిణామాల నేపథ్యంలో ఆయన పర్యటన ఆసక్తికరంగా మారింది. ఢిల్లీ పర్యటన సందర్భంగా కీలక అంశాలపై వెంకయ్య నాయుడుతో కేంద్ర ప్రభుత్వ, ఆర్ఎస్ఎస్ ముఖ్యులు చర్చించి.. సలహాలు సూచనలు కోరినట్లు సమాచారం.



# విశ్వగురూ.. వింటున్నారా?

పహల్గాంలో చిందిన రక్తం ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వ పటిమ మీద అనేక ప్రశ్నలకు అంకురమైంది. 11 ఏండ్లుగా కప్పుకొన్న ముసుగు తొలగిపోయింది. సంఘ్ పరివార్ వీరభక్తులు సైతం పెదవి విరుస్తూ, నిట్టూర్పు విడుస్తున్నారు. పార్లమెంటు సాక్షిగా విపక్షాలు సంధించిన ప్రశ్నలు, మోదీ ఇజం వెనుకున్న అసలు నిజాన్ని వెలికితీస్తున్నాయనే చెప్పాలి. దశాబ్దకాలం తర్వాత మొదటిసారి భారతీయ సమాజంలో, సామాజిక మాధ్యమాల్లో మోదీని కీర్తించేవారి సంఖ్య కన్నా ప్రశ్నించేవారి సంఖ్య పెరిగిపోయింది. బాలాకోట్ దాడుల తర్వాత సర్జికల్ స్ట్రైక్స్ అన్నారు. ఉరి సర్జికల్ స్ట్రైక్స్ అన్నారు. పుల్వామాకు ప్రతీకార దాడి అన్నారు. ఉగ్రవాదుల పీచమణిచామన్నారు. పాకిస్థాన్‌లోకి చొచ్చుకెళ్లి ఉగ్రస్థావరాలను భస్మీపటలం చేశామన్నారు. అయినా పహల్గాం మారణకాండ ఆగలేదు. ఉగ్రవాదులు ఆయుధాలతో దర్జాగా వచ్చారు. భారతీయులను చంపి దర్జాగా వెళ్లిపోయారు. సర్జికల్‌స్ట్రైక్ స్థానంలో ఆపరేషన్ సిందూర్ వచ్చి చేరింది. పేరు మారిందే తప్ప, పాలకుల తీరు మాత్రం మారలేదు. మారణకాండకు నైతిక బాధ్యత వహించే దమ్ములేదు, మారణకాండలను నిరోధించే ఇంటెలిజెన్స్ లేదు. అయినాసరే తమది దమ్మున్న ప్రభుత్వమని రొమ్ము విరుచుకుని తిరుగుతారు. ఇది నా మాట కాదు, పహల్గాంలో చిందిన అమాయకుల రక్తాన్ని చూసిన సగటు భారతీయుడి మాట. పార్లమెంటు సాక్షిగా జవాబు దొరకని ఎన్నో ప్రశ్నలను చర్చించుకోవలసిన సమయమిది. విశ్వగురూ.. వింటున్నారా! చరిత్ర లోతుల్లోకి వెళ్లి నెహ్రూ, ఇందిరా వైఫల్యాలను ప్రశ్నించడం మినహాయించి వర్తమానంలో మీ పాలనలో జరిగిన, జరుగుతున్న వైఫల్యాలకు ఒక్కసారైనా నైతికబాధ్యత వహించారా! కాందహార్ నుంచి పహల్గాం వరకూ చెప్పుకొంటూపోతే అంతులేని వైఫల్యాలు. గల్వాన్, బాలాకోట్, పఠాన్‌కోట్, ఢిల్లీ, అనంతనాగ్, పార్లమెంటుపై దాడి, చివరికి పహల్గాం ఒకటా, రెండా. ఏండ్లు గడుస్తున్నా మణిపూర్ మంటలు ఆరడమే లేదు. స్వీయ ప్రచారంలో ముందుంటారు, విజయాలన్నీ మీ ఖాతాలో వేసుకుంటారు, వైఫల్యాలకు మాత్రం బాధ్యత తీసుకోరు. మీది రాజకీయమా.. పలాయనవాదమా? నిజంగా పాకిస్థాన్ శరణువేడితే, మెడలు వంచాలి, కండిషన్లు పెట్టాలి. కానీ, పాకిస్థాన్‌ను ఎండగడుతూ ప్రపంచ యాత్రలు చేయడమెందుకు? పోనీ ఇంతా కష్టపడి ప్రపంచయాత్రలు చేసొస్తే ఒక్కటంటే ఒక్క దేశం కూడా పాకిస్థాన్‌ను బహిరంగంగా ఖండించిన పాపానపోలేదు. జీ8 దేశాలు, కామన్వెల్త్ దేశాలు, నేపాల్, భూటాన్ లాంటి అతిచిన్న దేశాలు సైతం మౌనంగా ఉండిపోయాయి. ఇదేనా విశ్వగురు దౌత్య నీతి? వందల కోట్ల రూపాయల ప్రపంచ యాత్రలు ఉత్త విహార యాత్రలేనా? ఉగ్రవాదులకు పాకిస్థాన్ ఊతమిస్తుందని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం తప్పించి ఆ దేశాన్ని ఉగ్రదేశంగా ప్రపంచం ముందు నిలబెట్టింది లేదు. పాకిస్థాన్‌ను వ్యతిరేకిస్తూ తీర్మానాలు ప్రవేశపెట్టింది లేదు. ప్రపంచ బ్యాంకు పాకిస్థాన్‌కు ఉదారంగా రుణాలిస్తుంటే చోద్యం చూడటం మినహా చేసిందేమున్నది? శరణుజొచ్చిన పాకిస్థాన్ నుంచి పీవోకేను డిమాండ్ చేయకుండా ఏకపక్షంగా కాల్పుల విరమణ ఎందుకు ప్రకటించారో మోదీ–షా ద్వయం సమాధానం చెప్పాలి? యుద్ధంలో నిర్ణయాలను తీసుకునే సంపూర్ణ స్వేచ్ఛను భారత సైన్యానికి ఇచ్చామని ఘనంగా ప్రకటించిన మోదీ.. కాల్పుల విరమణ నిర్ణయం సైన్యం సమ్మతితోనే తీసుకున్నారా? ప్రతిపక్షాలే కాదు, ఇవ్వాళ దేశమంతా ఇదే ప్రశ్నిస్తున్నది? అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రమేయం లేకుండానే కాల్పుల విరమణ జరిగిందా? ఆయన అబద్ధాలు చెబుతున్నాడా? మరెందుకు విశ్వగురువు నోటి నుంచి ట్రంప్ ప్రేలాపనలను ఖండిస్తూ ఒక్క మాటైనా రావడం లేదు. ఆపరేషన్ సిందూర్ లక్ష్యం పాకిస్థాన్‌లోకి ప్రవేశించడం, ఆక్రమించడం కానేకాదని రక్షణ శాఖ మంత్రి చెప్పారు. పాక్ మిలిటరీ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం లేదని ముందుగానే ఆ దేశానికి చెప్పామని విదేశాంగ శాఖ మంత్రి ప్రకటించారు. రాజకీయ నిర్ణయాల వల్లనే విమానాలను కోల్పోవాల్సి వచ్చిందని మిలిటరీ అధికారులు చెప్పుకొచ్చారు. ఇది నిజమైతే మొత్తం వ్యవహారంలో బలైంది ఎవరు? సామాన్యులు, సైనికులే కదా! సరిహద్దు వెంబడి పాకిస్థాన్ దుశ్చర్యలకు బలైన సామాన్యులకు, ఆపరేషన్ సిందూర్‌లో అసువులు బాసిన వీర జవాన్లకు జవాబుదారీ ఎవరు? పదకొండేండ్ల దృఢమైన నాయకత్వం నీడలో సేద తీరుతున్న దేశంలోకి 40 మంది జవాన్ల ఊపిరితీసిన 200 టన్నుల ఆర్డీఎక్స్ ఎలా వచ్చింది? పహల్గాంలోకి ఆయుధాలతో ముష్కరులు ఎలా రాగలిగారు? 26 మంది ఉసురుతీసి అంతే దర్జాగా ఎలా వెళ్లగలిగారు? మూడు నెలలపాటు దొరక్కుండా ఎలా తప్పించుకోగలిగారు? మీది వైఫల్యమని ప్రకటించుకునే దమ్ము ఎలాగూ లేదు. కనీసం ఇంటెలిజెన్స్ వైఫల్యాన్ని కూడా అంగీకరించరా? పహల్గాం దురాగతం వెనుక దాగిన మాస్టర్ మైండ్ 'పాక్ మిలిటరీ జనరల్' మునీర్‌తో ట్రంప్ విందు ఆరగిస్తుంటే విస్తుపోయి చుశారే తప్ప, కనీసం ప్రశ్నించలేదు. పై పెచ్చు నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్టు ట్రంప్‌ను పలకరించి వచ్చారు. బలమైన దేశం బలహీనమైన నాయకత్వం చేతిలో విలవిలలాడుతున్నది నిజం కాదా? కూలిపోయిన ఆర్థిక వ్యవస్థ అంటూ దూషించినా, 50%అదనపు సుంకాలతో శిక్షించినా ట్రంప్‌ను నిలదీయలేని నాయకత్వాన్ని ఏమని పిలవాలి విశ్వగురూజీ? నాటి ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతున్నారు

# ఇసి స్వతంత్రతపై నీలినీడలు

గత లోకసభ ఎన్నికల్లో జరిగిన అవకతవకలపై రాహుల్ గాంధీ ఢిల్లీలో ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పిపిటి) సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. ఎన్నికల కమిషన్, బిజెపి కుమ్మక్కై ఎన్నికల అక్రమాలకు పాల్పడి ప్రజా తీర్పును అపహాస్యం చేశాయని ఆయన ఆరోపించారు. ఓట్ల చోరీ జరిగినట్లు రాహుల్ గాంధీ పిపిటి ద్వారా బహిర్గతపరిచిన అంశాలు ప్రజాస్వామ్య వాదులను, మేధావులను, విశ్లేషకులను దిగ్భ్రాంతికి గురిచేశాయి. కర్ణాటకలోని బెంగళూర్ సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గంలోని మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో రాహుల్ గాంధీ బయటపెట్టిన ఎన్నికల అక్రమాలు భారత ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తిని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యానికి జీవనాడి వంటి ఓటు హక్కును అపహాస్యం పాలు చేసేలా బయటపడిన సంఘటనల పట్ల ప్రజలు విస్తూపోతున్నారు. ఓట్ల దొంగతనానికి పాల్పడి దేశంలోని అనేక లోకసభ స్థానాలను ఎన్నికల కమిషన్ మద్దతుతో బిజెపి గెలుచుకుని నిజమైన ప్రజాతీర్పును మంటగలిపిందని (%ాబఎశ్రీఱష శీజూఱఅఱశీఅ ఱస్త్రఅఱవస%). రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. మహా దేవపూర్ అసెంబ్లీ సెగ్మెంట్లో నకిలీ ఓటర్లు, గుర్తింపు లేని చిరునామాలు, పెద్ద మొత్తంలో ఓటర్లు ఒకే అడ్రస్‌లో ఉండటం, ఫోటో గుర్తించేలా లేని ఓటర్లు, ఫామ్ 16 దుర్వినియోగపరచటం లాంటి ఐదు అంశాలతో ఎన్నికల కమిషన్, బిజెపిలు ఎన్నికల ఫలితాలు తారుమారు చేసిన వైనాన్ని రాహుల్ ఎండగట్టాడు. రాహుల్ గాంధీ టీం మ్యాన్యువల్‌గా ఇసి ఇచ్చిన వేల కొలది ఓటర్ జాబితాలను గత కొన్నాళ్లుగా విశ్లేషించినట్లు అతని మాటలతో తెలుస్తోంది. మహాదేవపూర్ అసెంబ్లీ సెగ్మెంట్లో నకిలీ ఓటర్లు 11,965 మంది, గుర్తింపు లేని చిరునామాలలో 40,009 మంది ఓటర్లు, ఒకే అడ్రస్‌లో ఉన్న ఓటర్లు 10,452 మంది, ఫోటో గుర్తింపు లేని ఓటర్లు 4,132 మంది, ఫామ్ 6ను దుర్వినియోగపరచిన వారు 33,692 మంది ఉన్నారన్నారు. మొత్తం 1,00,250 నకిలీ ఓట్లు ఉన్నట్లు తేల్చిచెప్పడంతో ఎన్నికల కమిషన్ పనితీరుపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. బెంగళూర్ సెంట్రల్ లోకసభ నియోజకవర్గ పరిధిలోగల ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ పార్టీకి 82,000 మెజారిటీ వచ్చింది. మిగిలిన మహాదేవపుర సెగ్మెంటులో బిజెపికి ఒక లక్ష 1,14,046 ఓట్ల మెజారిటీ రావడంతో 32,707 ఓట్ల మెజారిటీతో బిజెపి గెలిచింది. ఈ సెగ్మెంట్‌లో ఓ సింగిల్ బెడ్ రూమ్ ఇంటి చిరునామాపై 80 మంది, ఒకే గది ఉన్న మరో ఇంటిలో 46 మంది ఓటర్లు ఉన్నట్లు తేలడంతో ఎన్నికల అక్రమాలు ఏ స్థాయిలో జరిగాయో కళ్లకు కడుతున్నాయి. కంప్యూటర్లలో సులభంగా విశ్లేషించేందుకు అనువుగా ఉండే డిజిటల్ ఓటర్ల జాబితాలను ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని కోరితే తిరస్కరించడాన్ని పలువురు ఆక్షేపిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించు కుంటున్న ప్రస్తుత తరుణంలో డిజిటల్ ఓటర్ల




జాబితాలు పబ్లిక్ డొమైన్‌లో ఉంటే ఓటర్ల జాబితాలలో ఉండే లొసుగులు బయట పడతాయనే ఉద్దేశంతోనే ఎన్నికల కమిషన్ నిరాకరిస్తోందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. దేశంలోని ఒక్క మహాదేవపుర అసెంబ్లీ పరిధిలోనే ఇన్ని అక్రమాలు జరిగితే దేశవ్యాప్తంగా మరెన్నో అవకతవకలతో ప్రజాతీర్పుకు పాడె కడుతున్నారన్న అనుమానాలు ప్రజలలో వస్తున్నాయి. ఎన్నికల కమిషనర్ల నియామకపు బిల్లు 2023 డిసెంబర్ లో పార్లమెంట్ ఆమోదం పొందిన తరువాత భారత ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తిపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిస్తాడు. ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం పార్లమెంట్ ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని రాజ్యాంగ నిబంధన ఆదేశించిన చట్టం రూపుదిద్దుకోలేదు. 1991లో పార్లమెంటు ఎన్నికల కమిషన్ చట్టాన్ని ఆమోదించింది. ఇందులో కేవలం ఎన్నికల కమిషనర్ల వేతనం, సేవా నిబంధనలు మాత్రమే ఆమోదం పొందాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియకు అవకాశం కల్పించలేదు. ప్రధానమంత్రి సిఫార్సుల మేరకే రాష్ట్రపతి ఎన్నికల కమిషనర్ల నియామకాలు చేస్తున్నాడు. సుప్రీం కోర్టు అనూప్ బరన్వాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా 2023 కేసులో రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల కమిషనర్లను నియమించడానికి పార్లమెంటు చట్టాన్ని రూపొందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొంది. ప్రధానమంత్రి, లోకసభలో ప్రతిపక్ష నాయకుడు, భారత ప్రధాన న్యాయమూర్తి తో కూడిన కమిటీ సలహా మేరకు రాష్ట్రపతి ఎన్నికల కమిషనర్లను నియమించాలని జస్టిస్ కెఎం జోసెఫ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలు రుచించని ప్రభుత్వం ఆగమేఘాలపై ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకం, సేవా నిబంధనలకు సంబంధించిన బిల్లు తయారు చేసింది. ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించి గతంలో గోస్వామి కమిటీ, లా కమిషన్ సూచనలు, సుప్రీం కోర్టు 2023లో చేసిన ఆదేశాలను ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఎన్నికల కమిషనర్ల నియామక బిల్లు 2023 డిసెంబర్ 12న రాజ్యసభ, డిసెంబర్ 21వ తేదీన లోకసభ ఆమోదంతో చట్టంగా అమల్లోకి వచ్చింది. చట్టం ప్రకారం సెలక్షన్ కమిటీ సిఫార్సు మేరకు ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిస్తాడు. సెలక్షన్ కమిటీలో ప్రధానమంత్రి, కేబినెట్ మంత్రి, లోకసభలో ప్రతిపక్ష నాయకుడు ఉంటారు. దీని ప్రకారం ప్రభుత్వం (ప్రధానమంత్రి, కేబినెట్ మంత్రి) సూచించిన వ్యక్తులే ఎన్నికల కమిషనర్లుగా నియామకం అవుతారు. సెలక్షన్ కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేబినెట్ మంత్రికి స్థానం కల్పించడంలోని నైతికతనే రాహుల్ గాంధీ గతంలో ప్రశ్నించడం జరిగింది. ముగ్గురు సభ్యులలో మెజారిటీ సూత్రం ప్రకారం ప్రతిపక్ష నాయకుడి సూచనకు అర్థమే లేకుండాపోతోంది. కేంద్ర ప్రభుత్వం తనకు నచ్చిన వ్యక్తులనే ఎన్నికల కమిషనర్లుగా నియమించుకోవడానికి ఆస్కారం ఏర్పడుతుంది. ఇది ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తిని దెబ్బ తీస్తుందని ప్రజాస్వామ్యవాదులు అభిప్రాయపడుతున్నారు. గతంలో రాహుల్ గాంధీ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో జరిగిన అక్రమాల అవకతవకలపై ప్రశ్నించినప్పటికీ ఎన్నికల కమిషన్ నుంచి సరైన సమాధానం రాలేదు. రాహుల్ గాంధీ ఇదివరకు చేసిన విశ్లేషణ ప్రకారం 2019 మహారాష్ట్ర విధానసభ ఎన్నికల్లో నమోదైన ఓటర్ల సంఖ్య 8.98 కోట్లు. 2024 లోకసభ ఎన్నికల నాటికి ఆ సంఖ్య 9.29 కోట్లకు పెరిగింది. అంటే 2019 నుంచి 2024 లోకసభ ఎన్నికల నాటికి ఐదు సంవత్సరాల కాలంలో పెరిగిన ఓటర్ల సంఖ్య కేవలం 31 లక్షలు మాత్రమే. 2024 మహారాష్ట్ర లోకసభ ఎన్నికలు (ఏప్రిల్, మే) నుండి 2024 నవంబర్ విధానసభ ఎన్నికల నాటికి ఐదు నెలల కాలంలో ఓటర్ల సంఖ్య 9.70 కోట్లకు పెరిగింది. స్వల్ప కాలంలో 41 లక్షల కొత్త ఓటర్లు పుట్టుకు వచ్చారు. ఐదు సంవత్సరాల కాలంలో 31 లక్షల ఓటర్లు (3.45 శాతం) పెరిగితే, కేవలం ఐదు నెలల కాలంలోనే 41 లక్షల ఓటర్లు (4.41 శాతం) నమోదు కావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. రాహుల్ గాంధీ పేర్కొన్నట్లు ఓటర్ల సంఖ్యలో పెరుగుదల వాస్తవమా? అవాస్తవమా? ఓటర్ల సంఖ్య అమాంతం పెరగడానికి గల కారణాలేమిటి? బోగస్ ఓటర్లు ఉన్నారా? లేరా? మొదలైనవి సమాధానం లేని ప్రశ్నలు గానే మిగిలిపోయాయి. మహారాష్ట్రలోని ఒక పోలింగ్ కేంద్రానికి సంబంధించి వీడియోలను, సిసిటివి ఫుటేజీని ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం 1961 నాటి ఎన్నికల నిర్వహణ నియమావళిలోని సెక్షన్ 93 (2) (ఎ) సవరించి ప్రజలకు సిసిటివి ఫుటేజీ, ఎలక్ట్రానిక్ రికార్డుల అందుబాటును నిలిపివేయటాన్ని రాహుల్ నిలదీస్తున్నారు.ఎన్నికల కమిషన్ బీహార్‌లో చేస్తోన్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పార్లమెంట్ సమావేశాలను కుదిపేస్తోంది. పార్లమెంటులో ప్రతిపక్షాలు ఎన్నికల కమిషన్ పనితీరుపై మండిపడుతున్నాయి. ఎన్నికల కమిషన్ బీహార్‌లో అధికార పార్టీని గెలిపించేందుకే పని చేస్తోందని 'ఇండియా' కూటమి పక్షాలు ఆరోపిస్తున్నాయి. బీహార్‌లో ముసాయిదా ఓటర్ జాబితానుంచి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను తమకు అందించాలని సుప్రీం కోర్టు ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఓటర్లను ఏ ప్రాతిపదిక మీద తొలగించారో తెలియచేయాలంది. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకుడు లేవనెత్తిన అంశాలకు తగు రీతిలో భారత ఎన్నికల సంఘం నిర్దిష్టమైన సమాధానాలు ఇవ్వాలి. ఎన్నికల సంఘం డిజిటల్ ఓటర్ల జాబితాలను బయటపెట్టి తమ నిష్పాక్షికతను రుజువు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎటువంటి దాపరికం పనికిరాదు. పారదర్శకమైన ఎన్నికల నిర్వహణతోనే ప్రజాస్వామ్య మనుగడ ఆధారపడి ఉంటుంది.

## సేంద్రియ ఎరువులపై అనాసక్త

### రసాయన వాడకాలతో భూసారానికి ముప్పు

వరంగల్ : సేంద్రీయ ఎరువుల వాడకం పెంచేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నా రైతుల్లో అవగాహన కల్పించకపోవడంతో కనీసం నిర్దేశిరచిన లక్ష్యాన్ని కూడా చేరుకోలేకపోతున్నారు. అధికారులు దృష్టి సారించకపోవడంతో కనీస లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గుంతల నిర్మాణం చేపట్టుకుంటే రైతులకు వ్యయం భారం తగ్గడమే కాకుండా సేంద్రీయ ఎరువులను తయారు చేసుకోవచ్చని అధికారులు అన్నారు. అయితే అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించక పోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరక పోవడంతో పాటు రైతులకు ప్రయోజనం లేకుండా పోతుంది.పంట పొలాల్లో రసాయనిక ఎరువులు తగ్గించాలని ప్రచారం చేయిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉచితంగా రైతులకు ఉపాధి హామీ ద్వారా నిర్మాణాలు చేపడుతున్నా అధికారుల పర్యవేక్షణతోపాటు నిర్లక్ష్యంలో లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకం రైతుల ఇళ్లలో నాడేప్ కంపోస్టు గుంతల కింద గుర్రపు నాడల గుంతల నిర్మాణాలను చేపట్టాలని ఆదేశించినా ఎక్కడా పూర్తి కాకపోవడంతో లక్ష్యం చేరుకోలేక పోతున్నారు. గుంతలను సద్వినియోగం చేసుకుంటే రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా మారనుంది. సేంద్రీయ ఎరువు తయారీ చేయుటకు రైతుల భూమిలోని చెత్తను, ఇళ్ల పరిసరాల్లోని చెత్తను కంపోస్టు గుంతలో ఒకసారి మూడు వరసలో చెత్తను వేసి చేసుకునేలా సూచనలు చేస్తున్నారు. గుంత నింపిన తరువాత దానిపై గోనె సంచులు వేసి ప్రతి రోజు ఉదయం, సాయంత్రం నీళ్లు చల్లుతూ ఉండాలి. ఇలా మూడు, నాలుగు నెలల్లో సేంద్రీయ ఎరువు తయారవుతుంది. ఇలా ఎరువు తయారీ చేసుకోవడంతో రసాయనిక ఎరువులను తగ్గించడమే కాకుండా భూసారాన్ని పెంచుకుని అధిక దిగుబడులు సాధించుకోవచ్చని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. కంపోస్టు గుంతల నిర్మాణాలపై ఇప్పటికే అవగాహన కల్పించారు. అయినప్పటికీ రైతులు ముందుకు రావడంలేదు. మరింత అవగాహన కల్పించి నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న నిందితుడి అరెస్ట్ రిమాండ్



తిప్పర్తి : తిప్పర్తి మండల పరిధిలోని గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం రావడంతో అరెస్టు చేసిన సంఘటన చోటుచేసుకుంది. తిప్పర్తి ఎస్ఐ వి శంకర్ తెలిపినవివరాల ప్రకారం శనివారం 1.00 గంటల సమయంలో మేడిశెట్టి పరశురాములు (29) కేశరాజుపల్లి, తిప్పర్తి మండలం), మహమ్మద్ షఫీ (%దీూ%, నల్గొండ) గంజాయి వ్యాపారం చేస్తున్నారని నమ్మదగిన సమాచారం అందింది. ఎస్.ఐ. శంకర్ వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి, వారి ఆదేశాల మేరకు సిబ్బంది, క్లూస్ టీమ్, పంచుల సమక్షంలో అనిశెట్టి దుప్పలపల్లి గ్రామ శివారులోని ప్రాంతంలో సోదా నిర్వహించారు.సోదాలో మేడిశెట్టి పరశురాములు పట్టుబడగా, అతని వద్ద 2 కిలోల గంజాయి (అంచనా విలువ రూ.50,000/-) స్వాధీనం చేసుకున్నారు. మహమ్మద్ షఫీ పరారీలో ఉన్నాడు. ప్రాథమిక విచారణలో, వీరు హైదరాబాద్ దూల్‌పేట్ నుండి గంజాయి తెచ్చి, చిన్న ప్యాకెట్లలో విక్రయిస్తున్నట్లు తేలింది. స్వాధీనం చేసిన గంజాయిని పంచుల సంతకాలతో సీజ్ చేసి, ఆధారాలుగా నమోదు చేశారు. కేసు %చీ%%ూా% సెక్షన్ల కింద నమోదు చేసి, అరెస్టయిన నిందితుడిని రిమాండ్‌కు పంపగా, పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చేస్తున్నట్లు తిప్పర్తి ఎస్సై శంకర్ తెలిపారు. త్వరలో నిందితుడిని పట్టుకుంటామని అన్నారు.

## మెగాస్టార్ మాతో టచ్‌లోనే ఉన్నారు: ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షుడు

సినీ కార్మికుల వేతనాలకు సంబంధించిన అంశం రోజురోజుకూ మరింత ముదురుతోంది. నిర్మాతలు, ఫిల్మ్ ఫెడరేషన్‌కు మధ్య జరిగిన చర్చలు విఫలమవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఫిల్మ్ ఫెడరేషన్ కార్యాలయం వద్ద సినీ కార్మికులు ఆందోళన చేపట్టారు. వేతనాలు పెంచాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఆందోళనలో 24 యూనియన్ల సినీ కార్మికులు పాల్గొనడం విశేషం. అయితే, శనివారం నిర్మాతలు, ఫిల్మ్ ఫెడరేషన్‌కు మధ్య జరిగిన చర్చలు కొలిక్కిరాలేదు. ఈ క్రమంలో నిర్మాతలు మూడు కేటగిరీలుగా విభజించి, కార్మికుల వేతనాల్ని పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే, నిర్మాతల నిర్ణయంపై కార్మిక సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఆదివారం నుంచి తమ ఆందోళన మరింత ఉద్ధృతం చేస్తామని ప్రకటించడంతో ఈ సమస్య మరింతగా ముదిరింది. ఈ నేపథ్యంలోనే ఫిల్మ్ ఫెడరేషన్ కార్యాలయం వద్ద ఆదివారం ఉదయం ఆందోళన చేపట్టారు. చివరకు ఈ సమస్య ఎలా ముగుస్తుందో చూడాలి. మెగాస్టార్ మాతో టచ్‌లోనే ఉన్నారు ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మెగాస్టార్ చిరంజీవి తమతో టచ్‌లో ఉన్నారన్నారు. ఛాంబర్‌తో చర్చలు జరపాలని చిరంజీవి సూచించారని చెప్పారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నోటీసులపై కోర్టులోనే తేల్చుకుంటామని ప్రకటించారు. కార్మికులకు పీపుల్స్ మీడియా వారు రూ.90 లక్షలు ఇవ్వాలని.. ఆ డబ్బులన్నీ తక్షణమే ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. ఆ డబ్బులు ఇచ్చేవరకు టీజీ విశ్వప్రసాద్‌కు సంబంధించిన సినిమాల షూటింగ్స్‌ను బ్యాన్ చేస్తున్నామని సంచలన ప్రకటన చేశారు.

## శ్రీశైలం ప్రాజెక్టుకు 1 లక్ష 52 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

### కృష్ణా బేసిన్‌కు కొనసాగుతున్న వరద

### సుంకేసులకు 70 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో



నాగర్‌కర్నూల్ : కృష్ణా బేసిన్‌కు వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో శ్రీశైలం జలాశయానికి ఒక లక్ష 52వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుంది. శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులకు గాను ప్రస్తుత జలాశయంలో 880అడుగుల మేర నీరు నిల్వ ఉంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి అనంతరం 65 వేల 742 క్యూసెక్కుల నీటిని దిగువ నాగార్జున సాగర్ వైపుకు వదులుతున్నారు. శ్రీశైలం జలాశయానికి జూరాల జల విద్యుత్ ద్వారా 32 వేల క్యూసెక్కులు, జూరాల 8 గేట్లు ఎత్తడం ద్వారా 52 వేల క్యూసెక్కుల చొప్పున శ్రీశైలం వైపుకు నీటిని వదులుతున్నారు. తుంగభద్ర నుంచి సుంకేసుల బ్యారేజ్‌కి 70 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా 16 గేట్లను ఒక మీటరు మేర ఎత్తి శ్రీశైలం ప్రాజెక్టు వైపుకు 66 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. కర్ణాటకలోని అలమట్టి ప్రాజెక్టుకు వరద కొనసాగుతుంది. అలమట్టికి 37 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుంది. దీంతో దిగువ నారాయణ పూర్ ప్రాజెక్టుకు 30 వేల క్యూసెక్కులు వదులుతున్నారు. నారాయణ పూర్ ప్రాజెక్టు 11 గేట్లను ఎత్తి 44 వేల క్యూసెక్కులను దిగువ జూరాల వైపుకు వదులుతున్నారు. దీంతో కృష్ణా బేసిన్‌కు ఎగువ కర్ణాటక, మహారాష్ట్రాలలో కురుస్తున్న వర్షాలకు తోడు తెలుగు రాష్ట్రాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణా బేసిన్‌కు వరద ప్రవాహం కొనసాగుతుంది. కర్ణాటకలోకి తుంగభద్రా నదికి వరద కొనసాగుతుండడంతో తెలంగాణలోని సుంకేసుల బ్యారేజికి నిరంతరాయంగా వరద ప్రవాహం కొనసాగుతుంది. మరో వారం రోజుల పాటు వరద ఇదే మోతాదులో హెచ్చుతగ్గుల మధ్య కొనసాగే అవకాశాలు ఉన్నట్లు ఆయా ప్రాజెక్టుల అధికారులు అంచనా వేస్తున్నారు.

## బొగత జలపాతం వద్ద పర్యాటకుల సందడి

ములుగు జిల్లాలోని వాజేడు మండలం చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బొగత జలపాతం ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కొత్త కళను సంతరించుకుంది. 'తెలంగాణ మినీ నయాగరా'గా పేరుగాంచిన ఈ జలపాతం దట్టమైన అడవుల మధ్య కొండకోనల నుంచి ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న జలధారాలతో పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తోంది. ఈ జలకళను చూసేందుకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. జలపాతం వద్ద ఉన్న ఈత కొలనులో పర్యాటకులు చిన్న పెద్ద తేడా లేకుండా జలకాలాడుతూ బోగత అందాలను తమ కెమెరాలు బంధిస్తూ ఫోటోలు దిగుతూ ఆనందంగా గడిపారు. అటవీ అధికారులు జలపాతం వద్ద పర్యాటకులు నూతన ప్రాంతానికి వెళ్లకుండా పర్యవేక్షిస్తున్నారు.

## బిసి రిజర్వేషన్లపై ఎందుకీ గలభా?

ఆగస్టు 7 భారత సమాజంలో తరతరాలుగా విద్యకు, భూమికి దూరంచేసి వెనుకవేయబడ్డ వర్గానికి స్వతంత్ర భారతదేశంలో సుమారు 50 సంవత్సరాల తర్వాత రిజర్వేషన్లు కల్పించబడ్డ రోజు. సామాజిక న్యాయం కోసం 40 సంవత్సరాలు వెనకబడ్డ వర్గాల పోరాటానికి గుర్తింపు లభించిన రోజు. లోక్‌సభలో మాజీ ప్రధాని విపి సింగ్ ఇతర వెనకబడ్డవర్గాల కోసం ఉద్యోగాల్లో రిజర్వేషన్ల ప్రకటన జారీ చేసిన రోజు. నేడు దేశవ్యాప్త బిసి రిజర్వేషన్ల ఉద్యమానికి నాంది పలికిన రోజు. బిసిల 42 శాతం రిజర్వేషన్ల అంశం ప్రస్తుతం హైదరాబాద్ ఇంద్రపార్క్ నుంచి ఢిల్లీలో జంతర్‌మంతర్‌కు చేరింది. తెలంగాణనే కాదు యావత్ భారతదేశం బిసిల 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయా, కావా? అనే ప్రశ్నతో వెయ్యి కండ్లతో ఎదురుచూస్తుంది. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లకు లేని పరిమితి బిసి రిజర్వేషన్లకు ఎందుకు? 2019 జనవరి నెలలో ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం, రెండు సభలలో ఆమోదించడం, (%ఖుంయిఖస్త్రవ ఎశీష్ట్ర ష్ట్రశీబంవం%) రాష్ట్రపతి సంతకం చేయడం, గజిట్‌లో ప్రచురించడం, అమలు కావడం చకచకా జరిగిపోయాయి. కానీ బిసిలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్రం రెండు బిల్లులు పంపి ఆరు నెలలు గడుస్తున్నా నిర్ణయం తీసుకోవడంలో జాప్యం ఎందుకు? స్థానిక సంస్థలలో బిసిల 42% రిజర్వేషన్లు అమలు చేయాలని 2018 చట్టంలో సెక్షన్ 285ఎ కి సవరణ చేసి గవర్నర్‌కు ఆర్డినెన్స్ పంపిస్తే మళ్లీ ఆర్డినెన్స్ ఢిల్లీకి (రాష్ట్రపతి సలహా కోసం) చేరింది. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లకు లేని అగ్నిపరీక్ష బిసిల 42% రిజర్వేషన్లకు ఎందుకు? అసలు ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లకు లేని 50% పరిమితి నిబంధన బిసి రిజర్వేషన్లు ఎందుకు? ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను సుప్రీం కోర్టు సమర్ధించింది, బిసి 42 శాతం రిజర్వేషన్లను సమర్ధించదా? ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు తీర్పు. జనహిత్ అభియాన్ వర్సెస్ ఇండియా కేసులో 2022 నవంబర్ 7న ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను సుప్రీం కోర్టు 3:2 మెజార్టీ ద్వారా సమర్ధించింది. ముఖ్యంగా ఈ కేసులో సుప్రీం కోర్టు స్పష్టపరిచిన అంశాల్లో ఆర్టికల్ 15(4), 16(4) కింద రిజర్వేషన్లు అసాధారణ పరిస్థితులలో తప్ప 50% మించకూడదు అనే తీర్పు సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు (ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలు వంటివి) వర్తిస్తుంది. ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు కాదు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్‌ను విడిగా పరిగణిస్తారు. ఇడబ్ల్యుఎస్ కోటా (10%) ఇప్పటికే ఎస్‌సి, ఎస్‌టి లేదా ఒబిసి రిజర్వేషన్ల పరిధిలోకి రాని వారికి, ఎందుకంటే ఇది అదనంగా కనిపిస్తున్న రిజర్వేషన్లు. 103వ రాజ్యాంగ సవరణ ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ కోసం ఆర్టికల్స్ 15(6), 16(6)లను రాజ్యాంగానికి చేర్చింది కాబట్టి ఆమోదిస్తున్నాం. ఇది రాజ్యాంగంలో భాగం కాబట్టి, సుప్రీంకోర్టు గతంలో న్యాయపరంగా రూపొందించిన 50% నియమాన్ని అధిగమిస్తుందని తీర్పు ఇచ్చింది. తమిళనాడు వెనుకబడిన తరగతులు, ఎస్‌సి, ఎస్‌టిల చట్టం, 1993ను ఆమోదించింది. ఇది 69% రిజర్వేషన్లను కల్పిస్తుంది. న్యాయ సమీక్షనుండి రక్షించడానికి రాజ్యాంగంలోని 9షెడ్యూల్‌లో ఈ చట్టం చేర్చబడింది. 2018లో మహారాష్ట్ర ఎస్ఇబిసి (సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులు) వర్గం కింద మరాఠాలకు 16% రిజర్వేషన్లు కల్పిస్తూ ఒక చట్టాన్ని ఆమోదించింది. ఇది మొత్తం రిజర్వేషన్లను 70%కి పెంచింది. మే 2021లో సుప్రీంకోర్టు 50% పరిమితిని ఉల్లంఘించడానికి ఎటువంటి అసాధారణ పరిస్థితులు లేవని దానిని కొట్టివేసింది. రాజస్థాన్ గుజ్జర్లకు 5% రిజర్వేషన్లు, ఇతర ఒబిసిలకు 21% రిజర్వేషన్లు ఇవ్వడానికి ప్రయత్నించింది, దీనితో మొత్తం రిజర్వేషన్లు 70% కంటే ఎక్కువయ్యాయి. రాజస్థాన్ హైకోరు, సుప్రీం కోర్టు 50% పరిమితిని ఉల్లంఘించాయి. అసాధారణ పరిస్థితులను సమర్థించడానికి తగినంత డేటా లేదు అని ఈ చట్టాన్ని కొట్టివేసాయి. బీహార్ ప్రభుత్వం నవంబర్ 2023 లో బీహార్ కుల సర్వే ఆధారంగా రిజర్వేషన్లను 75%కి పెంచుతూ చట్టాన్ని ఆమోదించింది. పాట్నా హైకోర్టు అసాధారణ పరిస్థితులు ఉంటే తప్ప రిజర్వేషన్ 50% మించకూడదనీ, కుల సర్వే డేటాలో అసాధారణ పరిస్థితులు నిరూపించబడలేవనీ, అదనపు రిజర్వేషన్లను సమర్థించడానికి తగినంత బలమైన సామాజిక, -ఆర్థిక సూచికలు దీనికి లేవు అని కొట్టివేసింది. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును, కృష్ణమూర్తి కేసులులో ఇచ్చిన ట్రిబుల్ టెస్ట్ తీర్పును, వివిధ రాష్ట్రాల్లో బిసి రిజర్వేషన్లపై హైకోర్టులు, సుప్రీం కోర్టు తీర్పులను ఇతర రాష్ట్రాల అనుభవాలను దృష్టిలో ఉంచుకున్న తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు (బిసిలు) 42% రిజర్వేషన్లను అమలు చేయడానికి నవంబర్-, డిసెంబర్ 2024లో తెలంగాణ సామాజిక,- ఆర్థిక, కుల సర్వే (ఎస్ఇఇపిసి)ని నిర్వహించింది, ఇది 96.9% గృహాలను కవర్ చేసింది. జనాభాలో బిసిలు 56.33% ఉన్నారని తేల్చింది. సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా డేటాను విశ్లేషించడానికి, రిజర్వేషన్ సంస్కరణలను సిఫార్సు చేయడానికి బిసి కమిషన్ ఏర్పరచింది. మార్చి 2025లో, తెలంగాణ శాసనసభ విద్య, ప్రభుత్వ ఉద్యోగాలలో బిసి రిజర్వేషన్లను 42%కి పెంచడం (29% నుండి), పంచాయతీలు, మునిసిపాలిటీలు వంటి స్థానిక సంస్థలకు 42% కోటాను పెంచడం కోసం (18% ఎస్‌సి, 10% ఎస్‌టి కోటాలతోపాటు మొత్తం 70%కి తీసుకురావడం) రెండు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించింది. పార్లమెంట్ అనుమతి కోసం ఢిల్లీకి పంపింది. జులై 2025లో తెలంగాణ మంత్రివర్గం తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285ఎని సవరించడానికి ఆర్డినెన్స్ జారీ చేయడానికి ఆమోదం తెలిపింది.గవర్నర్ ఈ ఆర్డినెన్స్‌ను 1 ఆగస్టు 2025న రాష్ట్రపతికి పంపారు. ప్రస్తుతం ఏం చేయాలి. బిసిల 42% రిజర్వేషన్లు అమలు కావాలంటే తప్పనిసరిగా రాజ్యాంగ సవరణ అవసరం. 50% పరిమితిని అధిగమించాలంటే అసాధారణ పరిస్థితుల్లో అధిగమించవచ్చు. 50 శాతం పరిమితి అనేది న్యాయపరమైన మినహాయింపే కాని రాజ్యాంగపరమైన మినహాయింపు కాదు. కాబట్టి 56.36% ఉన్న బిసిలకు తగినంత ప్రాతిధ్యం లేదని డెడికేట్ కమిషన్ ద్వారా రిపోర్టును సమర్పిస్తూ సమగ్ర సర్వే, శాస్త్రీయ డేటాను ముందు ఉంచే ప్రయత్నం చేయాలి. తమిళనాడు మాదిరిగా 42% బిసి రిజర్వేషన్ల అంశాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి కోర్టుల నుంచి మినహాయింపు పొందవచ్చు (తొమ్మిదవ షెడ్యూల్లోని చట్టాలను న్యాయ సమీక్ష చేయవచ్చు). రాజ్యాంగ సవరణ కోసమే తెలంగాణ సమాజం ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేస్తుంది. ఇంత జరుగుతున్నా బిసి రిజర్వేషన్లకు మోక్షం లభించడం లేదంటే యావత్ భారతదేశం, తెలంగాణ సమాజం దానికి కారకులు ఎవరో నిర్ణయించుకోవాలి.

# సంపాదకీయం

## వరదను వదిలి బురద రాజకీయం

తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న కుటిల రాజకీయాలు పరాకాష్ఠకు చేరుకున్నాయి. లక్షల క్యూసెక్కుల వరదను సైతం తట్టుకొని నిలబడి, తెలంగాణ ప్రజల బతుకులను నిలబెడుతున్న బహుళార్థ సాధక ప్రాజెక్టును కూల్చేందుకు హస్తం పాలకులు చేస్తున్న కుట్రలు కుళ్లి కంపు కొడుతున్నాయి. కమిటీల మీద కమిటీలు, కమిషన్ల మీద కమిషన్లు వేస్తూ కొండను తవ్వి ఎలుకను అయినా పట్టుకోలేకపోయామని తెగ బాధ పడిపోతున్న హస్తం ప్రభుత్వాన్ని చూసి తెలంగాణ సమాజం అసహ్యించుకున్నది. కరువు నేలపై సిరులు పండించిన ప్రాజెక్టును పండబెట్టేందుకు, తెలంగాణను ఎండబెట్టేందుకు పాలకులు చేస్తున్న కుతంత్రాల సాగును చూసి సాగుదారులు సలసల మరిగిపోతున్నారు. గోదావరి వరదను వదిలి బురద రాజకీయాలు చేస్తూ కరువును ఆహ్వానిస్తున్న తీరుపై కర్షకులు కన్నెర్ర జేస్తున్నారు. ఒకప్పటి నా తెలంగాణ కరువుకు కేరాఫ్ అడ్రస్, వలస పాలకుల పాపాలకు చితికిపోయి చితికి చేరే అన్నదాతలకు శాశ్వత చిరునామా. తలాపున గోదారి పారుతున్నా గొంతు తడారని దుస్థితి. ఆరు దశాబ్దాల పాటు మనపై అధికారం చెలాయించిన వలస పాలకులు రోత చేశారే తప్ప, మన రాత మార్చలేదు. మనల్ని గోసపుచ్చారే తప్ప, మన గోడు తీర్చలేదు. పంటలు పండక, కడుపులు నిండక, డొక్కలు ఎండిన తెలంగాణ బిడ్డలకు కాటికి దారులు వేశారే తప్ప, కన్నీళ్లు తుడవలేదు. మన దుఃఖంతో నిండి పరుగులు పెడుతున్న గోదారికి అడ్డుకట్ట వెయ్యలేదు కానీ, వాళ్లు మాత్రం ఆనకట్టలు కట్టుకున్నారు. అలాంటి దుర్భర పరిస్థితుల్లోనే ఉద్యమనేత కేసీఆర్ నీళ్లను ఒక ఉద్యమ నినాదంగా మలిచారు. మన నరనరాన పారించారు. మన కన్నీళ్లనే నీళ్లుగా తలచి తెలంగాణ ఉద్యమ సాగు చేశారు. క'నీళ్ల' సాగుబడితో వచ్చిన దిగుబడి మన తెలంగాణ. కాబట్టి, స్వరాష్ట్రంలో నీళ్లను తొలి ప్రాధాన్య అంశంగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్నారు. పాలనా పగ్గాలు చేపట్టిన తొలి రోజు నుంచే గంగమ్మను దివి నుంచి భువికి తేవాలని సంకల్పించారు. అభినవ భగీరథుడి అవతారమెత్తారు. నిత్యం మేధోమథనం చేసి, రేయింబవళ్లు శ్రమించి గంగమ్మను నెత్తిన మోస్తున్న కాళేశ్వరుడి పేరిట కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. గోదారమ్మను తెలంగాణ తల్లి ఒడికి చేర్చారు. పాతాళంలో పారుతున్న గోదారికి తెలంగాణకు దారి చూపించారు. ఆ గోదారమ్మ రాకతోనే తెలంగాణ ఇంట సిరుల పంట పండింది. అట్లాంటి ప్రాజెక్టుపైనే నేడు కాంగ్రెస్ పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. ఆరోపణల అబాంఢాలు వేసి కూలగొట్టాలని చూస్తున్నారు. పచ్చని తెలంగాణ మోడుబారేలా చేయాలని కుట్రలు పన్నుతున్నారు. అందులో భాగంగానే కమిషన్ పేరు చెప్పుకొని, పనికిరాని కాగితాలను ముందటేసుకొని కారుకూతలు కూస్తున్నారు. తెలంగాణను నిలబెట్టిన ప్రాజెక్టును పడగొట్టాలని కాంగ్రెస్ సర్కారు టక్కు టమార విద్యలన్నీ ప్రదర్శిస్తున్నది. లక్షల ఎకరాల బీడు భూమి గొంతు తడిపిన ప్రాజెక్టుపై, కోట్ల మందికి అన్నం పెట్టిన ప్రాజెక్టుపై ఎన్నో కమిటీలు, కమిషన్లు వేస్తున్నది. ఇప్పటి ఘోష్ కమిషన్ మాత్రమే కాదు, గతంలో అనేక కమిటీలు కాళేశ్వరాన్ని కదిలించలేక చతికిల పడ్డాయి. మేడిగడ్డ ప్రమాదం జరిగిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) హడావుడిగా పరుగులు పెడుతూ తెలంగాణలో వాలింది. కేసీఆర్‌పై బట్టకాల్చి మీద వేసేందుకు మేడిగడ్డ ఏడవ బ్లాక్‌లో కుంగిన పిల్లర్ల పర్రెల మధ్య పుర్రెలు పెట్టి వెతికింది. వాళ్లకేం కానరాకపోవడంతో నిందలేసి వెళ్తూ వెళ్తూ చంద్రశేఖర్ అయ్యర్ ఆధ్వర్యంలో నైపుణ్యం లేని నిపుణుల కమిటీని వేసింది. దారినపోయే దానయ్య చెప్పే కాకమ్మ కబుర్లు చెబుతూ ఆ కమిటీ ఒక నివేదిక ఇచ్చింది. కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్టు ఆ నివేదికలో ఏముందో భూతద్దం పెట్టి వెతకాలని ఇరిగేషన్ శాఖ అధికారులతో ఒక కమిటీ, ఇతర నిపుణులతో మరో కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిం ది. ఆ కమిటీలు ఏం చెప్పాయో ఇప్పటికీ తెలువదు. అదీ చాలాదన్నట్టు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో సర్కారు మరో విచారణ చేయించింది. అయినా సంతృప్తి పడని కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఏడాదికి పైగా సుదీర్ఘ విచారణ అనంతరం తాజాగా ఆ కమిషన్ నివేదిక ఇచ్చింది. ఆ నివేదికను పీల్చి పిప్పి చేసి తమకు కావలసిన కట్టు కథలు తయారు చేసి ఇచ్చేందుకు అధికారుల కమిటీని వేసింది. ఆ కమిటీ కూడా నివేదిక ఇచ్చేసింది. ఒక్క ప్రాజెక్టు కోసం పదుల సంఖ్యలో కమిటీలు, కమిషన్లు. అయినా ఒక్క కమిటీ కూడా పర్రెలను పూడ్చే మార్గం చెప్పలే. బాగు చేయాలన్న బుద్ధి సర్కారుకు లేనప్పుడు.. కమిటీలకు ఎక్కడి నుంచి వస్తుంది? అయినా ఈ కమిటీలన్నీ వేసింది.. బురద జల్లేందుకే తప్ప, మరమ్మతుల మార్గం చూపడానికి కాదు కదా? ప్రమాదం జరిగింది ఒక్క మేడిగడ్డ ప్రాజెక్టులో మాత్రమే. అందులోనూ ఏడవ బ్లాక్‌లోనే. ఏడో బ్లాక్‌లో ఒకటో, రెండో పిల్లర్‌లు మాత్రమే కుంగిపోయాయి. ఇంకా సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు మహా కట్టడాల వలె నిలబడే ఉన్నాయి. కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ మాత్రమే కాదు. మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 203 కిలోమీటర్ల పొడవైన టన్నెల్, వందల కిలోమీటర్ల పొడవైన కాలువలు, 141 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం, 240 టీఎంసీల నీటిని తోడే సౌలభ్యం. ఇదీ సమగ్రంగా కాళేశ్వరం స్వరూపం. కాళేశ్వరం రూపుదిద్దుకున్నాకే ఎస్సారెస్పీ ప్రాజెక్టు బతికి బట్టకట్టి నల్లగొండ, సూర్యాపేట చివరి అంచులకు పరుగులు పెట్టింది. కొండపోచమ్మసాగర్, మల్లన్నసాగర్, అన్నపూర్ణ, రంగనాయకసాగర్.. ఇలా ఎన్నో రిజర్వాయర్లు తెలంగాణ తల్లికి జలహారతి పట్టాయి. ఒక బ్యారేజీకి చిన్న ప్రమాదం జరిగినంత మాత్రాన ప్రాజెక్టు మొత్తం పనికి రాకుండా పోతుందా? మేడిగడ్డకు జరిగిన ప్రమాదం మహాసముద్రంలోని ఒక నీటి బిందువు లాంటిది. కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని చెబుతూనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గంధమల్లకు శంకుస్థాపన చేయలేదా? మల్లన్నసాగర్ నీళ్లతో మూసీ మురికిని కడుగుతానని ప్రగల్భాలు పలకలేదా? ఇవన్నీ కాళేశ్వరం ఫలాలు కావా? ఇప్పుడు కూడా ఎగువ గోదారి, కడెం నది ఎండిపోయి ఉన్నాయి. కానీ, దిగువ గోదావరిలో సంద్రం దిశగా ప్రాణహిత పరుగులు పెడుతున్నది. ఇలాంటి సందర్భంలోనే కదా కాళేశ్వరాన్ని ఉపయోగించుకోవాల్సింది. కన్నెపల్లి పంప్‌హౌజ్ మోటర్లను రన్ చేసి గోదావరిని ఎగువకు పరుగులు పెట్టించాల్సింది ఇప్పుడే కదా? గోదారిని ఎత్తిపోసి అన్నారానికి, అక్కడినుంచి సుందిళ్లకు, తద్వారా రిజర్వాయర్లు, కుంటలు, చెరువులు నింపుకోవాల్సింది. అప్పుడే చెరువులు మత్తళ్లు దుంకుతాయి. పంటలు పండుతాయి. కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేయాలనే కుట్రతో కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది నీళ్లను ఎత్తిపోయలేదు. వర్షాకాలంలో సమృద్ధిగా వాన పడటంతో నీళ్లు సరిపోయాయి. కానీ, యాసంగికి వచ్చేసరికి లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. పశువులకు గడ్డి కూడా దొరకని పరిస్థితి ఏర్పడింది. ఈ యేడు వర్షాలు కూడా లేవు. ఆగస్టులోనే పంటలు ఎండిపోతున్నాయి. చాలా చోట్ల విత్తిన విత్తు భూమిలోనే మాడిపోతున్నాయి. ఇప్పుడు కాళేశ్వరం ద్వారా గోదావరి నీళ్లను ఎత్తిపోసి చెరువులు నింపకపోతే రాబోయే రోజుల్లో దుర్భర పరిస్థితులు ఎదుర్కోక తప్పదు. నీళ్లున్నప్పుడే దారి మళ్లించాలి. లేకపోతే ఆ నీళ్ల కోసం రాష్ట్రాలతో కాదు, మనలో మనమే కొట్లాడుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి బురద రాజకీయాలు మాని, ప్రాణహిత వరదను తెలంగాణ భూములకు మళ్లించాలి. ఇప్పుడు కూడా ఎగువ గోదారి, కడెం నది ఎండిపోయి ఉన్నాయి. కానీ, దిగువ గోదావరిలో సంద్రం దిశగా ప్రాణహిత పరుగులు పెడుతున్నది. ఇలాంటి సందర్భంలోనే కదా కాళేశ్వరాన్ని ఉపయోగించుకోవాల్సింది. కన్నెపల్లి పంప్ హౌజ్ మోటర్లను రన్ చేసి గోదావరిని ఎగువకు పరుగులు పెట్టించాల్సింది ఇప్పుడే కదా? గోదారిని ఎత్తిపోసి అన్నారానికి, అక్కడినుంచి సుందిళ్లకు, తద్వారా రిజర్వాయర్లు, కుంటలు, చెరువులు నింపుకోవాల్సింది. అప్పుడే చెరువులు మత్తళ్లు దుంకుతాయి.

# నేరం చేయకపోయినా తప్పని నిర్బంధం



ఢిల్లీ మాజీమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ నేత సత్యేంద్ర జైన్‌ను ఢిల్లీ రోస్ అవెన్యూ కోర్టు ఆయనపై మోపిన అవినీతి కేసులో ఎలాంటి ఆధారాలు సిబిఐ చూపలేకపోయినందుకు కేసు కొట్టివేసి కేసులో నిర్దోషిగా తేల్చేసింది. ఢిల్లీలో రెండవసారి అత్యధిక మెజారిటీతో కేజ్రీవాల్ అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి వ్యతిరేక ఉద్యమం ద్వారా అధికారంలోకి వచ్చిన ఆప్‌నేత, ప్రజా పనుల శాఖామంత్రి సత్యేంద్ర జైన్‌పైనే అవినీతి నేరం మోపి మొదట జైలుపాలు చేశారు. ఒక రకంగా కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం కేజ్రీవాల్‌పై మద్యం కేసు కట్టడానికి ముందు ట్రయల్ రన్ సత్యేంద్ర జైన్ అని చెప్పవచ్చును. ఈయనపై 17 మంది కార్పొరేట్ సిబ్బంది నియామకం విషయంలో అవినీతికి పాల్పడినట్లు బిజెపి ఆరోపించడం, ఆ వెంటనే ఆ ఫైలుపై సంతకం చేసిన లెఫ్టినెంట్ గవర్నర్‌నే సిబిఐ విచారణకు ఆదేశించడం జరిగింది. అంతేకాదు జైలులో ఉన్న సుఖేష్ చంద్రశేఖర్‌తో ఓ లేఖ రాయించి మనీలాండరింగ్ కేసు కూడా నమోదు చేయించారు. ఇడి విచారణకు ఆదేశించారు. అవినీతి కేసులో (%ఘ్రింవ ఏశీతీతీబజూ-అశీఅ%) సత్యేంద్ర జైన్‌ను రెండు సంవత్సరాలు విచారణ పేరుతో జైలులో నిర్బంధించడం, అనారోగ్యంతో ఉన్న వృద్ధుడు అని కూడా చూడకుండా బెయిల్ నిరాకరించడం చేశారు. చివరకు ఢిల్లీ ఎన్నికల్లో ఈ కేసు అపవాదు మూలంగానే ఆయన స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇంతవరకు బాగానే ఉంది. బిజెపి పార్టీ ఎన్నికల అవసరం ముగిసిపోయింది. నాలుగు సంవత్సరాల తర్వాత ఢిల్లీ రోస్ అవెన్యూ కోర్టు సత్యేంద్ర జైన్ నిర్దోషిగా తేల్చి కేసు కొట్టివేసింది. 17 మంది నియామకం నిబంధనలు ప్రకారమే, మెరిట్ ప్రకారమే జరిగిందని, ప్రజలు అవసరార్థమే ఉద్యోగ నియామకాలు జరిగాయి. ఒక్కపైసా అవినీతి జరగలేదని సిబిఐనే తేల్చిచెప్పింది? ఆయన గత నాలుగేళ్ళుగా అనుభవించిన భౌతిక, నైతిక హింసకు ఇప్పుడు జవాబుదారీ ఎవరు? బిజెపినా? లెఫ్టినెంట్ గవర్నరా? సిబిఐ నా? ఎవరు ఆయనపై జరిగిన చట్టబద్ధం హింసకు, ప్రజాస్వామ్య హననానికి బాధ్యత వహించాలి. ప్రాయశ్చిత్తం చేసుకోవాలి? బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటినుండి ప్రత్యర్థులపై కేసులు నిత్యకృత్యమయ్యాయి. అదే బాటన రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యర్థులపై కేసులు మీద కేసులు పెడుతున్నా కేంద్రం ఏమీ చేయలేని నిస్సహాయతలో ఉంది. ఎందుకంటే తాను నేర్పిన విద్యనే కదా నీరజాక్షా! అనే స్థితి తెలుగు రాష్ట్రంలో ఉంది. భీమా కోరెగావ్ కేసు, అర్బన్ నక్సల్స్‌నుంచి మొదలైన ప్రజాస్వామ్య హననం. చివరకు ప్రత్యర్థి పార్టీలు వరకూ విస్తరించింది. స్టాన్ స్వామి లాంటి క్రిస్టియన్ ఫాదర్‌ను సైతం జైలులో కనీసం సౌకర్యాలు కల్పించలేదు. పక్షవాతంతో కదలలేని స్థితిలో ఆయన ఇబ్బందిపడ్డారు. చివరకు కన్నుమూశారు. అర్బన్ నక్సల్స్ పేరుతో ఢిల్లీ ప్రొఫెసర్ సాయిబాబా లాంటి పూర్తి కదలలేని స్థితిలో ఉన్న దివ్యాంగుడిని కూడా దశాబ్దకాలంగా అండా జైలులో నిర్బంధించిన వైనం మనం చూశాం. ఆయన నిర్దోషిగా బయటకు వచ్చిన కొద్దికాలంలోనే ఆయన చనిపోయారు. ఈ మరణాలకు జవాబుదారీ ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎవరు? తెలంగాణ రచయిత, విరసం నేత వరవరరావును అండర్ ట్రయల్ ఖైదీగా జైలు నిర్బంధంలో ఉంచారు. కనీసం అనారోగ్యంతో వృద్ధుడుగా ఉన్న ఆయన్ను కనీసం కుటుంబం తో కలిసి ఉండే అవకాశం కల్పించడం లేదు? వీరంతా నేరస్థులేం కాదు? చట్టంలో ఉన్న లొసుగులు ఉపయోగించుకొని వేల పేజీల చార్జిషీట్‌లు వేయడం, అది చదువుకునేలోపు ఆ న్యాయమూర్తి బదిలీ కావడం, తిరిగి మరలా కేసు విచారణ తంతు మొదటికే రావడం ఇలా ఏళ్ళ తరబడి కేసులు సాగదీస్తూ అండర్ ట్రయల్ ఖైదీలుగా ఉన్నారు. ఫలితంగా అండర్ ట్రయల్ ఖైదీలుగా శిక్ష విధించకుండానే శిక్ష అనుభవిస్తున్నారు. ఎమర్జెన్సీ కాలంలో కూడా చవిచూడని నిర్బంధం ప్రస్తుతం దేశంలో అమలు జరుగుతున్నది. భీమా కోరెగావ్ కేసులో అరెస్టు అయిన వారిని విడుదల చేయాలని ఢిల్లీలో ప్రముఖ మేధావులు 50 మంది సంతకాలతో హోం మంత్రి అమిత్ షాకు మెమొరాండం ఇస్తే! మెమొరాండంపై సంతకాలు చేసిన వారిపై ఎఫ్ఐఆర్ చేయమని కేంద్ర హోం శాఖ ఆదేశించింది. బీహార్‌లో సర్వేలు ప్రతిపక్షానికి అనుకూలంగా మారుతున్న దశలో ఇప్పటికిప్పుడు పౌరసత్వం కార్డు బయటకు తీసి (ఎస్ఐఆర్) అమలు జరపడం విమర్శలకు తావిస్తుంది. మునుపెన్నడూ లేని విధంగా రాజ్యాంగంలో స్వతంత్ర ప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్ లాంటి సంస్థలపై విమర్శలు రావడం అంత వాంఛనీయం కానేకాదు? ఎన్నికల ముందు ఢిల్లీ, జార?ండ్ ముఖ్యమంత్రుల పై కేసులు నమోదు కావడం, అరెస్టులు చేసి జైళ్ళలో నిర్బంధం విధించడం లాంటి చర్యలు పాతవే అయినా కేసులనమోదులో అనేక అనుమానాలు పొడచూపుతున్నాయి. చివరకు ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై సైతం పలు కేసులు నమోదు అయ్యాయి. దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలుపై నిర్బంధం పెరిగిన దశ కనపడుతున్నది. అయితే, సిబిఐ, ఇడి పెట్టిన కేసుల్లో 90 శాతం శిక్షలు ఖరారు కాకపోవడం, అనేక ఇబ్బందులు అనంతరం కేసులు సరైన సాక్ష్యం లేక కొట్టివేసిన పరిస్థితుల్లో? జరిగిన నష్టానికి ఎవరు జవాబుదారీ వహిస్తారు.

## బీహార్‌లో బూత్‌స్థాయి ఏజెంట్ల పెంపు

### ఆందోళనలు రాకుండా ముందే చర్యలు

### నివాసం ఉన్న చోటే ఓటు ఉండాలని ఆదేశం

న్యూఢిల్లీ : బీహార్‌లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కోసం బూత్ స్థాయి ఏజెంట్ల (బిఎల్ఎ)ను పెంచాలని ఎన్నికల కమిషన్ బుధవారం ఆదేశించింది. తర్వాత ఆందోళనలు లేవనెత్తకుండా ముందుగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రణాళిక ప్రకారం సజావుగా కొనసాగుతోందని, జూన్ 24న జారీ చేసిన ఆదేశాలను పాటిస్తోందని ఇసి పేర్కొంది. ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి రాజకీయ పార్టీలతో బుధవారం జరగాల్సిన సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఇసి వర్గాలు తెలిపాయి. భారీ కసరత్తులో సుమారు లక్షమంది శిక్షణ పొందిన బూత్ లెవల్ అధికారులు, 243 మంది ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, 38 జిల్లా, ఎన్నికల అధికారులు, 9 డివిజన్‌ల కమిషనర్లు,బీహార్ ప్రధాన ఎన్నికల అధికారి సమన్వయంతో లక్షమంది వాలంటీర్లు పాల్గంటారు. ఇసిఐ ద్వారా నమోదు చేసిన గుర్తింపుపొందిన జాతీయ, రాష్ట్రీయ రాజకీయ పార్టీలు ఇప్పటికే పోలింగ్ స్టేషన్లలో 1.5లక్షలకు పైగా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకున్నప్పటికీ, పార్టీలు అదనపు బిఎల్‌ఎలను నియమించడానికి సమయం ఉందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. తర్వాత ఫిర్యాదు చేయడం కన్నా ముందుగానే ఎక్కువ మంది బిఎల్‌ఎలను నియమించాలని ఇసి వర్గాలు తెలిపాయి. ఇదిలావుంటే ప్రజలు తాము ఎక్కడ నివాసం ఉంటున్నారో అక్కడే ఓటర్లుగా నమోదు చేసుకోవాలని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు. తమకు సొంత ఇల్లు వేరే చోట ఉందని అక్కడ ఓటరుగా నమోదు చేసుకోకూడదన్నారు. బిహార్‌లో ఓటర్ల జాబితాలను ప్రత్యేకంగా ముమ్మర తనిఖీ చేస్తున్ననేపథ్యంలో ఆయన ఈమేరకు తెలిపారు. నివాసం ఉంటున్న చోటే ఓటు ఉండాలన్న నిబంధన పాటించాలని అన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ప్రజలు తాము ఏ అసెంబ్లీ నియోజకవర్గంలో నివాసం ఉంటున్నారో అక్కడ మాత్రమే ఓటుహక్కు పొందాలని తనను కలిసిన బూత్ స్థాయి అధికారులకు సీఈసీ వివరించారు. ఢిల్లీలో నివాసం ఉంటూ పట్నాలో ఇల్లు ఉందని అక్కడ ఓటుహక్కు పొందలేరని పేర్కొన్నారు. ప్రజలు తాము వలస వెళ్లిన చోట ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, కాని పాత నియోజకవర్గంలో ఓటరు కార్డును ఉంచుకోవడం శిక్షార్హమైన నేరమని ఈసీ అధికారులు తెలిపారు.


## డిమాండ్‌కు అనుగుణంగా పంటలకు ప్రోత్సాహం ఏదీ

### వ్యవసాయానుబంధ రంగాలకు దక్కని ఊరట

### నిపుణుల సలహాలు పట్టించుకోని పాలకులు

న్యూఢిల్లీ : దేశంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయ లేనంతకాలం ఈ దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు. దేశ జనాభాకు అనుగుణంగా అవసరమైన పంటలను ప్రోత్సహించాలి. వ్యవసాయ దిగుబడులను తగ్గించి, ఎగుమతులను పెంచుకోవాలి. వ్యవసాయా ధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలన్న సూచనలు పెడచెవిన పెడుతున్నారు. ఈ క్రమంలో వ్యవసాయానుబంధ రంగాలను బలోపేతం చేయడం మినహా మరో గత్యంతరం లేదు. అయినా ఇటువైపు పాలకులు దృష్టి సారించడం లేదు. వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురి కావడంతో ఆహారభద్రత కూడా లేకుండా పోతున్నది. ఈ క్రమంలో వ్యవసాయాన్ని బలోపేతం చేస్తు తప్ప దేశం ఆర్థికంగా అభివృద్ధి సాధించలేదు. నదుల అనుసంధానం జరగడం లేదు. పూర్తి విద్యుత్ ఉత్పత్తి దిశగా పెట్టుబడులు రావడం లేదు. మన దేశం అభివృద్ధి సాధించాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండాలని మోడీ ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి, రైతుల ఆదాయాన్ని రెండింతలు చేస్తానన్న మోడీ హామీ పదేళ్లయినా అమలు కావడం లేదు. దేశ జనాభాలో 60 శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయినా ఈ రంగాన్ని పైకి తీసుకుని రావడం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం జరగడం లేదు. పప్పుల ధరలు పెరుగుతున్నా, మనదేశంలో పప్పు పంటలను ప్రోత్సహించడం లేదు. నూనె ధరలు పెరుగుతున్నా, నూనెగింజల పంటలకు ప్రోత్సాహం దక్కడం లేదు. 2018-19 నాడు 7.8 శాతం అభివృద్ధితో వున్న వ్యవసాయరంగం 2024 మార్చి నాటికి 0.6 శాతానికి పడిపోయింది. వేగంగా దిగజారిపోతున్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవలసి వుంది. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. ఆహార సబ్సిడీకి రూ.7,082 కోట్లు తగ్గించేశారు. రానున్న రోజుల్లో ఎరువులు, పురుగు మందుల ధరలు మరింతగా పెరుగుతాయి. పంటల పెట్టుబడి సహాయం పెంచకుండా, కనీస మద్దతు ధర, ఉచిత బీమా అమలు చేయకుండా వ్యవసాయ సంక్షోభాన్ని బిజెపి ప్రభుత్వం మరింత తీవ్రం చేస్తున్నది. ఆహార సబ్సిడీ తగ్గించడంతో పేదలకు అందుతున్న రేషన్ సరుకుల కోటా తగ్గిపోతుంది. ఆకలి కేకలు పెరుగుతాయి. వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు కొంత ఊరటనిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత బడ్జెట్‌లో కేటాయించిన రూ.86 వేల కోట్లలో, ఇప్పటికే చేసిన పనులకు చెల్లించాల్సిన బకాయిలు 44,500 కోట్ల వరకు ఉన్నట్లు అంచనా. ఇంత తక్కువ డబ్బుతో కోట్ల మంది పేదలకు పనులు ఎలా కల్పిస్తారన్నది అర్థం కావడం లేదు. అన్నింటికి మించి ఉపాధి పనులను వ్యవసాయానికి అనుబంధిం చాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. దేశంలో వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే సామాన్యులకు తిండిగింజలు దొరకడం లేదు. అధిక ధరలతో సామాన్యులు ఉప్పులు, పప్పులు కొనుక్కోలేక పోతున్నారు. ఈ సమస్యలను పార్లమెంటు చర్చించదు. బయటా చర్చించడం లేదు. దీంతో ప్రధాన సమస్యలపై ప్రజల ఆవేదన పట్టించుకోవడం మానేశారు.

## పశ్చాత్తాప శ్రమ దినాలు



ఆధ్యాత్మికం

మానవుడు ఎంతటి మహనీయుడో, తప్పులు చేసి అంతటి బలహీనుడైపోతాడు కూడా. ఆ బలహీనత నుంచి మళ్లీ కోలుకోవాలి. తిరిగి శక్తిని పుంజుకోవాలి. ఇక్కడే ప్రతి మనిషీ తన మతాన్ని, దైవశక్తినీ ఆశ్రయిస్తాడు. ఈ ప్రక్రియలో భాగంగా ఒక్కో మతం ఒక్కో రకమైన నియమాలు సూచిస్తున్నది. క్రైస్తవ సమాజం నలభైరోజులపాటు క్రీస్తుకు శిలువ వేసిన సంఘటనలు ధ్యానించుకొంటుంది. శుభ శుక్రవారానికి కచ్చితంగా నలభై రోజుల ముందు నుంచే ఈ నియమాలు పాటిస్తారు. ప్రభువు మరణానికి సంబంధించి ఆయన ప్రజల కోసం పడిన పాట్లు ధ్యానించుకుంటారు. ఈ నేపథ్యంలో తాము చేసిన తప్పులు, పాపాలను తలుచుకుంటారు. అంటే అబద్ధాలు ఆడటం దగ్గర నుంచి ఇతరుల్ని మోసం చేయడం, హింసించడం, ద్వేషించడం, సోమరితనానికి అలవాటు పడి ఇతరుల శ్రమను దోచుకోవడం లాంటి దుష్కార్యాలను సంస్కరించుకుంటారు. ఇలాంటి పనులు ఇక మీదట చేయకూడదని మనసు మార్చుకొనే ప్రయత్నం చేస్తారు. తమ ప్రవర్తనను మార్చుకోవడానికి ప్రభువు బోధనలను స్మరించుకుంటారు. ఇందుకోసం ఈ నలభై రోజులను ఆధ్యాత్మికంగా గడిపే ప్రయత్నం చేస్తారు. క్రైస్తవ సమాజం ఈ నలభై రోజులను పశ్చాత్తాప శ్రమ దినాలుగా పేర్కొన్నది. ఈ కాలంలో క్రీస్తుకు దగ్గర కావడానికి కొంత శ్రమపూరిత జీవన విధానంతో, చిత్తశుద్ధితో పాటించి తీరాలని నిర్ణయించుకొంటారు. ముఖ్యంగా విలాసవంతమైన ఆహారపానీ యాలకు దూరంగా ఉంటారు. సుఖసౌఖ్య భోగాల్ని తగ్గించుకుంటారు. త్యాగమయ జీవనాన్ని కొనసాగిస్తారు. ఉపవాసాలు ఆచరిస్తారు, ఉపదేశాలను వింటారు. జీవన విలువ తెలుసుకొని, జీవిత పరమార్థం సాధించుకోడానికి ప్రయత్నిస్తారు.

# గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు ప్రతీ గడపగడపకు సంక్షేమ ఫలాలు

- మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నాం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశీర్వదించండి
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు



**పెద్దపల్లి ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు చురుకుగా సాగుతున్నాయని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నూతన రేషన్ కార్డులు, మహిళా సంఘాలకు రుణాలు, మంజూరు చేస్తూ ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి మండలం లోని అప్పన్నపేట బొంపల్లి మేరేపల్లి గ్రామాలలో ఒక కోటి పది లక్షల నిధులతో చేపట్టిన రోడ్లు డ్రైనేజీలు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసి, ఇళ్ల నిర్మాణాలకు ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, కొత్తగా రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రైతులకు రూ. రెండు లక్షల రుణమాఫీ, రూ.5వందలకే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షల పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోలు, సన్న వడ్లకు రూ. 500 బోనస్, ఇసుక సులభతరం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రజల ముంగిటకు తీసుకు వచ్చినట్టు చెప్పారు. ప్రతి కుటుంబానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. మరోవైపు గ్రామ గ్రామాన ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు చెప్పారు. తమ సేవలను గుర్తించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తాను, కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అరె సంతోష్, సందవేణి రాజేందర్, చింతపండు సంపత్, కాలబోయిన మహేందర్, నుగుల్లా మల్లయ్య, ఏడ్ల శెంకర్, బొంకురి అవినాష్, ముత్యాల నరేష్,జెడల రాజు, వేరేశం, రాజు, శ్రీనివాస్, శ్రీకాంత్ శ్రీనివాస్, నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లు చట్టం చేయాలి

- సిపిఎం మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్



**పెద్దపల్లి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి కేంద్రప్రభుత్వం పార్లమెంటులో చట్టం తీసుకురావాలని, 9వ షెడ్యూల్‌లో చేర్చాలని సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త అన్ని జిల్లా కేంద్రాల్లో బిసిలకు సంబంధించిన రిజర్వేషన్లు అమలు కొరకు ధర్నా లు నిరసన కార్యక్రమలలో భాగంగా ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్లే కార్డు లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కల్లేపల్లి అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 42%రిజర్వేషన్ అమలు శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు ఆడుకుంటుందని ఇది సామాజిక న్యాయనికి వ్యతిరేకం అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ ఆడుకుంటున్న బీజేపీ, కానీ బిజెపి పాలిత రాష్ట్రాల్కైన గుజరాత్, యు.పి మరియు ఇతర రాష్ట్రాల్లో మైనార్టీలకు బిసి రిజర్వేషన్లు అమలుచేస్తూ, తెలంగాణలో దానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నదని, ముస్లిముల్లో దూదేకుల తదితర అట్టడుగు తరగతుల వారున్నారు వెనుకబడినవారు కాబట్టే వారికి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు కాదన్న విషయాన్ని మండల్ కమిషన్ కూడా చెప్పింది. బిసిల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్ర. ఇప్పటికైనా బిజెపి ఆ పద్ధతులను ఉపసంహరించుకొని, రాష్ట్రంలో బిసిలకు రిజర్వేషన్లు అమలు జరిగేలా, కేంద్రంలో చట్టం చేయాలన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి వీడనాడి బీసీ రిజర్వేషన్లు అమలుకై పార్లమెంట్లో చట్టం చేయకపోతే సిపిఎం పార్టీ మరియు కలిసొచ్చే శక్తులన్నిటిని కూడా కలుపుకొని బీసీ రిజర్వేషన్ల సాధనకై దేశవ్యాప్త ఉద్యమాలు చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిపెల్లి రవీందర్, నాయకులు జిల్లాల ప్రశాంత్, మోదుంపల్లి శ్రవణ్, కుమ్మరి నవీన్, అజయ్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలి

**పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు బిజెపి మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం బిజెపి కార్యకర్తలు ప్రతి గ్రామంలో మోడీ నాయకత్వంలో బిజెపి సాధించిన విజయాలను సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో కాంగ్రెస్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన విషయాలను ప్రజలకు తెలియజేస్తు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ లు మేకల శ్రీనివాస్, కావేటి రాజగోపాల్, సీనియర్ నాయకులు తంగడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు , మండల ప్రధాన కార్యదర్శిలు పడాల శ్రీధర్, మామిడి ఉమేష్ ఉపాధ్యక్షులు మేడగోని శివయ్య, సిరిశెట్టి కృష్ణమోహన్, కార్యదర్శులు ఇల్లందుల అంజి, రెడ్డి శ్రీకాంత్, సిలారపు మహేష్, నాయకులు ముంజ రాజేందర్ ఆడెపు రమేష్, పోశాలు, పడాల వీరేశం, పడాల శ్రీనివాస్, లక్ష్మణ్, నోముల శ్రీనివాస్, రేండ్ల వేణు, సంజీవ్, శ్రీనివాస్,అజయ్ నాయక్, గోపాల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పలు శుభకార్యాల్లో సతీసమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్, ఆగస్టు 10,:** కరీంనగర్ జిల్లాకేంద్రంలోని వి.కన్వెన్షన్ హాల్లో ఆదివారం జరిగిన మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మనవరాలి పెళ్లికి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హజరై వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి జ్యోతినగర్ ఎమ్ - ఫంక్షన్ హాల్లో గన్నేరువరం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి నిశ్చితార్థానికి, సప్తగిరి కాలనీ ఫంక్షన్ హాల్లో మానకొండూర్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కనకం అశోక్ మనవరాలి నూతన వస్త్రాలంకరణ వేడుక, మల్కాపూర్ లో గోపు మల్లారెడ్డి కుమార్తె హల్దీ వేడుక, తిమ్మాపూర్ మండలం రేణికుంటలో దావు సంపత్ రెడ్డి కుమార్తె పెళ్లివేడుక కార్యక్రమాల్లో తన సతీమణి వైద్యురాలు అనూరాధతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## కేసీఆర్ కిట్లు అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



**ఇల్లంతకుంట, ఆగస్టు 10,:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వెంకట్రావుపల్లిలో ఆదివారం బిఆర్ఎస్ నాయకులు తల్లులకు కేసిఆర్ కిట్లను అందజేశారు. "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంతో కేటిఆర్ పుట్టినరోజున రాష్ట్రంలో 5వేల మంది తల్లులకు కేసీఆర్ కిట్లను పంపిణీ చేయడం అభినందనీయమని, మాతాశిశు మరణాలు తగ్గి ,ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు పెరగడంతో కేసీఆర్ కు పేరు వస్తుందన్న ఉక్రోశంతోనే కాంగ్రేస్ ప్రభుత్వం కేసీఆర్ కిట్లను ఇవ్వడంలేదని నాయకులు ఆరోపించారు.కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ చెరుకుపల్లి రాజి రెడ్డి ,మాజీ ఏఎంసి మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ ఎంద్ర చందన్, గ్రామ అధ్యక్షులు తోటపెల్లి తిరుపతి, సినియర్ నాయకులు, ఉప సర్పంచ్ ఐరెడ్డీ రవీందర్ రెడ్డి, వీర రెడ్డి ,ఉప సర్పంచ్ దుద్దెడ బాల గౌడ్, జెట్టి వేంకటేశం, సొల్లు కనకయ్య ,జెట్టి చంద్రయ్య ,బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం సభ్యులు, జెట్టి నవీన్, నర్సింగోజు శ్రవణ్ ,యాగండ్ల ప్రశాంత్, పండుగ రాజు, గోకులకొండ శివ ప్రసాద్ ,రామగిరి మధు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్



**తిమ్మాపూర్, ఆగస్టు 10,:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట ఫంక్షన్ హాల్లో రామక్రిష్ణకాలనీకి చెందిన దావు సంపత్ రెడ్డి కుమార్తె తేజస్విని వివాహం ఆదివారం జరుగగా కేంద్ర మంత్రి బండి సంజయ్ వివాహానికి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. బీజేపీ మండలాధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,సొల్లు అజయ్ వర్మ,వేల్పుల ఓదయ్య,గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, రాజు యాదవ్, కాల్వ శ్రీనివాస్,ఆవుల మల్లేష్ తదితరులు కేంద్రమంత్రి వెంట వివాహ వేడుకలో పాల్గొన్నారు.

## రజక సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక



**ఇల్లంతకుంట, ఆగస్టు 10,:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేటలోని రజక సంఘానికి ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా అంతగిరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా తాడూరి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా తాడూరి అనిల్, కోశాధికారిగా తాడూరి అనిల్, కార్యవర్గ సభ్యులుగా చంద్రశేఖర్ ,ప్రశాంత్ ప్రకాష్, లచ్చయ్య, రవి, అనంతగిరి పరుశురాంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాయకులు తెలిపారు.తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపుతూ సంఘ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తూ గ్రామంలో సంఘానికి పేరు తెచ్చేలా కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు అంతగిరి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు, కులస్తులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డకు పెళ్లి కానుక ఆసరాగా ఆగయ్య ఫౌండేషన్

◆ పెళ్ళికానుకగా బీరువా ◆ 226కు చేరిన సహాయ కార్యక్రమాల సంఖ్య ◆ ఫౌండేషన్ అధ్యక్షులు మనోజ్ గౌడ్ వెల్లడి

**(హైదరాబాద్) బ్యూరో:** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లో గత 12 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ విద్యా, వైద్యం, ఉపాధి రంగాల్లో సేవలందిస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నది. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ తన సేవా కార్యక్రమాల్లో భాగంగా సుల్తానాబాద్ మండలం మంచరామి గ్రామానికి చెందిన పేదింటి యువతి వివాహానికి అండగా నిలిచి పెళ్లి కానుకగా బీరువాను బహూకరించారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఈరెళ్ల లక్ష్మి-చిరంజీవి దంపతులకు ముగ్గురు ఆడపిల్లలు. కొద్దిరోజుల క్రితం రెండవ కూతురు సౌమ్య వివాహం కుదరడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితిని మనోజ్ గౌడ్ దృష్టికి తల్లిదండ్రులు తీసుకెళ్లారు. దీంతో ఈరోజు జరిగిన సౌమ్య వివాహానికి ఆగయ్య ఫౌండేషన్ తరపున బీరువాను కానుకగా అందించడం జరిగింది. పెళ్లికి అతిథులుగా ఫౌండేషన్ సభ్యులు హాజరై ఈ కానుకను సౌమ్య తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాల క్రితం తన తండ్రి ఆగయ్య పేరుమీద ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ ఆపద ఎక్కడ ఉంటే ఆగయ్య ఫౌండేషన్ సేవలు అక్కడ ఉంటాయి అన్న రీతిలో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఈ పెళ్లితో పేదింటి వివాహాలకు అందించిన బీరువాల సంఖ్య 226కు చేరిందన్నారు. నిరుపేద కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు తాము ఎప్పుడు సిద్ధంగా ఉంటామన్నారు. ఆడబిడ్డ పెండ్లికి అండగా నిలిచిన మనోజ్ గౌడు కు



బీరువాను కానుకగా పెళ్లికూతురు తల్లిదండ్రులకు అందించిన ఫౌండేషన్ సభ్యులు

కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మాజీ ఎంపీపీ పాల రామారావు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పూరెల్ల శ్రీనివాస్, గట్టయ్య, కరే కుమార్, భాను ప్రకాష్, ఎల్ల స్వామి గౌడ్, కనకం శేఖర్, చల్ల రామన్న, తిప్పారపు లక్ష్మణ్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు





**ధర్మపురి, ఆగష్టు 10, (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ధర్మకర్త ల ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాంత కుమారి గార్ల వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో దేవస్థానం పక్షాన ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో మంత్రి పేర ప్రత్యేక పూజలు హారతి కార్యక్రమంలు నిర్వహించబడినవని ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం దర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్ తో పాటు వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, ఉప ప్రధానార్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్య, అర్చకులు అశ్విన్ కుమార్, నేరెళ్ల సంతోష్ కుమార్, బొజ్జ రాజగోపాల్, సముద్రాల వంశీ, వద్దిపర్తి కార్తీక్, ధర్మకర్తల మండలి సభ్యులు ఎదులాపురం మహేందర్, బాదినేని వెంకటేష్, బొల్లారం పోచయ్య, గుడ్ల రవీందర్, కొమురెల్లి పవన్ కుమార్ మందుల మల్లేష్, నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయికిరణ్, స్తంభం కాడి గణేష్, సంబెట తిరుపతి, ఒజ్జల సౌజన్య నరేందర్, దేవస్థాన ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు సంగనభట్ల దినేష్ పాల్గొన్నారు.

# గాలి గన్నారావు... గాలి వార్తలు

◆ అంచనాలు తప్పిన వాతావరణ శాఖ ◆ భారీ వర్ష సూచన అంటే చుక్క రాలదు
◆ పొడి వాతావరణంలో కురిసిన వర్షం ◆ అయోమయంలో అన్నదాతలు
◆ ఎంత టెక్నాలజీ పెరిగితే ఏం లాభం? ◆ ఎనుకటి పెద్దల వరద గూడు అంచనాలే నయం
◆ వాతావరణ శాఖ అందిస్తున్న సూచనలపై స్పెషల్ స్టోరీ మీకోసం.....

**(హైదరాబాద్) బ్యూరో:** ఈ వర్షం ఎప్పుడు వస్తదిరా?... నల్ల మబ్బులు వచ్చినప్పుడు. నల్ల మబ్బులు ఎప్పుడు వస్తాయిరా?.... వర్షం వచ్చే ముందట. ఒక సినిమాలోని హాస్య సన్నివేశం ఇది. వాతావరణ వార్తలు చదివే గాలి గన్నారావుకు ఫోన్ చేసి... వర్షం ఎప్పుడు వస్తది? అని అడిగితే ఇప్పట్లో రాదయ్యా అంటాడు. ఏం.. ఎందుకని అడిగితే నా చూపుడు వేలు పట్టుకుంటే అంతేనయ్యా రాదు,48 గంటల వరకు వర్షం రాదంటే రాదు. నిర్భయంగా బట్టలు ఆరేసుకోవచ్చు, వడియాలు కూడా ఎండబెట్టుకోవచ్చు అని సమాధానం ఇస్తాడు . మరి ఆ తర్వాత నైనా వర్షం వస్తుందా? అని అడిగితే ఇది కొంచెం చిక్కు ప్రశ్న అంటూ పక్కనున్నోడికి వేలు పట్టుకో అంటూ సైగ చేసి... 48 గంటల 6 నిమిషాల 8 సెకండ్లకు వర్షం వస్తుందంటూ చెప్తాడు. అంత ఖచ్చితంగా వర్షం వస్తుందని ఎలా చెప్తున్నారు? అని అడిగితే నా వేలు నన్ను ఎప్పుడు మోసం చేయలేదు, చేయదు కూడా అంటూ సమాధానం ఇస్తాడు. వర్షం సినిమాలో కడుపుబ్బ నవ్వించే ధర్మవరం కామెడీ ఇది. అచ్చం ఇలాగే ఉన్నది ప్రస్తుత వాతావరణ శాఖ అందిస్తున్న వివరాల సంగతి. వాతావరణ నిపుణులు చూపుడువేలు పట్టుకొని చెప్తున్నారో లేదో తెలియదు గానీ.. వీళ్లు ఇస్తున్న వివరాల మీద మాత్రం ఆవగింజంత కూడా రైతులకు నమ్మకం కలగడం లేదు .అవునంటే కాదనిలే.... కాదంటే అవునని లే... ఆడువారి మాటలకు అర్థాలే వేరులే.. పవన్ కళ్యాణ్ నటించిన ఖుషి సినిమాలో సూపర్ డూపర్ హిట్ సాంగ్ తెలియనోళ్లు దాదాపుగా ఉండరు. ఇప్పుడు వాతావరణ శాఖ అందిస్తున్న సమాచారం పైన కూడా రైతన్నలు ఈ పాటనే పాడుకుంటున్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్టు... రోజురోజుకు ఉధృతం అవుతున్నట్టు... రాగల ఐదు రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురువనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రితో సహా అధికారులందరూ సహాయక చర్యలు అందించడానికి అన్నివేళలా సిద్ధంగా ఉండాలంటూ, ఉన్నామంటూ... కార్గిల్ యుద్ధానికి బయలుదేరిన సిపాయిల మాదిరి రెడీ అయిపోయారు. తీరా చూస్తే ఒక్క హైదరాబాదు మినహా రాష్ట్రంలో ఎక్కడ కూడా చుక్క వాన నీటి జాడలేదు. భారీ నుంచి అతి భారీ వర్షం అన్న రోజున ఎండలు కాయడం, పొడి వాతావరణం అన్న రోజున మోస్తారు వర్షాలు కురవడం సర్వసాధారణం



అయిపోయింది. టీవీలలో, స్మార్ట్ ఫోన్లో వచ్చే వాతావరణ వివరాలకు.. ప్రస్తుత పరిస్థితులకు ఎంత మాత్రం పొంతన కుదరడం లేదు. అంగారకుడి పైకి ఉపగ్రహాలను పంపించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఈ కాలంలో వాతావరణాన్ని కచ్చితంగా లెక్కించలేని దుస్థితి రైతన్నకు ఇబ్బందికరంగా మారింది. అందుకే వాతావరణ శాఖ వివరాలను ఎంత మాత్రం పట్టించుకోవడం లేదంటూ... గ్రామాలలో ఉన్న పాత తరం పెద్దల వరద గూడు సిద్ధాంతమే కొంతమేర నయమనిపిస్తున్నది అంటూ చెప్తున్నారు నిత్యం నింగి వైపు ఆశగా వర్షపు చుక్క కోసం చూసే రైతన్నలు.

# ఈ సూపర్ ఫుడ్స్‌తో మెరిసే చర్మం సొంతం

కాంతులీనే చర్మం కోసం పలువురు రకరకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను వాడుతూ ప్రయోగాలు చేస్తుంటారు. చర్మ సౌందర్యాన్ని సహజ సిద్ధంగా పెంపొందించి చర్మ నిగారింపులో కీలకంగా పనిచేసే ఆహార పదార్థాలను మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. యూఎస్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ 2020 పరిశోధనా కథనంలో ప్రస్తావించిన వివరాల ప్రకారం పోషకాహారానికి చర్మ ఆరోగ్యంతో సంబంధం ఉందని వెల్లడైంది. దెబ్బతిన్న చర్మాన్ని పోషకాహారం, మన ఆహారపు అలవాట్లతో చక్కదిద్దవచ్చని పోషకాహార నిపుణులతో పాటు డెర్మటాలజిస్టులూ చెబుతున్నారు. మీ చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలంటే ఐదు భారతీయ సూపర్ ఫుడ్స్‌ను ఎంచుకోవాలని ఎండీ, డెర్మటాలజిస్ట్ డాక్టర్ జుష్య భాటియా సరిన్ ఇన్‌స్టాగ్రాంలో షేర్ చేశారు. నట్స్ నుంచి కూరగాయాలు, మసాలా దినుసులు, తృణధాన్యాల వంటివి వివిధ రెసిపీల్లో వాడితే చర్మ సంరక్షణ, చర్మ ఆరోగ్యం మెరుగవుతుందని చెబుతున్నారు. టమాటాలు చర్మ సౌందర్యానికి అద్భుతంగా పనిచేస్తాయని ఆమె చెబుతున్నారు. ఇందులో ఉండే లైకోపీన్ అనే యాంటీ ఏజింగ్, యాంటీఆక్సిడెంట్స్ చర్మానికి మేలు చేస్తాయి. టమాటా సూప్స్, టమాటా కర్రీ వంటి వండిన టమాటా డిష్‌లను అధికంగా తీసుకోవాలని ఇన్‌స్టాగ్రాం రీల్‌లో ఆమె వివరించారు. ఇంకా రెడ్ క్యారెట్స్, వాటర్ మెలన్స్, పపాయాల వంటివి కూడా చర్మ సంరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు.



## ధర్మపురి శివారు ప్రాంతాల్లో పులి సంచారం

# భయాందోళనలో స్థానిక ప్రజలు

- పాదముద్రలు గుర్తించిన ఫారెస్ట్ అధికారులు



**ధర్మపురి, ఆగష్టు 10, :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని కమలాపూర్ రోడ్డులో గల పెట్రోల్ బంక్ సమీపంలో ని పోచంపంపు పంట పొలాల్లో శనివారం పులి సంచరించినట్లు స్థానికులు చూసినట్లు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జీవన్ తెలిపారు. ఆదివారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది తో కలిసి పులి తిరిగిన ప్రదేశంలో దాని పాదముద్రలు గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా కమలాపూర్, రామయ్యపల్లె, నాగారం, ఆక్సయ్ పల్లె, తిమ్మాపూర్ గ్రామ శివార్లలో ని పంట పొలాల్లోకి వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని ఫారెస్ట్ ఆఫీసర్ జీవన్ హెచ్చరించారు. పొలాల్లోకి వెళ్లే వారు ఉదయం, సాయంత్రం వేళల్లో ఎవరూ ఒంటరిగా వెళ్ళొద్దని, కూలీ పనులకు వెళ్లేవారు గుంపులుగా వెళ్లాలని సాయంత్రం 4గం, లోపే పని ముగించుకొని ఇంటికి తిరిగి రావాలని ఫారెస్ట్ ఆఫీసర్ జీవన్ సూచించారు. పట్టణంలో ని చికెన్ సెంటర్, ఫిష్, మటన్ సెంటర్లలో ని వ్యర్థాలను శివారు ప్రాంతాల్లో వేయవద్దని ఆయన హెచ్చరించారు. ఏవైనా వన్యప్రాణులు స్థానికులకు కనిపిస్తే వాటిపై దాడి చేయొద్దని వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించాలని ఫారెస్ట్ వారు విజ్ఞప్తి చేశారు.



# పట్టణ స్వర్ణకార సంఘ అధ్యక్ష్యుడిగా సింహరాజు ప్రసాద్



**ధర్మపురి, ఆగష్టు 10, :** ధర్మపురి పట్టణ స్వర్ణకార సంఘ అధ్యక్ష పదవి కొరకు ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో పట్టణానికి చెందిన సింహరాజు ప్రసాద్ గెలుపొంది పట్టణ స్వర్ణకార సంఘ అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన పట్టణ అధ్యక్షుడిగా గెలుపొందిన ప్రసాద్ ని జిల్లా అధ్యక్షులు మారుతి మరియు సంఘ సభ్యులు, కుల పెద్దలు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్ష పదవి చేపట్టిన ప్రసాద్ మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ, స్వర్ణకార సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ప్రసాద్ తెలిపారు.

## పురుగుల మందు తాగి కానిస్టేబుల్ ఆత్మహత్యా

**పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి డీసీపీ కార్యాలయంలో రైటర్ గా పని చేసే(కానిస్టేబుల్) కామరాపు అనీల్ కుమార్ (35) గత నెల 31న కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ లో గల తన స్వగృహంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా కరీంనగర్ లోని స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం, మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. అనిల్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.



# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు




**తిమ్మాపూర్, ఆగస్టు 10,:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూర్ శివారులో ఆదివారం మానకొండూర్ మండలం లింగాపూర్ వాగు నుండి అదే గ్రామానికి చెందిన తాళ్ల ప్రశాంత్ (24), తాళ్ల సంతోష్ (27)అనే ఇద్దరు ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలుపుతూ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కేసులు తప్పవని ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు.

# వ్యాపారం

# రైల్వే శాఖ షాకింగ్ నిర్ణయం..

## రూ. 30వేల కోట్ల వందేభారత్ రైళ్ల టెండర్ రద్దు..



దేశంలో ప్రముఖ రవాణా సాధనమైన రైల్వేను మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దానిలో భాగంగా నూతనంగా వందేభారత్ రైళ్లను నడుపుతోంది. వీటిని మరింత గా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రణాళిక రూపొందించింది. దీనిలో భాగంగా వంద వందే భారత్ రైళ్ల తయారీకి ఆల్‌స్టోమ్ ఇండియా కంపెనీతో గతంలో ఒప్పదం కుదుర్చుకుంది. కానీ ఈ 30 వేల కోట్ల టెండర్ ను ఇటీవల భారతీయ రైల్వే రద్దు చేసుకుంది. ఈ నిర్ణయం వెనుక అనేక కారణాలు ఉన్నాయి. ఒక్కో రైలుకు రూ.150.9 కోట్ల బిడ్.. వందే భారత్ రైళ్ల కోసం 2023 మే 30వ తేదీన తెరిచిన టెండర్లలో ఆల్‌స్టోమ్ కంపెనీ అత్యల్ప బిడ్డర్ గా నిలిచింది. ఈ కంపెనీ ఒక్కో రైలు తయారీకి రూ.150.9 కోట్ల బిడ్ వేసింది. అయితే ఈ ధర ఎక్కువగా ఉందని రూ.140 కోట్లకు తగ్గించుకోవాలని రైల్వే కోరింది. కానీ రూ.145 కోట్లకు ఒప్పందం కుదుర్చుకోవాలని ఆ కంపెనీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో ధర ఎక్కువగా ఉండడంతో రైల్వే ఈ రూ. 30 వేల కోట్ల టెండర్ ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. వంద వందే భారత్ అల్యూమినియం బాడీ రైళ్ల తయారీతో పాటు నిర్వహణ కోసం ఈ టెండర్ ను వేశారు. రద్దు విషయం నిజమే.. భారతీయ రైల్వే టెండర్ ను రద్దు చేసుకున్న విషయాన్ని ఆల్‌స్టోమ్ ఎండీ ఒలివియర్ లోయిసన్ ధ్రువీకరించారు. ఆర్డర్‌ను రద్దు చేసినప్పటికీ భవిష్యత్తులో అవసరమైతే మద్దతు ఇవ్వడానికి తమ కంపెనీ సిద్ధంగా ఉందని తెలిపారు. ఒక్కో రైలుకు ఈ కంపెనీ వేసిన రూ.150.9 కోట్ల ధర ఎక్కువగా ఉందని రైల్వే టెండర్ ప్యానెల్ గుర్తించింది. దాన్ని రూ. 140 కోట్లకు పరిమితం చేయాలని కోరింది. అయితే ఒక్కో రైలు సెట్‌కు రూ.145 కోట్లతో ఒప్పందం కుదుర్చుకోవాలని ఆల్ స్టోమ్ భావించింది. రైల్వే తెరిచిన రూ. 30వేల కోట్ల టెండర్‌కు వీరిదే అత్యల్ప బిడ్. మరో బిడ్ అయిన స్విస్ తయారీదారు స్టాడ్లర్ రైల్, హైదరాబాద్‌కు చెందిన మేధా సర్వో డ్రైవ్‌లతో కూడిన కన్సార్టియం ఒక్కో రైలు సెట్‌కు రూ. 170 కోట్ల బిడ్ వేసింది. గతంలో ఇలా.. గతంలో 200 వందే భారత్ స్లీపర్ ట్రైన్ సెట్‌ల తయారీకి ఒక రేక్‌కు రూ. 120 చొప్పున గతంలో కాంట్రాక్ట్ మంజూరు చేసినట్లు రైల్వే అధికారి తెలిపారు. ప్రస్తుతం ఉన్న బిడ్ లో ఈ ధర ఎక్కువగా ఉందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మరోసారి టెండర్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. దీని కోసం కొన్ని నిబంధనలను సవరించనున్నారు. గతంలో మాదిరిగా కేవలం రెండు కంపెనీలే కాకుండా ఈసారి ఎక్కువ కంపెనీలు పాల్గొనేలా చర్యలు తీసుకుంటారని సమాచారం. అర్హతలు.. టెండర్ కు వచ్చే కంపెనీలకు కొన్ని అర్హతలు ఉండాలి. అవి ఏడాదికి కనీసం ఐదు రైలుసెట్లను తయారు చేయగలిగే సామర్థ్యం కలిగి ఉండాలి. ఇందుకోసం వాటికి పరిశోధన మరియు అభివృద్ధి సౌకర్యం అవసరం. రైల్వే క్లాంట్రాక్ట్ ప్రకారం.. ఏడు సంవత్సరాలలోపు వంద రైలు సెట్లు డెలివరీ చేయాలి. గెలిచిన బిడ్డర్ డెలివరీ తర్వాత రూ.13 వేల కోట్లు అందుకుంటారు. ఆ తర్వాత 35 ఏళ్ల పాటు నిర్వహణ కోసం అదనపు రూ.17 వేల కోట్లు అందిస్తారు. హర్యానాలోని సోనేపట్ లో ఈ రైళ్లను తయారు చేయాలి.

# ఆ బ్యాంకుల్లో లోన్లు తీసుకున్న వారికి షాక్!



మరింత భారం కానున్న ఈఎంఐ.. పూర్తి వివరాలు.. మన దేశంలో వివిధ రుణాలపై వడ్డీ రేట్లు పెరగనున్నాయి. బ్యాంకులు ఈ మేరకు తమ రేట్లను సవరించాయి. దేశంలోని ప్రముఖ బ్యాంకులు అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా, యూకో బ్యాక్, కెనరా బ్యాంక్ వంటివి ఇప్పటికే తమ బ్యాంకుల్లో మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లు(ఎంసీఎల్‌ఆర్)ను పెంచుతున్నట్లు ప్రకటించాయి. ఆగస్టు 12 నుంచి ఈ సవరించిన రేట్లు అమలులోకి వచ్చాయి. ఇప్పటికే ప్రముఖ బ్యాంకింగ్ దిగ్గజమైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ)తో పాటు పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలు ఎంసీఎల్‌ఆర్ ను పెంచాయి. ఈ క్రమంలో రుణ గ్రహీతలపై భారం ఎలా ఉంటుంది? ఏ బ్యాంకు ఎంత మేర ఎంసీఎల్‌ఆర్‌ను పెంచింది? తెలుసుకుందాం రండి.. కారణం ఇదే.. ఆగస్టు 8న జరిగిన సమావేశంలో ఆర్‌బీఐ మానిటరీ పాలసీ నేపథ్యంలో రెపో రేటును 6.50 శాతం వద్ద కొనసాగించింది. దానిలో ఎటువంటి మార్పు చేయలేదు. దీంతో బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) , కెనరా బ్యాంక్, యూకో బ్యాంక్లు ఎంసీఎల్‌ఆర్ ను పెంచుతున్నట్లు గత శుక్రవారం ప్రకటించాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా.. ఆగస్టు 12 నుంచి అమలులోకి వచ్చేటటువంటి నిర్దిష్ట అవధులపై 5 బేసిస్ పాయింట్ల మేర ఎంసీఎల్‌ఆర్ పెంచాలని బీఓబీ నిర్ణయించింది. ఈ పెరుగుదల తర్వాత ఎంసీఎల్‌ఆర్ రేటు ఆరునెలలకు 8.75 శాతం, ఒక సంవత్సరానికి 8.95 శాతం ఉంటుంది. కెనరా బ్యాంక్.. ఈ బ్యాంక్ కూడా తన ఎంసీఎల్‌ఆర్ ను ఆగస్టు 12 నుంచి 5 బేసిస్ పాయింట్లు పెంచాలని నిర్ణయించింది. ఈ పెరుగుదల తరువాత.. ఆరు నెలల ఎంసీఎల్‌ఆర్ 8.80, ఒక సంవత్సరానికి 9 శాతం అవుతుంది. యూకో బ్యాంక్.. దీనిలో కొత్త రేట్లు ఆగస్టు 10 నుంచి అమలులోకి వచ్చాయి. నిర్దిష్ట కాలపరిమితిపై 5 బేసిస్ పాయింట్ల మేర ఎంసీఎల్‌ఆర్ ను పెంచాలని బ్యాంక్ నిర్ణయించింది. సవరించిన ఆరు నెలల, ఒక సంవత్సరం ఎంసీఎల్‌ఆర్ వరుసగా 8.80 శాతం, 8.95 శాతంగా ఉంది. ఫ్లోటింగ్ రేట్ ఉన్న వారికి.. ఇప్పటికే రుణాలు కలిగి ఉన్న వారిపై ఈ చర్య కారణంగా ఈఎంఐ భారం పెరగనుంది. అయితే ఫిక్స్ డ్ వడ్డీ ఉంటే ఎలాంటి ఇబ్బంది లేదు. అయితే ఫ్లోటింగ్ రేట్ ఆఫ్ ఇంటరెస్ట్ పై లోన్ తీసుకున్న వారిపై ఈ భారం పడనుంది. ఈ బ్యాంకులు ఇప్పటికే.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత నెలలోనే ఎంసీఎల్‌ఆర్ రేటును 5-10 బేసిస్ పాయింట్లు పెంచింది. దీనిలో ప్రస్తుతం ఆరు నెలల ఎంసీఎల్‌ఆర్ 8.75 శాతం, ఏడాదికి 8.85 శాతం వద్ద ఉన్నాయి. ఈ నెల ప్రారంభంలో, పంజాబ్ నేషనల్ బ్యాంక్ కూడా తన ఎంసీఎల్‌ఆర్ 5 బేసిస్ పాయింట్లు పెంచింది. ప్రస్తుతం ఆరు నెలల ఎంసీఎల్‌ఆర్ 8.75 శాతం, ఏడాదికి 8.90 శాతంగా ఉంది. అలాగే బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ఒక సంవత్సరం ఎంసీఎల్‌ఆర్ ని ఆగస్టు 1 నుంచి 5 బేసిస్ పాయింట్లు పెంచి 8.95 శాతానికి పెంచింది. ఇండియన్ బ్యాంక్ తన ఓవర్‌నైట్ తో పాటు ఒక నెల ఎంసీఎల్‌ఆర్ ని ఒక్కొక్కటి 5 బేసిస్ పాయింట్లు పెంచి వరుసగా 8.20 శాతం, 8.45 శాతానికి పెంచింది. ఇవి ఆగస్ట్ 3 నుంచి అమలులోకి వచ్చాయి.

# నెలకు రూ. 1లక్ష పెన్షన్ కావాలా? ఇలా చేస్తే.. సాధ్యమే..



మన దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన పెన్షన్ పథకాలలో నేషనల్ పెన్షన్ సిస్టమ్(ఎన్‌పీఎస్) ఒకటి. దీనిలోని ఫీచర్లు, ప్రయోజనాలు అందరినీ ఆకర్షిస్తాయి. వాస్తవానికి ఇది ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రారంభించిన పథకం. అయితే ఆ తర్వాత ఇది వేగంగా అప్ డేట్ అవుతూ విస్తరించింది. ఈ పథకాన్ని 2004లో ప్రవేశపెట్టారు. ఎస్పీఎస్ సాయిధ దళాల్లోని వారిని మినహాయించి, మిగిలిన ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుంది. ఆ తర్వాత 2009 మేలో భారత పౌరులందరికీ అందుబాటులోకి వచ్చింది. ఈ పథకంలో 18ఏళ్లు నిండి 70 ఏళ్ల మధ్య ఉన్న వారు ఎవరైనా పెట్టుబడులు పెట్టొచ్చు. భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకునేందుకు ఇది విలువైన ఎంపికగా పనిచేస్తుంది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ (పీఎఫ్‌ఆర్డీఏ) నియంత్రణలో ఈ ఎన్‌పీఎస్ పనిచేస్తుంది. ఇది మార్కెట్-లింక్డ్ డిఫైన్డ్ కాంట్రిబ్యూషన్ స్కీమ్. పదవీ విరమణ తర్వాత సాధారణ ఆదాయాన్ని అందించే కార్పస్ ను నిర్మిస్తుంది. ఇప్పుడు ఈ పథకంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా రూ. లక్ష నెలవారీ పెన్షన్ పొందే అవకాశం కూడా ఉంది. అది సాధ్యమా అంటే.. అవుననే చెబుతున్నారు నిపుణులు. ఈ నేపథ్యంలో ఎన్‌పీఎస్ ద్వారా నెలకు రూ. లక్ష పెన్షన్ రావాలంటే ఎంత పెట్టుబడి పెట్టాలి? ఎన్ని సంవత్సరాలు పెట్టాలి? వంటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.. రూ. 1 లక్ష నెలవారీ పెన్షన్ రావాలంటే.. మీరు పదవీ విరమణ చేసిన తర్వాత మీ ఎన్‌పీఎస్ పెట్టుబడుల నుంచి నెలవారీ రూ. 1 లక్ష పెన్షన్ పొందాలనుకుంటే కొన్ని అంశాలు ప్రాథమికంగా గుర్తుంచుకోవాలి. అవేంటంటే.. మీరు పెట్టుబడి ప్రారంభించే వయసు, ప్రతి ఏటా పెట్టుబడి పెంచుకుంటూ వెళ్లే ప్రణాళిక ఉండాలి. అప్పుడే మీకు అంది సాధ్యమవుతుంది. ఉదాహరణకు 35 ఏళ్ల వయస్సులో ఎన్‌పీఎస్ ప్రారంభించి, 60 ఏళ్ల వయసులో పదవీ విరమణ పొందుతారు అనుకుందాం.. ఆ సమయానికి మీకు రూ. లక్ష పెన్షన్ రావాలంటే.. మీ పెట్టుబడులు వార్షికంగా 10 శాతం పెంచుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది. అప్పుడే మీ లక్ష్యాలను చేరుకోగలుగుతారు. మీరు 6 శాతం వార్షిక రాబడితో యాన్యుటీని కొనుగోలు చేయడానికి మీ మొత్తం కార్పస్లో 60 శాతాన్ని ఉపయోగిస్తే, మీరు నెలకు రూ. 17,000 కంట్రిబ్యూషన్ ఇవ్వాల్సి ఉంటుంది. అదే సమయంలో మీరు యాన్యుటీ కోసం మీ కార్పస్లో 40 శాతాన్ని ఉపయోగిస్తే, మీరు నెలకు రూ. 34,000 విరాళంగా ఇవ్వాలి. ఈ రెండు రెండు సందర్భాల్లోనూ మీరు పదవీ విరమణ తర్వాత నెలవారీ రూ. 1 లక్ష పెన్షన్ పొందుతారు. నేషనల్ పెన్షన్ సిస్టమ్ వల్ల ప్రయోజనాలు.. నేషనల్ పెన్షన్ సిస్టమ్(ఎన్‌పీఎస్) అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో ప్రధానమైనది పన్ను ప్రయోజనాలు. అలాగే పదవీ విరమణ కోసం క్రమపద్ధతిలో ఆదా చేసే సామర్థ్యం. క్రమశిక్షణతో కూడిన పొదుపులను ప్రోత్సహించడం ద్వారా, ఇది వ్యక్తులు ఆర్థికంగా సురక్షితమైన పదవీ విరమణ కోసం ప్లాన్ చేయడంలో సహాయపడుతుంది.

# పదిన్నర నిమిషాల్లోనే 80శాతం చార్జింగ్.. టెస్లాను బీట్ చేసిన చైనా ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ..




విద్యుత్ శ్రేణి వాహనాల వల్ల వినియోగదారులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య చార్జింగ్ సమయం. ఇదే చాలా మందిని వాటివైపు చూడకుండా చేస్తోంది. సాధారణ పెట్రోల్, డీజిల్ ఇంజిన్ కార్లు ఎక్కడైనా నిమిషాల్లో రీఫ్యూలింగ్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. అయితే ఎలక్ట్రిక్ వాహనాలకు మాత్రం కొన్ని గంటల సమయం రీచార్జ్ కోసం తీసుకుంటాయి. దీనివల్ల వాటిని ఎక్కువ దూరాలకు వినియోగించలేని పరిస్థితి ఏర్పడుతోంది. దీనిపైనే ఫోకస్ పెట్టిన ప్రధాన ఎలక్ట్రిక్ వాహన తయారీ దారులు పలు వినూత్న ఆవిష్కరణలను పరిచయం చేస్తున్నాయి. వీటిల్లో ప్రపంచ ఎలక్ట్రిక్ వాహన దిగ్గజం టెస్లాతో పాటు చైనాకు చెందిన బీవైడీ కూడా ఉన్నాయి. ఇప్పుడు ఈ రెండింటినీ కూడా తలదన్నే రీతిలో ఓ కొత్త బ్యాటరీని ఆవిష్కరించింది చైనాకు చెందిన జీక్ర్ సంస్థ. తాము తీసుకొచ్చిన ఈ బ్యాటరీలు 10శాతం నుంచి 80శాతం చార్జింగ్ కావడానికి కేవలం పదిన్నర నిమిషాలే తీసుకుంటుందని వెల్లడించింది. ఇదే సమయంలో ప్రపంచ ఎలక్ట్రిక్ వాహన దిగ్గజం టెస్లాకు చెందిన లేటెస్ట్ ఇన్వెన్షన్ మోడల్-3లో వినియోగంచే బ్యాటరీ ఇదే చార్జింగ్ చేయడానికి 15 నిమిషాలు పడుతుందని వివరించింది. ఈ బ్యాటరీ రేంజ్ 282 కిలోమీటర్లు ఉంటుందని పేర్కొంది. మైనస్ 10 డిగ్రీల ఉష్ణోగ్రతలోనూ ఈ బ్యాటరీలు మంచి పనితీరును అందిస్తాయని వివరించింది. దీనిని బట్టి తమ బ్యాటరీని ఎలాన్ మస్క్ టెస్లా కన్నా మెరుగైనదిగా కంపెనీ క్లయిమ్ చేసుకుందది. వచ్చే వారం కొత్త కారు.. చైనాకు చెందిన జీక్ర్ నుంచి కొత్త సెడాన్ వచ్చే వారం లాంచ్ కానుంది. 2025 జీక్ర్ 007 పేరుతో అందుబాటులోకి రానుంది. ఈ సెడాన్ లోనే జీక్ర్ రూపొందించిన అడ్వాన్స్ డ్ బ్యాటరీని అమర్చినట్లు చెబుతున్నారు. ఈ సందర్భంగా సినో ఆటో ఇన్ సైట్స్ డైరెక్టర్ టూ లీ మాట్లాడుతూ విద్యుత్ శ్రేణి వాహనాల మార్కెట్లో ఇక టెస్లా చార్జింగ్ టెక్నాలజీ బీట్ చేస్తూ కొత్త సాంకేతికతను జీక్ర్ రూపొందించిందన్నారు. జీక్ర్ క్లయిమ్ చేస్తున్న విషయాలు అద్భుతమనే చెప్పాలి. ఇది తప్పనిసరిగా ప్రపంచంలోనే వేగవంతమైన చార్జింగ్ టెక్నాలజీల్లో ఒకటిగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. జీక్ర్ సంస్థ ప్రస్థానం.. చైనా కార్ల తయారీలో దిగ్గజంగా పేరున్న గీలీకి చెందిన సంస్థే ఈ జీక్ర్ ఇంటెలిజెంట్ టెక్నాలజీ హోల్డింగ్ లిమిటెడ్, యూకేకు చెందిన లోటస్, స్వీడన్ కుచెందిన వోల్వో కూడా ఈ గ్రూపులోని సంస్థలే. దీనిని బట్టి జీక్ర్ రేంజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఈ జీక్ర్ సంస్థకు చైనాలోనే 500 అల్ట్రా ఫాస్ట్ చార్జింగ్ స్టేషన్లు ఉన్నాయి. ఈ సంఖ్యను ఏడాది చివరి నాటికి రెట్టింపు చేసే లక్ష్యంతో జీక్ర్ పనిచేస్తోంది. 2026 నాటికి చైనా మొత్తంలో 10,000 చార్జింగ్ స్టేషన్లు అందుబబాటులో ఉంచుకునేలా కార్యాచరణను రూపొందించింది.

# ఒక్క రూపాయి కట్టకుండానే రూ.7 లక్షల వరకు ఇన్సూరెన్స్..




భారతదేశంలోని ప్రతి ఉద్యోగికి ఉద్యోగుల భవిష్య నిధి పథకం కింద నెలవారీ జీతం నుండి కొంత మొత్తం తీసివేయబడుతుంది. నెలవారీ తగ్గింపులు ఉద్యోగి పీఎఫ్ ఖాతాకు జమ అవుతుంది. ఈ డబ్బును ఉద్యోగులు తమ అవసరాలకు వినియోగించుకోవచ్చు. బహుశా ఉద్యోగి తన పని జీవితమంతా పీఎఫ్ ఖాతా నుండి డబ్బు తీసుకోకపోతే అతను పదవీ విరమణ తర్వాత కూడా పెన్షన్ పొందవచ్చు. ఉద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఇందులో అత్యంత ముఖ్యమైన పథకం ఎంప్లాయిస్ డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్. ఎంత బీమా కవరేజీ అందించబడింది. ఈ ప్లాన్ ప్రత్యేకతలు ఏమిటి? పూర్తి వివరాలు తెలుసుకుందాం. ఈపీఎఫ్‌వో ఈడీఎల్ఐ బీమా పథకం ప్రత్యేకతలు: ఉద్యోగుల భవిష్య నిధి పథకంలో సభ్యులకు రూ.7 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. దీని ప్రకారం, ఈ పథకం కింద సభ్యులు బీమాను పొందేందుకు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రాథమిక వేతనం రూ.15,000 కంటే ఎక్కువ ఉన్న వారికి గరిష్టంగా రూ.6 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. గత 12 నెలల ఈపీఎఫ్ సభ్యుల సగటు నెలసరి జీతం కంటే బీమా మొత్తం 35 రెట్లు ఎక్కువ. అంటే గరిష్టంగా రూ.7 లక్షల వరకు బీమా అందుతుంది. ఈ పథకంలో రూ.1,15,000గా ఉన్న బోనస్ మొత్తాన్ని గత ఏప్రిల్ నుంచి రూ.1,75,000కు పెంచడం గమనార్హం. బీమాను ఎలా క్లెయిమ్ చేయాలి? సభ్యుడు అకాల మరణం సంభవించినట్లయితే, అతని నామినీ లేదా చట్టపరమైన వారసుడు బీమా మొత్తాన్ని క్లెయిమ్ చేయవచ్చు. దీని ప్రకారం, సభ్యుని నామినీ వయస్సు తప్పనిసరిగా 18 సంవత్సరాలు. బహుశా నామినీ వయస్సు 18 కంటే తక్కువ ఉంటే, అతని తల్లిదండ్రులు డబ్బును క్లెయిమ్ చేయవచ్చు. ఈ మొత్తాన్ని పొందడానికి డెత్ సర్టిఫికేట్, వారసత్వ ధృవీకరణ పత్రం వంటి పత్రాలు తప్పనిసరి.

# విజయ్ సేల్స్ ఫ్రీడమ్ సేల్‌లో కళ్లుచెదిరే ఆఫర్లు.. ఆ ఫోన్లపై భారీ డిస్కౌంట్లు



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చాలా కంపెనీలు ఫ్రీడమ్ సేల్స్ ద్వారా వినియోగదారులకు ప్రత్యేక తగ్గింపులను అందిస్తున్నాయి. ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ఈ-కామర్స్ సైట్స్‌లో ఫ్రీడమ్ సేల్స్ ముగియగా ప్రస్తుతం ఆఫ్‌లైన్ స్టోర్స్‌లో ఫ్రీడమ్ సేల్స్ ఊపందుకున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ విజయ్ సేల్స్ తన మెగా ఫ్రీడమ్ సేల్‌ను ప్రారంభించింది, ఆడియో పెరిఫెరల్స్, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లపై డిస్కౌంట్లను అందిస్తోంది. విజయ్ సేల్స్‌లో ఉన్న ప్రతి ఉత్పత్తిపై ప్రత్యేక తగ్గింపు అందిస్తామని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్స్ ప్రత్యేక ఆఫర్లను విజయ్ సేల్స్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో విజయ్ సేల్స్ ఫీడమ్ సేల్ గురించి వివరాలను తెలుసుకుందాం. సీఎంఎఫ్ ఫోన్ 1 లండన్ ఆధారిత ఫోన్ తయారీ సంస్థ నథింగ్ ఇటీవల సీఎంఎఫ్ ఫోన్ 1 పేరుతో కొత్త ఫోన్‌ను విడుదల చేసింది. మీడియా టెక్ డైమెన్సిటీ 2500 చిప్‌సెట్ ద్వారా పని చేసే ఈ ఫోన్‌పై ఫ్రీడమ్ సేల్ ప్రత్యేక తగ్గింపులను అందిస్తుంది. సీఎంఎఫ్ ఫోన్ 1 6.7-అంగుళాల 120 హెచ్‌జెడ్ ఎమోఎల్‌ఈడీ స్క్రీన్‌తో వస్తుంది. ఆండ్రాయిడ్ 14 ఆధారంగా పనిచేసే ఈ ఫోన్ ప్రస్తుతం విజయ్ సేల్స్‌లో రూ. 15,999కి అందుబాటులో ఉంది. అయితే మీరు వన్ కార్డు ఈఎంఐ ద్వారా కొనుగోలు చేస్తే రూ. 1,000 తగ్గింపును పొందవచ్చు. అలాగే యస్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్, ఫెడరల్ కార్డ్ హెూల్డర్‌లు 5 శాతం వరకు తగ్గింపు పొందవచ్చు. ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్ ఆర్‌బీ కార్డ్ హెూల్డర్‌లకు 7.5 శాతం తగ్గింపును కూడా అందిస్తుంది. వన్ ప్లస్ 12 ఆర్ ఈ ఫోన్‌ను 2024 జనవరిలో వన్ ప్లస్ ప్రారంభించింది. స్నాప్ డ్రాగ్ జెన్ 2 చిప్‌సెట్ ఆధారంగా పని చేసే ఈ ఫోన్ 6.78-అంగుళాల ఫుల్ హెచ్‌డీ ఎమోఎల్‌ఈడీ స్క్రీన్‌తో పని చేస్తుంది. ఈ ఫోన్ 8 జీబీ ం 256 జీబీ వేరియంట్‌ను రూ. 41,999కి కొనుగోలు చేయవచ్చు. అయితే ఐసీఐసీ కార్డ్ హెూల్డర్లు ఈఎంఐ లావాదేవీలపై రూ. 2,000 తగ్గింపును పొందవచ్చు. విజయ్ సేల్స్ కూడా వన్ ప్లస్ ఈఎంఐ, హెచ్‌ఎస్‌బీసీ క్రెడిట్ కార్డ్ ఈఎంఐ లావాదేవీలపై 5 శాతం మరియు 7.5 శాతం తగ్గింపును అందిస్తోంది. ఐఫోన్15 ఫ్లిప్ కార్ట్ మాదిరిగానే విజయ్ సేల్స్ కూడా ఐఫోన్ 15ని తగ్గింపు ధరకు అందిస్తోంది. ఐఫోన్ 15 బేస్ వేరియంట్ 128 జీబీ ర్యామ్‌తో వచ్చే 6.1-అంగుళాల ఓఎల్‌ఈడీ స్క్రీన్‌తో వస్తుంది. 48 ఎంపీ ప్రైమరీ కెమెరాతో వచ్చే ఈ ఫోన్‌ను ఐసీఐసీఐ బ్యాంక్, క్రెడిట్ కార్డ్‌తో కొనుగోలు చేస్తే రూ. 4,000 తగ్గింపు పొందవచ్చు. అలాగే హెచ్‌డీఎఫ్‌సీ, హెచ్‌ఎస్‌బీసీ బ్యాంక్, ఆర్‌బీఎల్ కార్డ్ వినియోగదారులు ఈఎంఐ లావాదేవీలపై 7.5 శాతం తగ్గింపును పొందవచ్చు. అలాగే వన్ కార్డు, యస్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్, ఫెడరల్ కార్డ్ హెూల్డర్‌లు 5 శాతం తగ్గింపును పొందవచ్చు.

# ఎండు కొబ్బరి ముక్క తింటే ఎన్ని లాభాలో తెలుసా..?



## నరాల సమస్యతో బాధపడే వారికి వరంలాంటిది..!

మన దేశంలో ఎండు కొబ్బరిని అందరి ఇళ్లలో వాడుతుంటారు. పూజ నుండి వంట వరకు అన్నింటిలో కొబ్బరిని ఉపయోగిస్తుంటారు. ఎండు కొబ్బరిని అనేక వంటకాల తయారీలో కూడా వాడుతుంటారు. ఇది తినడానికి చాలా రుచిగా కూడా ఉంటాయి. ఎండు కొబ్బరిని ఉపయోగించడం వల్ల ఆహారం రుచి పెరగడమే కాకుండా, దాని వినియోగం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. ఎండుకొబ్బరిలో ప్రొటీన్లు, విటమిన్లు, ఐరన్, కాల్షియం, మాంగనీస్, సెలీనియం, కాపర్, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి మూలకాలు ఉంటాయి. అంతే కాకుండా ఎండు కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు కూడా ఉన్నాయి. అయితే ఎండు కొబ్బరి తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. కాబట్టి ఎండు కొబ్బరి వల్ల కలిగే లాభనష్టాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. రుచి కోసం ఎండు కొబ్బరి తినడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు లభిస్తుండగా, ఏదైనా తీపి లేదా కూరగాయలలో ఎండు కొబ్బరిని కలుపుకుంటే, దాని రుచి మరింత పెరుగుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. అనేక ఇతర వ్యాధులు కూడా నయమవుతాయి. ఇందులో ఉండే గుణాలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా శరీరంలోని కొలెస్ట్రాల్ ను కూడా సులభంగా తగ్గిస్తాయి. కాబట్టి తరచుగా అనారోగ్య సమస్యలతో బాధపడేవారు తప్పకుండా ఎండుకొబ్బరిని ఆహారంలో తీసుకోవాలి. ఎండు కొబ్బరి తినడం వల్ల మన మెదడుకు పదును పెట్టడంతోపాటు జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అదే సమయంలో మన హృదయాన్ని బలపరుస్తుంది. కొబ్బరిని పొడి లేదా తడి రూపంలో తినడం వల్ల మన జుట్టుకు చాలా మేలు జరుగుతుంది. ఎండు కొబ్బరిని తినడం వల్ల మన జుట్టు రాలడం ఆగిపోతుంది. క్రమంగా కొత్త జుట్టు పెరిగేలా చేస్తుంది. పైగా మీ కేశాలు నల్లటి రంగులో నిగనిగలాడుతుంది. అంతేకాదు.. ఎముకలకు కూడా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తినడం వల్ల మన ఎముకలకు బలం చేకూరడంతో పాటు వాటిలోని పగుళ్ల శబ్దం కూడా ఆగుతుంది. ఎండు కొబ్బరి తినడం తలనొప్పితో బాధపడేవారికి చాలా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తింటే మన శరీరానికి బలం చేకూరుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. అందువల్ల, మీరు ఎండు కొబ్బరిని తీసుకుంటే, అది శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచుతుంది. దీని వల్ల రక్తం లేకపోవడం పోతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. అందువల్ల, మీరు ఎండు కొబ్బరిని తీసుకుంటే, అది మీ రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీని వల్ల మీరు ఎలాంటి వైరల్ ఇన్ఫెక్షన్‌ను చాలా వరకు నివారించవచ్చు. ఎండిన కొబ్బరిని తీసుకోవడం గుండెకు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎండు కొబ్బరిని రోజూ తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే, ఎండు కొబ్బరి శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఎండు కొబ్బరిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల బరువు పెరుగుతారు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు కొబ్బరిని ఎక్కువ మోతాదులో తినకూడదు. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో చాలా పోషకాలు ఉంటాయి. అందువల్ల, మీరు దీనిని తీసుకుంటే, ఇది రొమ్ము క్యాన్సర్ మరియు ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలు ఏర్పడకుండా నిరోధించవచ్చు. ఎండు కొబ్బరిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు వస్తాయి. మీరు దానిని ఎక్కువగా తీసుకుంటే, వాంతులు, కడుపు నొప్పికి కారణం కావచ్చు. ఎండిన కొబ్బరిని అధికంగా తీసుకోవడం మధుమేహ రోగులకు మంచికాదంటున్నారు. ఎందుకంటే కొబ్బరిలో చాలా చక్కెర ఉంటుంది. కాబట్టి దీన్ని తీసుకోవడం వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతాయి.



## ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారాన్ని ఎన్ని గంటల తర్వాత తినకూడదు?



బిజీగా ఉన్న నగర జీవితంలో ఆకలితో ఉన్నప్పుడు తాజా ఆహారాన్ని తయారు చేయడం సాధ్యం కాదు. అయితే ఆహారం త్వరగా చెడిపోకుండా ఉండేందుకు, ఎక్కువ సేపు పాడైపోకుండా ఉండేందుకు ఆహారాన్ని తయారు చేసి ఫ్రిజ్‌లో పెట్టే వారు చాలా మందే ఉన్నారు. సమయాన్ని ఆదా చేయడానికి రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేస్తారు. రిఫ్రిజిరేటర్‌లో మిగిలిపోయిన వాటిని నిల్వ చేయడం ఉద్దేశ్యం ఆహారం వృధా కాకుండా నిరోధించడం లేదా సమయాన్ని ఆదా చేయడం. ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారం పాడైపోకుండా కాపాడుతుంది. గడ్డకట్టడం ఉద్దేశ్యం ఏమిటంటే, కూరగాయలు, పండ్లు పాడవకుండా నిరోధించడం ద్వారా ఎక్కువ కాలం తాజాగా ఉంచడం. కానీ అన్ని ఆహారాలు ఎక్కువ కాలం ఉండవు. అందుకే రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన ఆహారం, పండ్లు, కూరగాయలు ఎంత సమయం తర్వాత తినకూడదో తెలుసుకుందాం. రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన వండిన అన్నం 1 రోజులోపు తినాలి. మీరు వండిన ఆహారాన్ని రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే అది తక్కువ సమయంలో దాని పోషక విలువలను కోల్పోతుంది. అయితే ఆయుర్వేదం ప్రకారం, అన్ని వండిన ఆహారం కేవలం 6 గంటల పాటు పోషకాహారాన్ని అందిస్తుంది. ఆ తర్వాత దానిలోని పోషకాలు కోల్పోతాయి. మీరు గోధుమ రోటీని రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే, అది రోటీని తయారు చేసిన 12 నుండి 14 గంటలలోపు తినాలి. అలా చేయకపోతే, అందులో ఉన్న పోషకాలు పోతాయి. ఎక్కువసేపు ఫ్రిజ్‌లో ఉంచిన బ్రెడ్‌ను తిన్నట్లయితే మీకు కడుపు నొప్పిని కూడా వస్తుంది మీరు మీ భోజనంలో మిగిలిపోయిన పప్పును చెడిపోకుండా ఉండటానికి మీరు ఫ్రిజ్‌లో ఉంచినట్లయితే, దానిని 2 రోజులలోపు తినండి. రిఫ్రిజిరేటర్‌లో నిల్వ ఉంచిన పప్పును 2 రోజుల తర్వాత తింటే, కడుపులో గ్యాస్ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. చాలా సార్లు మనం ఫ్రిజ్‌లో ఒక వారం పాటు పండ్లు, కూరగాయలను నిల్వ చేస్తాము. అయితే ఎక్కువ కాలం పాటు ఫ్రిజ్‌లో ఉంచిన కూరగాయలు, పండ్లు వాటి పోషక విలువలను కోల్పోతాయి. వాటిని తినడం వల్ల మీకు మంచి కంటే హాని ఎక్కువ. కూరగాయలు, పండ్లు కోయకుండా 3 నుండి 4 రోజులు ఉంచవచ్చు. అంతకంటే ఎక్కువ రోజులు ఉంచకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మీరు తరిగిన పండ్లను శీతలీకరించినట్లయితే, అది 6 గంటలలోపు తినాలి. లేకుంటే అది మీ అనారోగ్యానికి కారణమవుతుంది. బియ్యం, పప్పు, రోటీ లేదా రోటీ పిండి వంటి ఏదైనా రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన తర్వాత అన్ని వస్తువులను పూర్తిగా పాత్రతో కప్పి, వండిన ఆహారాన్ని 24 గంటల్లోపు తినాలి.

## ఈ గింజాలు ఆరోగ్యానికి వరం కంటే ఎక్కువ..!
## రోజూ తింటే రోగాలు మాయం..
## మెరిసే, అందమైన చర్మం మీ సొంతం..!!



జాక్‌ఫ్రూట్ లాగానే జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. జాక్‌ఫ్రూట్ గింజల్లో ఐరన్, కాల్షియం, కాపర్, పొటాషియం వంటి అంశాలు ఉంటాయి. ఇవి అనేక వ్యాధులను నయం చేయడంలో సహాయపడతాయి. జాక్‌ఫ్రూట్ గింజలలో రిబోఫ్లావిన్, థయామిన్ కూడా ఉన్నాయి. ఇవి కళ్ళు, చర్మం, జుట్టుకు మేలు చేస్తాయి. అనేక పోషకాలు పుష్కలంగా ఉన్న పనస గింజలు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడతాయి. రక్తహీనతను అధిగమించడంలో జాక్‌ఫ్రూట్ గింజలు కూడా ప్రయోజనకరంగా పరిగణించబడతాయి. కావున, జాక్‌ఫ్రూట్ విత్తనాలను ఖచ్చితంగా తినండి. రక్తహీనతను అధిగమించడానికి జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజలు ఇనుముకు మంచి మూలం. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం వల్ల శరీరంలో ఐరన్ పరిమాణం పెరుగుతుంది. ఇది రక్తహీనతను దూరం చేస్తుంది. జాక్‌ఫ్రూట్ గింజల్లో మంచి మొత్తంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం కళ్ళకు చాలా ప్రయోజనకరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజల్లో విటమిన్ ఎ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అందువల్ల, కంటి చూపును మెరుగుపరచడానికి, మీరు తప్పనిసరిగా జాక్‌ఫ్రూట్ గింజలను తినాలి. రోగ నిరోధక శక్తిని పెంచడంలో జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ సీడ్స్‌లో యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసే విటమిన్ సి గుణాలు ఉంటాయి. దీని కారణంగా రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. బూస్ట్ జాక్‌ఫ్రూట్ గింజల్లో కార్బోహైడ్రేట్లు మరియు విటమిన్ బి కాంప్లెక్స్ ఉంటాయి. ఇవి మీ ఆహారాన్ని శక్తిగా మార్చడంలో మరియు ఆరోగ్యకరమైన జీవక్రియను పెంచడంలో సహాయపడతాయి. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం జీర్ణవ్యవస్థకు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం ద్వారా మలబద్ధకం, కడుపు సంబంధిత సమస్యలు నయమవుతాయి.

## మధుమేహుల ఆరోగ్యంపై సబ్జా గింజల మ్యాజిక్..లాభాలు మామూలుగా లేవుగా!!

జీవనశైలి సరిగ్గా లేకపోతే, శరీరంలో అనేక వ్యాధులు రావడం ప్రారంభమవుతాయి. అలసట, అనారోగ్యం ఒక వ్యక్తిని ఒత్తిడికి గురి చేస్తుంది. చెడు ఆహారపు అలవాట్లు, అస్తవ్యస్థమైన జీవనశైలి కారణంగా అనేక రోగాలు ప్రజలను వెంటాడుతున్నాయి. ప్రస్తుతం చాలా మంది ప్రజలు మధుమేహం, మలబద్ధకం వంటి ఆరోగ్య సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మధుమేహం రావడం సర్వసాధారణం. నీరు, ఫైబర్ లేకపోవడం వల్ల మలబద్ధకం సమస్య ఏర్పడుతుంది. ఇటువంటి సమస్యలను తగ్గించడానికి లేదా ఉపశమనం పొందడానికి ఇంటి నివారణలు చక్కటి ఫలితాలను ఇస్తాయి. ఆయుర్వేదంలో చాలా ప్రయోజనకరంగా భావించే సబ్జా గింజలతో మధుమేహం, మలబద్ధకాన్ని ఎలా నివారించవచ్చో తెలుసుకుందాం.. మధుమేహం నయం కాదు. అయితే, కొన్ని ఇంటి చిట్కాలు, ఆయుర్వేద ఔషధాలు తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. సబ్జా విత్తనాల్లో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉన్నాయి. మీరు తరచుగా మలబద్ధకంతో బాధపడుతుంటే, ప్రతిరోజూ సబ్జా గింజలను తినండి. ఇందులో పీచు పుష్కలంగా ఉండి మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. మధుమేహంతో బాధపడేవారు సబ్జా గింజలను తీసుకోవచ్చు. వీటిని మీరు తాగే నీళ్లలో నానబెట్టుకుని తాగటం ఉత్తమం. ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగటం వల్ల ఫలితం ఉంటుంది. శరీరంలోని బ్లడ్ షుగర్ లెవెల్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో సహాయపడుతుంది. తక్కువ నీరు త్రాగడం, సరైన జీవనశైలి కారణంగా యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వస్తుంది. సబ్జా గింజలు వీలైనంత ఎక్కువ నీరు త్రాగడమే కాకుండా మూత్రనాళ ఇన్ఫెక్షన్లను కూడా నయం చేస్తాయి.

## కొవ్వే కదా అని లైట్ తీసుకోకండి.. తేడా కొడితే మీ పని అంతేనట.. బీకేర్‌ఫుల్..



కొలెస్ట్రాల్ సమస్య ఇప్పుడు ప్రతీ ఇంట్లో కూడా పట్టిపీడిస్తోంది. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఈ సమస్యకు ప్రధాన కారణం.. బయటి ఆహారం ఎంత ఎక్కువగా తీసుకుంటే అంత చెడ్డ కొలెస్ట్రాల్ ఉంటుంది. ప్రతీరోజూ వ్యాయామం చేయకపోతే ప్రమాదం ఎక్కువ అవుతుంది. అయితే, మీ జీవక్రియ బాగా ఉంటే, కొలెస్ట్రాల్ స్థాయిల గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కానీ చెడు కొలెస్ట్రాల్ లెవెల్స్ ఒక్కసారిగా పెరిగితే ప్రమాదం కొనితెచ్చున్నట్లే.. చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, అది రక్తనాళాల్లో పేరుకుపోతుంది. దీని వల్ల రక్తనాళాలు ఇరుకుగా మారి రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది రక్తపోటు, గుండె జబ్బులు ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక కొలెస్ట్రాల్ గుండె జబ్బుల ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్ అధిక స్థాయిలు ఏ సమయంలోనైనా గుండె సమస్యలకు దారితీస్తుంది. కానీ చాలా తక్కువ మందికి అధిక కొలెస్ట్రాల్, దాని ప్రభావాల గురించి తెలుసు.. అందుకే గుండెపోటు, పక్షవాతం లాంటి ప్రమాదకర వ్యాధులకు దూరంగా ఉండాలంటే.. కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించుకోవాలి. అధిక కొలెస్ట్రాల్ లక్షణాలు: కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, హృదయ స్పందన రేటు పెరుగుతుంది. కొంచెం గట్టిగా నడిచినా, మెట్లు ఎక్కినా ఊపిరి పీల్చుకునేందుకు ఆయాసంతో ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇలాంటి సమయంలో చాలా మందికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. కళ్ల కింద ఉబ్బడం కొలెస్ట్రాల్ లక్షణం. కొన్నిసార్లు పసుపు రంగు మచ్చల్లాంటివి కళ్ళపై కనిపిస్తాయి. ఇది హై కొలెస్ట్రాల్ లక్షణం కూడా కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే శరీరంలో రక్త ప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఒక్కసారిగా నరాలు మొద్దుబారిపోతాయి. ఆ సమయంలో కాళ్లకు చలనం కూడా అనిపించదు.. ఛాతీ నొప్పి, ఛాతీలో ఒత్తిడి, అసౌకర్యం కొలెస్ట్రాల్ పెరిగిన లక్షణాలు. ధమనులలో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల అడ్డంకులు ఏర్పడతాయి. దీనివల్ల గుండె జబ్బులు పెరుగుతాయి. కొలెస్ట్రాల్ వల్ల కూడా అధిక రక్తపోటు రావచ్చు. అధిక రక్త కొలెస్ట్రాల్ స్థాయిలు ధమనులపై ఒత్తిడిని కలిగిస్తాయి. దీని కారణంగా, రక్త ప్రసరణ చెదిరిపోతుంది.. రక్తపోటు పెరుగుతుంది. కొలెస్ట్రాల్ వల్ల దృష్టి మసకబారుతుంది. కళ్లు దెబ్బతింటాయి. అందుకే.. ఇలాంటి పరిస్థితిని తెచ్చుకోవద్దంటున్నారు ఆరోగ్య నిపుణులు.. కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకునే మార్గాలు.. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి తినడం, మద్యం త్రాగటం నియంత్రించాలి. వీధి ఆహారాన్ని తరచుగా తినవద్దు. నూనె, కొవ్వు రహిత ఆహారానికి దూరంగా ఉండాలి. కూరగాయలు, ధాన్యాలు, గింజలు, పండ్లు, చేపలు మొదలైన వాటిని ఎక్కువగా తినండి. తినడం, త్రాగడంతో పాటు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. తగినంత నిద్ర పొందండి, ఒత్తిడిని తగ్గించుకోండి. ప్రతి 3 నెలలకు రక్త పరీక్ష చేయడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను తనిఖీ చేయండి. ఇవన్నీ కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతాయి..

## ఇంత చిన్న వెల్లుల్లి ఏం చేస్తుందనుకుంటే పొరపాటే..! ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇలా తింటే..
## ఎన్నో రోగాలకు దివ్యౌషధం..!!

అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగించే ఆహార పదార్థాలలో వెల్లుల్లి ఒకటి. వెల్లుల్లిలో విటమిన్లు సి, కె, ఫోలేట్, మాంగనీస్, సెలీనియం, ఫైబర్, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, కాపర్, పొటాషియం వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసాన్ని ఉదయాన్నే పరగడుపున తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగితే ఎన్నో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చునని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. జీర్ణ సమస్యలు రాకుండా ఉండాలంటే వెల్లుల్లిని ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వెల్లుల్లి రసం తాగడం వల్ల పొట్టలోని ఇన్ఫెక్షన్లు, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు రాకుండా కాపాడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ కూడా అదుపులో ఉంటుంది. వెల్లుల్లిలోని అల్లిసిన్ దీనికి సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ తో బాధపడేవారు ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ సమయంలో వెల్లుల్లి రసం తాగాలి. ఇది చెడు కొలెస్ట్రాల్‌తో పోరాడి టాక్సిన్స్ ను బయటకు పంపిస్తుంది. వెల్లుల్లి రసం తాగడం వల్ల గుండె ఆరోగ్యానికి మంచిది. రోజూ వెల్లుల్లి రసం తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె సంబంధిత వ్యాధులు దూరం అవుతాయి. ఇవి రక్తపోటును తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. వెల్లుల్లి శ్వాసకోశసమస్యలనుండికూడాఉపశమనంకలిగిస్తుంది.వెల్లుల్లిలోఉండే యాంటీబ్యాక్టీరియల్ భాగాలు దీనికి సహాయపడతాయి. ఉదయాన్నే వెల్లుల్లి రసాన్ని తాగడం వల్ల ఇన్ఫెక్షన్లు, వ్యాధులు దూరం అవుతాయి. ఇమ్యూనిటీ పెరుగుతుంది. వెల్లుల్లి కాలేయ ఆరోగ్యానికి కూడా మంచిది. కాలేయం, మూత్రపిండాలు, రక్తప్రవాహానికి అద్భుతమై డిటాక్స్ ఫైయర్ గా పనిచేస్తుంది. మెదడు పనితీరును రక్షిస్తుంది. జ్ఞాపకశక్తి, దృష్టి మెరుగుపరుస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లిని తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్‌ల రిస్క్ తగ్గుతుంది. బరువు తగ్గడానికి వెల్లుల్లి రసాన్ని కూడా ఆహారంలో చేర్చుకోవచ్చు. శరీరంలోని అనవసరమైన క్యాలరీలను కరిగించడంలో ఇవి మేలు చేస్తాయి. వెల్లుల్లి రసం బరువును తగ్గించడంలో సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల మెదడు ఆరోగ్యానికి కూడా మంచిది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. చర్మ ఆరోగ్యానికి కూడా వెల్లుల్లి తోడ్పడుతుంది. మొటిమలను, మంటను తగ్గిస్తుంది.



# ఆలోచించాకే రిటైర్మెంట్‌పై నిర్ణయం

### టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ



టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ రీసెంట్?గా టెస్టు ఫార్మాట్?కు రిటైర్మెంచ్ ప్రకటించి ఫ్యాన్స్?కు షాకిచ్చాడు. సుదీర్ఘ ఫార్మాట్? నుంచి తప్పుకుంటున్నట్లు బుధవారం సింపుల్?గా ఇన్?స్టాగ్రామ్?లో ప్రకటించాడు. ఈ నేపథ్యంలో రోహిత్ తాజాగా ఓ యూట్యూబ్ పాడ్?కాస్ట్?లో పాల్గొన్నాడు. ఇందులో టెస్టు కెరీర్, ఫ్యూచర్ ప్లాన్స్ గురించి రోహిత్ పలు ఇంట్రెస్టింగ్ విషయాలు షేర్ చేసుకున్నాడు. టెస్టు ఫార్మాట్ అద్భుతమైన ఆట అని రోహిత్ అన్నాడు. రెడ్ బాల్ క్రికెట్? ఆడడం తనకు ఫుల్ మజానిస్తుందని పేర్కొన్నాడు. 'టెస్టు క్రికెట్ అనేది ఛాలెంజింగ్ గేమ్. అదే అసలైన క్రికెట్. టెస్టు మ్యాచ్ గెలిచినప్పుడు వచ్చే కిక్కే వేరు. ఫుల్ మజా వస్తుంది. నా కెరీర్?లో 60-65 టెస్టులు ఆడి ఉంటా. అందులో ఎన్ని మ్యాచ్?ల్లో గెలిచానో అన్నింటినీ బాగా సెలబ్రేట్ చేసుకున్నాం' అని రోహిత్ అన్నాడు. ఈ పాడ్?కాస్ట్?లో 2023 వన్డే వరల్డ్?కప్ హార్ట్?బ్రేక్ గురించి చెప్పాడు. ప్రపంచకప్ ఫైనల్ ఓటమి తర్వాత దాదాపు 15 రోజులు ఒంటరిగా గడిపానని అన్నాడు. 'అసలు ఆ ఫైనల్ ఎలా ఓడిపోయామో అర్థం కాలేదు. నిరాశకు గురయ్యా. దీంతో విదేశాలకు వెళ్లిపోయా. 10-15 రోజులు ఎవ్వరినీ కలువలేదు. ఓటమిని తట్టుకోవడం అంత ఈజీ కాదు. ఆ వరల్డ్?కప్? కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నాం. కానీ, అది మన చేతుల్లోంచి జారిపోయింది' అని వరల్డ్? కప్ ఓటమి గురించి చెప్పాడు. ఇదే పాడ్?కాస్ట్?లో ఫ్యూచర్ ప్లాన్? గురించి అడగ్గా హిట్?మ్యాన్ రిప్లై ఇచ్చాడు. 2023లో మిస్? అయిన టార్గెట్, 2027లో ఛేదించాలనుకుంటున్నావా? అని హోస్ట్ అడగ్గానే, రోహిత్ 'కచ్చితంగా' అంటూ జవాబిచ్చాడు. '2027 వన్డే వరల్డ్?కప్?లో ఆడాలని నా మనసులో ఉంది. 2023లో మిస్సైన ట్రోఫీ 2027లో సాధిస్తే నిజంగా బాగుంటుంది' అని రోహిత్ తన మనసులోని మాట బయటపెట్టాడు. రోహిత్ రిటైర్మెంట్?పై చిన్ననాటి కోచ్ దినేశ్ లాడ్ స్పందించాడు. 'టెస్టులకు రిటైర్మెంట్ ఇవ్వాలనేది ఇప్పటికిప్పుడు తీసుకున్న నిర్ణయం కాదు. ఫామ్ కోల్పోవడంతో గుడ్ బై చెప్పాడనే రూమర్లు కరెక్ట్ కాదు. తొందరపడి తప్పుకోలేదు. కుర్రాళ్లకు ఛాన్స్ ఇవ్వాలని టీ20ల నుంచి వైదొలిగినట్లే, టెస్టుల నుంచి తప్పుకున్నాడు. వరల్డ్? టెస్టు ఛాంపియన్ గెలవాలని భావించాడు. కానీ, భారత్ ఫైనల్‌కు వెళ్లలేదు. ఇప్పుడు రోహిత్ టార్గెట్ వన్డే ప్రపంచకప్ 2027పైనే ఉంటుంది. అది గెలిచాక క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇవ్వాలని నేనూ కోరుకుంటున్నా' అని దినేశ్ వెల్లడించారు.

## సడెన్‌గా రిటైర్మెంట్ ఎందుకు-రోహిత్ మనసులో ఏముంది?

క్రికెట్ అభిమానులు ఓవైపు ఐపీఎల్? ఎంజాయ్ చేస్తుండగా, మరోవైపు స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించి షాక్?కు గురిచేశాడు. సుదీర్ఘ ఫార్మాట్? నుంచి తప్పుకుంటున్నట్లు సింపుల్?గా ఇన్?స్టాగ్రామ్?లో ప్రకటించాడు. అయితే రోహిత్ శర్మ లాంటి స్టార్ ప్లేయర్ అభిమానుల మధ్య వీడ్కోలు తీసుకుంటే బాగుండేదని పలువురు అభిప్రాయడుతున్నారు. హఠాత్తుగా ఇంత పెద్ద నిర్ణయం ఎందుకు తీసుకున్నాడోనని ఫ్యాన్స్? కూడా షాక్?లో ఉండిపోయారు. గతేడాది ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్? ఆఖరి మ్యాచ్?లో రోహిత్ స్వయంగా జట్టులోంచి తప్పుకున్నాడు. దీంతో అప్పుడే తన రిటైర్మెంట్?పై ప్రచారం జరిగింది. రోహిత్ టెస్టు కెరీర్ ముగిసిందని కథనాలు వచ్చాయి. అయితే ఈ ప్రచారాన్ని రోహిత్ ఖండించాడు. తనలో ఇంకా క్రికెట్ ఉందని, మరికొన్ని రోజులు ఆడాలని అనుకుంటున్నానని స్పష్టం చేశాడు. ల్యాప్‌ట్యాప్‌లు, పేపర్, పెన్నులను ముందు పెట్టుకొనేవారు తన రిటైర్మెంట్ నిర్ణయించలేరని ఘాటుగా చెప్పాడు.రోహిత్ ఇటీవల ఓ స్పోర్ట్స్ పాడ్?కాస్ట్?తో మాట్లాడాడు. ఈ క్రమంలోనే టెస్టుల్లో తన ప్రదర్శనపై స్పందించాడు. జూన్?లో జరగనున్న ఇంగ్లాండ్ పర్యటనలో అత్యుత్తమంగా ఆడేందుకు ప్రయత్నిస్తానని చెప్పాడు. అలాగే బీసీసీఐ రీసెంట్?గా రిలీజ్ చేసిన సెంట్రల్ కాంట్రాక్ట్?లోనూ రోహిత్?కు %ూ%ం కేటగిరీలో ఉంచారు. దీంతో ఇంగ్లాండ్ పర్యటనలో రోహిత్ శర్మనే కెప్టెన్?గా ఉంటాడని అభిమానులు దీమాతో ఉన్నారు. అంతలోనే హిట్?మ్యాన్ రిటైర్మెంట్ ప్రకటించి షాక్?కు గురిచేశారడు.అయితే రెండేళ్లుగా టెస్టుల్లో రోహిత్ ప్రదర్శన ఆకట్టుకునే స్థాయిలో లేదు. గతేడాది సొంతగడ్డపై న్యూజిలాండ్?తో వైట్?వాష్, ఆ తర్వాత ఆస్ట్రేయాతో సిరీస్ ఓటమి రోహిత్?ను మరింత కుంగదీశాయి. దీంతో 2025 డబ్ల్యూటీసీలో భారత్ ఫైనల్?కు చేరలేకపోయింది. ఇక రోహిత్ వయసు (38), ఫామ్?ను దృష్టిలో ఉంచుకొని 2025-27 డబ్ల్యూటీసీ కొత్త టోర్నీని నూతన కెప్టెన్?లో ఆరంభించాలని బీసీసీఐ భావించింది. ఈ విషయాన్నే రోహిత్?కు కూడా చెప్పిందట. ఇంగ్లాండ్ టెస్టు సిరీస్?లో తనను కెప్టెన్సీ నుంచి తప్పించనున్నట్లు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. దీంతో కెప్టెన్ కానప్పుడు ప్లేయర్?గా ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లడం ఎందుకని రోహిత్ భావించినట్లు తెలుస్తోంది. అందుకే గౌరవప్రదంగా తప్పుకోవడమే మేలని రోహిత్ టెస్టులకు గుడ్? బై చెప్పి ఉండవచ్చు!

## వరుణ్ చక్రవర్తిపై బీసీసీఐ కన్నెర్ర

### మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా

చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన కీలక మ్యాచ్ లో ఓడిన బాధలో ఉన్న కోల్ కతా నైట్ రైడర్స్ కు షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిపై బీసీసీఐ కన్నెర్ర చేసింది. అభ్యంతరకరంగా సిగ్నల్ చేసినందుకుగాను అతడిపై కొరడా ఝుళిపించింది. బుధవారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కోల్ కతా నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 179 పరుగులు చేసింది. అజింక్య రహానే కెప్టెన్ ఇన్నింగ్స్ (33 బంతుల్లో 48, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) తో సత్తా చాటాడు. బౌలర్లలో నూర్ అహ్మద్ నాలుగు వికెట్లు తీశాడు. ఛేజింగ్ లో చెన్నై 19.4 ఓవర్లలో 8 వికెట్లకు 183 పరుగులు చేసింది. డెవాల్డ్ బ్రెవిస్ విధ్వంసకర ఫిఫ్టీ (25 బంతుల్లో 52, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. వైభవ్ అరోరా కు మూడు వికెట్లు దక్కాయి. అయితే ఈమ్యాచ్ లో బ్రెవిస్ ను ఔట్ చేసిన తరవాత ఇక ఇక్కడి నుంచి వెళ్లిపో అన్నట్లుగా వరుణ్ చేతితో సంజ్ఞ చేశాడు. తాజాగా దీనిపై ఐపీఎల్ యాజమాన్యం కన్నెర్ర చేసింది. ఐపీఎల్ ప్లేయర్ల ప్రవర్తన నియామవళిని ఉల్లంఘించినందుకుగాను అతనికి మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధిస్తున్నట్లు తెలిపింది. అతను పాల్పడిన నేరం ఆర్టికల్ లోని 2.5లోని లెవల్ 1 కిందకి వస్తుందని మ్యాచ్ రిఫరీ నిర్ణయించి, జరిమానా విధించి, ఒక డీ మెరిట్ పాయింట్ కూడా కేటాయించినట్లు పేర్కొంది. రిఫరీ నిర్ణయమే ఫైనల్ అని దీనిపై ఇక వాదోపవాదాలకు అవకాశం లేదని తెలిపింది. మరోవైపు గతేడాది చాంపియన్ గా నిలిచి, ఈ ఏడాది డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగిన కేకేఆర్ ప్లే ఆఫ్ రేస్ ఎలిమినేషన్ ముంగిట నిలిచింది. ఇప్పటివరకు 12 మ్యాచ్ లు ఆడిన ఆ జట్టు ఐదు విజయాలు, ఒక రద్దుతో కలిపి 11 పాయింట్లతో ఉంది. లీగ్ లో ఇంకా రెండు మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. కేకేఆర్ ఆడాల్సిన మ్యాచ్ ల విషయానికొస్తే ఈనెల 10న హైదరాబాద్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ తో అలాగే ఈనెల 17న రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో బెంగళూరులో మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. ఈ రెండు మ్యాచ్ లు గెలవడంతోపాటు మిగతా జట్ల ఫలితాలు కూడా కేకేఆర్ కు అనుకూలంగా రావాల్సి ఉంది. ఏదేమైనా మూడుసార్లు చాంపియన్ గా నిలిచిన కేకేఆర్ ఈసారి మాత్రం ప్లే ఆఫ్స్ కు చేరుకోవడం చాలా కష్టంగా మారింది. ఇక ఈ సీజన్ లో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్తాన్ రాయల్స్, సన్ రైజర్స్ ఆల్రెడీ ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే. ఈ ఆదివారం వరకు ప్లే ఆఫ్ విషయంలో మరింత క్లారిటి వచ్చే అవకాశముంది. ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్ టాప్ ప్లేస్ లో నిలిచింది.

## అర్జున్‌కు తొలి ఓటమి

చెన్నై : చెన్నై చెస్ గ్రాండ్‌మాస్టర్స్ టైటిల్ రేసులో ఉన్న తెలంగాణ తేజం అర్జున్ ఇరిగేసికి ఈ టోర్నీ నాలుగో రౌండ్‌లో షాక్ తగిలింది. వరుస విజయాలతో రెండో స్థానంలో ఉన్న అర్జున్‌కు నాలుగో రౌండ్‌లో భారత్‌కే చెందిన నిహాల్ సారిన్ చేతిలో ఓటమి ఎదురైంది. ఆదివారం ఇక్కడ జరిగిన నాలుగో రౌండ్‌లో తెల్లపావులతో ఆడిన నిహాల్.. 70 ఎత్తుల్లో అర్జున్‌పై విజయం సాధించాడు. గత రెండు మ్యాచ్‌లలో అపజయం పాలైన నిహాల్‌కు ఈ టోర్నీలో ఇదే తొలి విజయం. ఇదిలాఉండగా జర్మనీకి చెందిన విన్సెంట్ కెమర్.. నాలుగో గేమ్‌ను డ్రా చేసుకుని 3.5 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. 2.5 పాయింట్లతో అర్జున్ రెండో స్థానంలో ఉన్నాడు.






## నా కెరీర్ చివరి స్టేజీలో ఉంది

### వెంటనే రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచన లేదు

### చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ

తన కెరీర్ చివరి స్టేజీలో ఉందని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ అంగీకరించాడు. అయితే వెంటనే రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచన తనకు లేదని, సమయం వచ్చినప్పుడు దీనిపై నిర్ణయం తీసుకుంటానని చెప్పాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో బుధవారం కోల్‌కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్‌లో 2 వికెట్ల తేడాతో సీఎస్కే విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం ధోనీ మాట్లాడుతూ తన కెరీర్ చివరి దశలో ఉందని, రిటైర్మెంట్ సమయం దగ్గర పడిందని హింట్ ఇచ్చాడు. ప్రేక్షకులకు ధోని కృతజ్ఞతలు తెలిపాడు.గత నాలుగేళ్ల నుంచి ఐపీఎల్ ప్రారంభం, ముగింపు సమయాలలో చర్చకు వచ్చే అంశం ఎంఎస్ ధోని రిటైర్మెంట్. బుధవారం కేకేఆర్‌పై మ్యాచ్ తర్వాత ధోనీ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ' ఎల్లప్పుడూ అభిమానుల నుంచి ప్రేమ పొందుతున్నాను. వారు నన్ను ఎంతగానో ఆదరిస్తున్నారు. అయితే నా వయసు 42 ఏళ్లు అని మర్చిపోకండి. ఇప్పటికే సుదీర్ఘకాలం క్రికెట్ ఆడేశాను. చాలా మందికి నా చివరి మ్యాచ్ ఎప్పుడు అనేది తెలియదు (నవ్వుతూ..). కనుక అభిమానులు వచ్చి నా ఆట చూడాలనుకుంటున్నారని' అన్నాడు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. నేను కెరీర్ చివరి దశలో ఉన్నానన్న విషయాన్ని అంగీకరించక తప్పదు. ఈ వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు. ఈ ఐపీఎల్ ముగిసిన తర్వాత 6 నుంచి 8 నెలలు కష్టపడి వర్కౌట్ చేస్తాను. నా శరీరం ఒత్తిడిని తట్టుకోగలదా, ఆడేందుకు సహకరిస్తుందా లేదా అని చూడాలి. అకానీ రిటైర్మెంట్‌పై ఇప్పుడే ఎలాంటి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం లేదు. అభిమానులు నాపై చూపే ప్రేమ, చూపించే ఆధరణ ఎన్నటికీ మరిచిపోలేదు" అని ధోనీ వ్యాఖ్యానించారు. మొదట బ్యాటింగ్ చేసిన కేకేఆర్ 6 వికెట్లకు 179 పరుగులు చేసింది. ఓ దశలో రెండు వందల మార్క్ దాటుతుందనిపించినా.. సీఎస్కే బౌలర్లు చివర్లో కట్టడి చేయడంతో కేకేఆర్ బ్యాటర్లు స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయలేకపోయారు. కేకేఆర్ కెప్టెన్ కెప్టెన్ అజింక్య రహానే (48) మరోసారి రాణించాడు. ఆల్ రౌండర్ ఆండ్రే రస్సెల్ (38) పరవాలేదనిపించాడు. మనీష్ పాండే ( 36 నాటౌట్) నెమ్మదిగా ఆడాడు. ఛేజింగ్ లో సీఎస్కే బ్యాటర్ల తడబాటుకు లోనయ్యారు. ఓపెనర్లు ఖాతా తెరవకుండానే డకౌట్ అయ్యారు. ఓ దశలో చెన్నై సూపర్ సూపర్ కింగ్స్ 60 పరుగులకే 5 వికెట్లు కోల్పోవడంతో ఓటమి ఖాయమని అంతా అనుకున్నారు. డెవాల్డ్ బ్రేవిస్ (52 పరుగులు, 25 బంతులు, నాలుగు సిక్సర్లు, నాలుగు ఫోర్లు) అర్ధశతకంతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. పవర్ హిట్టర్ శివమ్ దూబే (45 పరుగులు, 40 బంతులు, మూడు సిక్సర్లు, రెండు ఫోర్లు) 6వ వికెట్‌కు 67 పరుగుల భాగస్వామ్యం మ్యాచ్ ను సీఎస్కే వైపు తిప్పింది. మరో రెండు బంతులు మిగిలుండగానే 19.4 ఓవర్లలో 8 వికెట్లకు సీఎస్కే 183 పరుగులు చేసి కేకేఆర్ మీద ఉత్కంఠ పోరులో విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం ధోనీ మాట్లాడుతూ.. కెరీర్ చివరి దశలో ఉంది, అయితే నా వయసు 42 ఏళ్లు అని అంతా గుర్తుంచుకోవాలి. ఇప్పుడే రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచన లేదు. వచ్చే సీజన్ వరకు బాడీ సహకరిస్తే బరిలోకి దిగుతానని రిటైర్మెంట్ ఊహాగానాలకు మరోసారి చెక్ పెట్టాడు.

### టోర్నమెంట్ నుంచి నిష్క్రమించిన నితీష్ రాణా

రాజస్థాన్ రాయల్స్‌కు ఐపీఎల్ 2025 చాలా దారుణంగా ఉంది. ఆ జట్టు ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఇప్పుడు రాజస్థాన్‌కు మరో బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ప్లేయర్ నితీష్ రాణా టోర్నమెంట్ నుంచి నిష్క్రమించాడు. నిజానికి నితీష్ రాణా గాయం కారణంగా టోర్నమెంట్‌కు దూరమయ్యాడు. నితీష్ రాణా స్థానంలో దక్షిణాఫ్రికాకు చెందిన బలమైన ఆటగాడిని జట్టులో చేర్చారు.రాజస్థాన్ స్టార్ ఆటగాడు నితీష్ రాణా టోర్నమెంట్ నుంచి తప్పుకున్న తర్వాత రాజస్థాన్ రాయల్స్ 19 ఏళ్ల దక్షిణాఫ్రికా ఎడమచేతి వాటం ఆటగాడు లువాన్-డ్రే ప్రిటోరియస్‌ను జట్టులోకి చేర్చుకుంది. రాజస్థాన్ రాయల్స్ జట్టులో ఇప్పటికే ఎడమచేతి వాటం బ్యాటర్ యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ ఉన్నారు. ఇద్దరు లెఫ్టార్మ్ బ్యాటర్లు ఉండగానే.. మరో ఎడమచేతి వాటం బ్యాటర్ ను రాజస్థాన్ రాయల్స్ జట్టులో చేర్చుకుంది.

## దల్జీత్‌సింగ్, బసవరాజుపై సీఐడీకి ఫిర్యాదు

### సీఎం క్యాంప్ ఆఫీస్ చుట్టూ హెచ్‌సీఏ రాజకీయాలు : శ్రీధర్




హైదరాబాద్, ఆగస్టు 10 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఉపాధ్యక్షుడు దల్జీత్‌సింగ్, జాయింట్ సెక్రటరీ బసవరాజుపై హెచ్‌సీఏ మాజీ కోశాధికారి చిట్టి శ్రీధర్ సీఐడీకి ఫిర్యాదు చేశారు. మల్టిపుల్ క్లబ్ ఓనర్‌షిప్ ప్రయోజనాలతో హెచ్‌సీఏ ఎన్నికల్లో దల్జీత్ గెలుపొందారని అంబుడ్స్‌మన్, సీఐడీకి ఫిర్యాదు చేసిన కాపీలో పేర్కొన్నారు. ఈ ఇద్దరూ ఒంటెత్తుపోకడలతో ముందుకెళ్తున్నారని ఆయన ఆరోపించారు. 2022 వరకు కమర్షియల్ టాక్సెస్ క్రికెట్ క్లబ్‌కు ప్రాతినిథ్యం వహించిన బసవరాజు.. ప్రభుత్వ ఉద్యోగ విరమణ అనంతరం దల్జీత్‌సింగ్ కుటుంబానికి చెందిన అమీర్‌పేట్ క్రికెట్ క్లబ్‌కు ఉపాధ్యక్షుడిగా 2023లో బాధ్యతలు చేపట్టారని తెలిపారు. కాగా, ఏండ్లుగా దల్జీత్‌సింగ్ కుటుంబం ఆధ్వర్యంలోనే అమీర్‌పేట్ క్రికెట్ క్లబ్, ఖాల్సా క్రికెట్ క్లబ్‌లు ఉన్నాయని చెప్పారు. గతంలో మల్టిపుల్ క్లబ్ ఓనర్‌షిప్ కల్గిన 57 క్లబ్స్‌పై జస్టిస్ లావు నాగేశ్వరావు వేటు చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదేరూల్ ప్రకారం దల్జీత్ సింగ్ కుటుంబానికి చెందిన క్లబ్స్‌పైనా సస్పెన్షన్ విధించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. దల్జీత్ సింగ్ కుటుంబానికి చెందిన రెండు క్లబ్‌ల నుంచి హెచ్‌సీఏ ఉపాధ్యక్షుడు, సంయుక్త కార్యదర్శి పదవులు అనుభవించారని చెప్పారు. హెచ్‌సీఏ రాజకీయాలు సీఎం క్యాంప్ ఆఫీసు చుట్టూ తిరుగుతున్నాయని ఆయన విమర్శించారు. అక్రమంగా ఎన్నికైన హెచ్‌సీఏ కార్యవర్గాన్ని రద్దు చేసి తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని శ్రీధర్ డిమాండ్ చేశారు.

# విశ్వజి

# లిచీ.. ఆరోగ్యానికి మాలచ్చి: తిన్న కొద్దీ తిన బుద్ధవుతుందండి



లిచీ.. వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఎన్నో ఉన్నాయి. ఇందులో పీచు పుష్కలంగా ఉంటుంది. సక్రియ జీర్ణవ్యవస్థకు ఎంతగానో మేలు చేస్తుంది. ఇది ప్రేగు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఇందులో విటమిన్ సీ అధికంగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెరుగుతుంది. ఈ వర్షాకాలంలో వచ్చే ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. ఉబ్బరం వంటి సమస్యలను తగ్గిస్తాయి. ఫైబర్ ఆరోగ్యకరమైన జీర్ణక్రియకు చాలా అవసరం. ఈ పండులో నీరు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. తక్కువ కేలరీలు, అధిక నీటి శాతం ఉండటం వల్ల బరువు తగ్గడానికి లిచీ తోడ్పడుతుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మం పాలిపోవడాన్ని తగ్గిస్తాయి. అలాగే- అధిక నీటి శాతం.. శరీరాన్ని హైడ్రేట్ ఉంచుతుంది. ఫలితంగా- చర్మం కాంతివంతంగా ఉంటుంది. లిచీలోని విటమిన్ సీ.. మన శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇది చర్మాన్ని దృఢంగా, మృదువుగా, కాంతివంతంగా ఉంచుతుంది. కొల్లాజెన్ చర్మ ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తుంది. లీచీలో ఉండే విటమిన్లు రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. మంటను తగ్గించి, గుండె ఆరోగ్యాన్ని పెంపొందించగలవు. ఇది గుండె ఆరోగ్యానికి ఎంతగానో మంచిది. పొటాషియం సమృద్ధిగా ఉండే లీచీ వంటి పండ్లు శరీరంలోని సోడియం స్థాయిలను సమతుల్యం చేస్తాయి. ఇది రక్తపోటును ఆరోగ్యకరమైన స్థాయిలో ఉంచడానికి సహాయపడుతుంది. లిచీలో కాపర్, ఐరన్ అధికం. ఇవి మన శరీరంలో ఉండే ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి చెందడానికి సహాయపడతాయి. రక్త ప్రసరణను మరింత మెరుగుపరుస్తుంది. అధిక పొటాషియం, తక్కువ సోడియం ఉండటం వల్ల రక్తపోటును అదుపులో ఉంటుంది. హైబీపీ ఉన్న వాళ్లు దీన్ని తీసుకోవడం వల్ల చక్కటి ఫలితాలు ఉంటాయి. ఐరన్, కాపర్, కాల్షియం, ఇతర ఖనిజాలు అధికంగా ఉండటం వల్ల లిచీ.. ఎముకలను ధృడంగా ఉంచగలుగుతుంది. వయస్సు మీద పడుతూ వస్తుండటం వల్ల సహజంగానే ఎముకలు పెళుసుగా మారుతుంటాయి. అలాంటి పరిస్థితిని నివారించడంలో సహాయపడుతుంది లిచీ ఫ్రూట్. ఈ పోషకాలు ఎముకలను దృఢంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి వల్ల కణాలకు కలిగే నష్టాన్ని తగ్గిస్తాయి. ఇది సమగ్ర ఆరోగ్యాన్ని పెంపొందించే అద్భుతమైన ఔషధంగా పని చేస్తుంది. పులుపు, తీపి, వగరు వంటి రుచులు ఉంటాయి లిచీలో. తినడానికి బాగుంటుంది.



## ఈ నూనె వాడితే నవ యవ్వనం, సౌందర్యం డబుల్!

చాలామంది నేటి రోజుల్లో అందం కోసం చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. రకరకాల మాయిశ్చరైజింగ్ ప్రొడక్ట్స్ ఉపయోగిస్తున్నారు. అంతే కాదు చాలా యాంటీ ఏజింగ్ క్రీములను కూడా ఉపయోగిస్తున్నారు. ముఖం మీద ముడతలు రాకుండా, అకాల వృద్ధాప్యం రాకుండా చాలా జాగ్రత్తలే తీసుకుంటున్నారు. అయితే వృద్ధాప్యం త్వరగా రాకుండా నివారించటం కోసం కొన్ని రకాల ఆయిల్స్ వాడుతున్నారు. అటువంటి వాటిలో ఒక బెస్ట్ ఆయిల్ గురించి ఈ రోజు మనం తెలుసుకుందాం. గంధపు నూనెతో చాలా లాభాలు గంధపు నూనె యాంటీ ఏజింగ్ ఆయిల్ గా చాలా బాగా పని చేస్తుంది. గంధపుచెట్టు నుండి గంధపు నూనెను తయారు చేస్తారు. గంధపు చెక్కల నుండి తయారయ్యే ఈ సుగంధ భరితమైన గంధపు నూనె మన చర్మ ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తుంది.. ఈ నూనె అన్ని శారీరక, మానసిక రుగ్మతల యొక్క చికిత్సల కోసం ఆయుర్వేద ఔషధాలలో ఉపయోగిస్తారు. గంధపు నూనెను మానసికంగా మనం రిలాక్స్ అవ్వటానికి ఉపయోగిస్తారు. %సూశ్రీంశీ =ఝుం% సినిమానే అనుకున్నాం..పాటలు కూడా ఇంత దారుణంగా ఉన్నాయ్ ఏంటీ బ్రో..! గంధపు నూనె సహజమైన మాయిశ్చరైజర్ గంధపు నూనె ఒక అద్భుతమైన సహజమైన మాయిశ్చరైజర్ గా పనిచేస్తుంది. గంధపు నూనెలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది శరీరంపై వచ్చే రాష్ మరియు వాపు వంటి సమస్యలను నివారిస్తుంది. ఇది శరీరాన్ని డీహైడ్రేట్ గా ఉంచుతుంది. అన్నిటికంటే ముఖ్యంగా గంధపు నూనెలో ఉంటే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఏజింగ్ లక్షణాలు త్వరగా రాకుండా కాపాడతాయి. చర్మానికి, జుట్టుకు బెస్ట్ గంధం నూనె గంధపు నూనెలో యాంటీ బ్యాక్టీరియల్ తో పాటు యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. ఇవి మన ముఖంపై వచ్చే మొటిమలను నయం చేయడానికి చర్మం పై ఉన్న మచ్చలు, మరకలను తొలగించడానికి ఉపయోగపడతాయి. గంధపు నూనెలో ఆస్ట్రింజెంట్ గుణాలు ఉంటాయి. ఇవి చర్మ దృఢత్వాన్ని కాపాడుకోవడానికి ఉపయోగపడతాయి. చర్మానికి, జుట్టుకి, ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడానికి మాత్రమే కాకుండా దీనిని అందం ఇనుమడింప చేయడానికి కూడా ఉపయోగిస్తారు. %ూశీషవతీవం దీఎ% గంధపు నూనెతో ఈ సమస్యలకు పరిష్కారం గంధపు నూనెతో ఎగ్జిమా, సోరియాసిస్ వంటి అనేక చర్మ సంబంధిత సమస్యలు తగ్గుతాయి . ఇది చర్మం యొక్క అకాల వృద్ధాప్యాన్ని నివారిస్తుంది. త్వరగా ముసలితనం రాకుండా చేస్తుంది . గంధపు నూనెను రెగ్యులర్ గా ఉపయోగించడం వల్ల స్కిన్ టోన్ మెరుగుపడుతుంది . కాబట్టి అనేక సమస్యలకు గంధపు నూనె చక్కని పరిష్కారం. వాడే ముందు. కాస్త చేతికి రాసుకుని టెస్ట్ చేసుకున్నాకే మీ స్కిన్ కు సరిపడితేనే వాడండి.

## హీరో, హీరోయిన్స్ సిక్రెట్‌గా తినే బ్రేక్ ఫాస్ట్ ఇదే!



చద్దన్నం.. ఈ పేరు వింటేనే చాలా మందికి నోరూరిపోతుంది. పల్లెటూర్లలో ప్రతి ఒక్కరికీ చద్దన్నం సుపరిచితమే. రాత్రి మిగిలిన అన్నాన్ని నీళ్లలో లేదా పెరుగులో నానబెట్టి ఉదయాన్నే తినడాన్ని చద్దన్నం అంటారు. దీన్ని పేదవాడి ఆహారంగా చాలా మంది భావిస్తారు. కానీ చద్దన్నంలో పోషకాలు అధికంగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీనిని ఇప్పుడు సినీ నటీనటులు సైతం ఉదయాన్నే తింటున్నారు. జగపతిబాబు, సమంత, నిధి అగర్వాల్‌తో సహా పలువురు ప్రముఖులు కొన్ని సందర్భాల్లో వారే స్వయంగా వెల్లడించారు. చద్దన్నం తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. చద్దన్నంలో పోషకాలు: చద్దన్నంలో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా, ఇది విటమిన్ బి12 కు గొప్ప మూలం. దీనిలో విటమిన్ బి, ఐరన్, పొటాషియం , కాల్షియం వంటి ఖనిజాలను కలిగి ఉంటుంది. అంతేకాకుండా, చద్దన్నంలో ప్రోబయోటిక్స్ కూడా ఉంటాయి, ఇవి జీర్ణక్రియకు సహాయపడతాయి. చద్దన్నం తినడం వల్ల కలిగే కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు: %=వషీఎవఅవం ఖీశీతీ్శీబ% "ఈ ఆహారాలతో క్యాన్సర్ రిస్క్.. తినటం మానేయండి!" చద్దన్నంలో ఉండే ప్రోబయోటిక్స్ జీర్ణక్రియకు సహాయపడతాయి. ఇది మలబద్ధకం , ఇతర జీర్ణ సంబంధిత సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది. దీనిలో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. ఇది రోజంతా చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. చద్దన్నం శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. ఇది వేసవిలో వడదెబ్బను నివారించడానికి సహాయపడుతుంది. చద్దన్నంలో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇది వివిధ రకాల వ్యాధుల నుండి శరీరాన్ని రక్షిస్తుంది. %ూశీషవతీవం దీఎ% చద్దన్నంలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది, ఇది ఎముకలను బలపరుస్తుంది. ఇది బోలు ఎముకల వ్యాధిని నివారించడానికి సహాయపడుతుంది. దీనిలోని పొటాషియం ఉంటుంది, ఇది రక్తపోటును నియంత్రించడానికి సహాయపడుతుంది. చద్దన్నంలో కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. దీనిలో ఉండే కాల్షియం ఎముకలను బలపరుస్తుంది. జుట్టుకు పోషణను అందిస్తుంది , దానిని బలపరుస్తుంది. చద్దన్నం ఎలా తయారవుతుంది? రాత్రి వండిన అన్నాన్ని నీటిలో లేదా పెరుగులో నానబెట్టి ఉదయాన్నే తినడాన్ని చద్దన్నం అంటారు. ఇలా నానబెట్టడం వల్ల అన్నంలో కొన్ని మార్పులు జరుగుతాయి, ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. దీనిని ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినడం మంచిది. మీరు దీన్ని పెరుగుతో లేదా నీళ్లతో కలిపి తినవచ్చు. మీరు కావాలంటే కొంచెం ఉప్పు మరియు ఉల్లిపాయ కూడా కలుపుకోవచ్చు.

## మంట పెడుతున్న మూత్రం.. క్యాన్సర్ లక్షణామే?

ప్రతి ఏటా ఫిబ్రవరి 4న వరల్డ్ క్యాన్సర్ డే నిర్వహించబడుతుంది. ప్రజల్లో క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడం, ఈ ప్రాణాంతక వ్యాధితో పోరాడటానికి ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాలను బలపేతం చేయడం దీని వెనుక ఉన్న ఉద్దేశం. చెడు ఆహారపు అలవాట్లు చెడు జీవనశైలి కారణంగా ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ బారిన పడుతున్నవారి సంఖ్య భారీగా పెరుగుతుంది. ఈ ప్రాణాంతక వ్యాధిని ప్రారంభంలోనే గుర్తించగలిగితే దీనిని విజయవంతంగా జయించవచ్చు. నిర్లక్ష్యం చేస్తే మాత్రం ప్రాణాలు కోల్పోక తప్పదు. అయితే ప్రారంభ దశలోనే క్యాన్సర్ లక్షణాలను గుర్తుపట్టడం అంత ఈజీ కాదు. ఎందుకంటే 99 శాతంమందికి అవి క్యాన్సర్ లక్షణాలు అని తెలియదు. క్యాన్సర్ వస్తే కనిపించే లక్షణాలు ఇవే: బరువు తగ్గిపోవడం అమెరికన్ క్యాన్సర్ సొసైటీ తెలిపిన వివరాల ప్రకారం..క్యాన్సర్ సోకినవారిలో చాలామంది వేగంగా బరువు తగ్గిపోతుంటారు. పాంక్రియాస్, కడుపు, ఊపిరితిత్తులు, అన్న వాహిక క్యాన్సర్ లు వచ్చినప్పుడు ఇలా జరుగుతుంటది. "ఏప్రిల్ లో ఏనుగు కుంభస్థలాన్ని బద్దలు కొట్టే రాశులవారు వీరేనన్న శని!" తరచూ జ్వరం క్యాన్సర్ రోగుల్లో జ్వరం అనేది సాధారణ లక్షణం. క్యానర్స్ పుట్టిన దగ్గర నుంచి ఇతర అవయువాలకు వ్యాప్తి చెందేటప్పుడు జ్వరం వస్తుంది. క్యాన్సర్ లక్షణాల్లో అలసట కూడా ఒకటి. విశ్రాంతి తీసుకున్నా కూడా రోగులు అలసట నుంచి బయటపడలేరు. లుకేమియా వంటి కొన్ని క్యాన్సర్ లలో అలసటే తొలి లక్షణం. పెద్ద పేగు లేదా కడుపు క్యాన్సర్లు రక్తహీనతకు కారణమవుతాయి. చర్మ మార్పులు చర్మంపై కొత్త మచ్చలు, పుట్టుమచ్చలలో మార్పులు లేదా చర్మం రంగు మారడం వంటివి క్యాన్సర్ యొక్క లక్షణాలు కావచ్చు. %ూశీషవతీవం దీఎ% గాయాలు మానకపోవడం శరీరంపై ఏర్పడిన గాయాలు చాలా కాలం పాటు మానకపోతే అది క్యాన్సర్ సంకేతంగా పరిగణించబడుతుంది.

# మార్కెట్

## టారిఫ్‌ల ప్రభావం స్వల్పమే

### ఎస్బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి

హైదరాబాద్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్‌పై రోజుకొక బాంబు పేలుస్తుండటంపై బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి స్పందించారు. ఈ ప్రతీకార సుంకాల విధించడం వల్ల భారత్‌పై స్వల్ప ప్రభావం మాత్రమే చూపనున్నదన్నారు. హైదరాబాద్‌లో బ్యాంక్ అనుబంధ సంస్థ ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్త్ ఇన్సూరెన్స్ శాఖను ఆయన శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..టెక్స్‌టైల్స్, జెమ్స్ అండ్ జ్యూవెల్లరీ, సముద్రపు ఉత్పత్తులపై ప్రభావం చూపనున్నప్పటికీ మిగతా రంగాలపై పెద్దగా చూపదన్నారు. టారిఫ్‌లపై రెగ్యులేటరీలతో కలిసి పనిచేస్తున్నట్టు, త్వరలో ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పారు. ట్రంఫ్ టారిఫ్‌లతో ఒక భారతేకాదు ఇతర దేశాలు కూడా తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. మరోవైపు, గ్రూపునకు చెందిన ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ అండ్ అసెట్ మేనేజ్‌మెంట్, ఎస్బీఐ మ్యూచువల్ ఫండ్ సంస్థలు ఐపీవోకి వచ్చే అవకాశాలున్నాయని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లలో భవిష్యత్తులో 30 బీమా శాఖలను నెలకొల్పబోతున్నట్టు ఆయన ప్రకటించారు. వీటిలో తెలంగాణలో 15, ఏపీల్లో మరో 15 శాఖలను ప్రారంభించనున్నది. ఇరు రాష్ట్రాల్లో చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ఆరోగ్య బీమా పాలసీలు తీసుకోలేదని, వారికి అన్ని రకాలుగా సేవలు అందించాలనే ఉద్దేశంతో 2,100 హాస్పిటల్స్‌తో జట్టుకట్టినట్టు చెప్పారు. దీంతో రోగులకు అరగంటలో నగదు రహిత సేవలు అందించడానికి వీలు పడుతుందన్నారు.



## కారుకు ఆ పేపర్స్ లేకుండా టోల్ గేట్ దాటితే ఆటోమేటిక్‌గా భారీ పెనాల్టీ..!!



దేశంలో రోజురోజుకూ వాహనచట్టాలను ఉల్లంఘిస్తున్న వ్యక్తుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతోంది. ప్రజలను ప్రభుత్వాలు ఎన్నిసార్లు దీనిపై అప్రమత్తం చేసినప్పటికీ వాహనదారుల్లో మాత్రం ఎలాంటి మార్పు రావటం లేదు. ఇన్సూరెన్స్ విషయంలో అప్రమత్తంగా ఉండని పరిస్థితిపై ఆందోళనలు పెరుగుతూనే ఉన్నాయి. వివరాల్లోకి వెళితే దేశంలో తొలిసారిగా ఒడిశా ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ వినూత్న ఆలోచనతో ముందుకొచ్చింది. చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ పేపర్లు లేని వాహనదారులకు ఈపెనాల్టీలు అందించటానికి నిర్ణయించింది. దీనికోసం టోల్ ప్లాజాల వద్ద ఈ-డిటెక్షన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తోంది. మొదటిసారి తప్పుచేసిన వ్యక్తులకు రూ. 2,000 పెనాల్టీ విధించాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే 3 నెలల వరకు జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉన్నట్లు వెల్లడైంది. "బెంగళూరులో వణికిపోతున్న తెలుగు టెక్కీలు..! కొత్త రచ్చతో నిద్ర పట్టట్లే.. " ఒకసారి కంటే సార్లు ఇలా దొరికిన వాహనదారులపై రూ. 4,000 పెనాల్టీ విధించనున్నట్లు వెల్లడించారు. 1988 మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 146 ప్రకారం ప్రజా రహదారులపై నడిచే ప్రతి మోటారు వాహనానికి చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ ఉండాల్సి ఉంది. వాస్తవానికి అనేక ప్రైవేట్, కమర్షియల్ వాహనాలు చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ లేకుండా రోడ్లపై నడుస్తున్నాయి. దీని వల్ల రోడ్డు ప్రమాదాల బాధితులకు పరిహారం నిరాకరించబడుతుందని ఒడిశా ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. అయితే కొత్త వ్యవస్థతో చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ లేని వారు ఏదైనా సంఘటన జరగడానికి ముందే ప్రతిదీ పొందేలా ఒడిశా ప్రభుత్వం నిర్ధారిస్తుంది. వాస్తవానికి ఈడిటెక్షన్ వ్యవస్థను బిహార్ రాష్ట్రంలోని 32 టోల్ ప్లాజాల్లో ఇలాంటి వ్యవస్థను ఉంచింది. దీని ద్వారా పొల్యూషన్ సర్టిఫికెట్లు లేని వాహనాలను గుర్తించటానికి వినియోగిస్తున్నారు. పొల్యూషన్ సర్టిఫికెట్ లేదని గుర్తించిన వాహనాలకు రూ. 10 వేలు పెనాల్టీ విధించబడుతోంది. ఈ వ్యవస్థలను ట్రయల్స్ కోసం ప్రవేశపెట్టినప్పుడు కేవలం 2 రోజుల్లోనే 5,000కి పైగా ఈ-చలాన్లు జారీ చేయబడినట్లు బీహార్ నివేదించింది. రానున్న రోజుల్లో ఈ వ్యవస్థను బీహార్ పాట్నా, ముజఫర్‌పూర్, భాగల్పూర్ సహా ఇతర స్మార్ట్ సిటీలకు విస్తరిస్తామని పేర్కొంది. దీనిని భవిష్యత్తులో దేశంలోని ఇతర రాష్ట్రాలు కూడా ఇలాంటి వ్యవస్థను వాహన చట్టాలను ఉల్లంఘించే వాహనదారులపై ప్రయోగించనున్నట్లు తెలుస్తోంది.

## ఎల్ఐసి కస్టమర్లు జాగ్రత్త.. ఈ మొబైల్ యాప్ మీ డబ్బును మింగేస్తుంది,

టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందుతుందో ఆర్థిక మోసాలు కూడా అదే రీతిలో పెరిగాయి. వీటి వల్ల ఎక్కువగా మోసపోయేది కూడా సామాన్యులే. ప్రస్తుతం నేటి ప్రపంచంలో ఎన్నో రకాల మోసాలు ఎక్కడో ఓ చోట జరుగునే ఉన్నాయి, దీనివల్ల ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బు రెండు నిమిషాల్లో మాయమవుతుంది. తాజాగా దినికి సంబంధించి ఎల్ఐసి కూడా మోసపూరితమైన యాప్‌ల గురించి ప్రజలను హెచ్చరించింది. ఎల్ఐసి జారీ చేసిన నోటీసు ఇండియా యాప్ అని చూపించే ఫేక్ యాప్‌ను మీరు ఉపయోగిస్తే లేదా చుసిన తమకు సమాచారం అందజేయాలని %హా×జ% ఇటీవల నోటీసు జారీ చేసింది, ఎల్ఐసి పేరుతో కనిపించే ఇలాంటి యాప్ నిజం కాదు. దీని వల్ల మీ డబ్బును కోల్పోయే అవకాశం ఉంది. ఈ కారణంగా ఇలాంటి మొబైల్ యాప్‌ల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరుతున్నాము. దీనితో పాటు మీ అన్ని ట్రాన్సక్షన్ అఫీషియల్ వెబ్‌సైట్ సహాయంతో మాత్రమే చేయాలని లేదా డబ్బును డిజిటల్ యాప్ ద్వారా ట్రాన్సక్షన్ చేయాలని కూడా తెలియజేసింది. " ఎల్ఐసి గతంలో కూడా నోటీసు జారీ గత ఏడాది సెప్టెంబర్‌లో కూడా ఒక నోటీసు జారీ చేసింది.

## రెండు నగరాలకు బ్లాక్‌రాక్.. హైరింగ్ 1200, హైదరాబాదీలు గెట్ రెడీ..

అమెరికాలో కొత్త అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రాకతో ప్రస్తుతం జాబ్ మార్కెట్లో అనేక మార్పులు రాబోతున్నాయి. అనేక కంపెనీలు తమకు అవసరమైన నిపుణులను నేరుగా రిక్రూట్ చేసుకునేందుకు హెచ్1బి వీసాల పరిమితి ప్రభావాలు ఉన్నందున కొత్త మార్గాన్ని అన్వేషిస్తున్నాయి. ఈ క్రమంలో చాలా సంస్థలు తమ అవసరాలను తీర్చుకునేందుకు ఇతర దేశాల్లో ఆఫీసుల విస్తరణ ప్రణాళికతో ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలో అమెరికాకు చెందిన ప్రపంచంలోనే అతిపెద్ద అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ బ్లాక్‌రాక్ తన వ్యాపారాన్ని ఇండియా కేంద్రంగా విస్తరించాలని ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగా ఏఐ సామర్థ్యాలను భారతదేశంలో విస్తరించాలని ప్లాన్ చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద అసెట్ మేనేజర్ ఇందులో భాగంగా ముంబై, న్యూఢిల్లీకి సమీపంలోని గురుగ్రామ్‌లలో తన %అఎబఎ% కేంద్రాల కోసం నియామకాలు చేపడుతోంది. ప్రస్తుత నియామకాలతో కంపెనీ భారతీయ ఉద్యోగుల సంఖ్య 3,500కి పెరుగుతుందని వెల్లడైంది. ప్రస్తుతం కంపెనీ విస్తరణ కారణంగా ఎక్కువ మంది డేటా సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లు కలిగి ఉంటారని వెల్లడైంది. ఇదే క్రమంలో కంపెనీ బెంగళూరు ఐటీ హబ్ లో ఏర్పాటు చేస్తున్న గ్లోబల్ కేపబిలిటీస్ సెంటర్ కోసం కూడా ఉద్యోగుల నియామకాన్ని కొనసాగిస్తోంది. బెంగళూరులో దాదాపు 1500 మందికి ఉపాధి కల్పించనున్నట్లు సమాచారం. అయితే దీనికి సంబంధించి రాయిటర్స్ నివేదికపై ఇప్పటి వరకు బ్లాక్‌రాక్ నేరుగా స్పందించలేదు.

# బ్యాలెట్ ఓటింగే.. ఎంతో బెటర్!


భారతదేశంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంలు) స్థానంలో పూర్వపు పద్ధతిలో పేపర్ బ్యాలెట్ విధానం ప్రవేశపెట్టాలనే డిమాండ్ ఏటేటా ఊపందుకుంటున్నది. 2004 వేసవి పార్లమెంట్ ఎన్నికల నుంచీ దేశవ్యాప్తంగా ఎన్నికలను (పార్లమెంట్, అసెంబ్లీ) ఈవీఎంలతోనే నిర్వహిస్తున్నారు. అయితే, 2009 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెల్లడైనప్పటి నుంచీ ఈవీఎంల పనితీరుపై రాజకీయపక్షాలు, ప్రజలకు అనుమానాలు వస్తూనే ఉన్నాయి. ఓటింగ్ యంత్రాల నిర్వహణపై జనంలో విశ్వాసం సన్నగిల్లుతున్నది. ఈ నేపథ్యంలోనే ఇటీవల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఈవీఎంల స్థానంలో పేపర్ బ్యాలెట్ విధానం మళ్లీ తీసుకురావాలని డిమాండ్ చేశారు. యూపీఏకు నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీ బలం 2009 పార్లమెంట్ ఎన్నికల్లో 2004 నాటి 145 సీట్ల నుంచి 206కు పెరగడంతో ఎన్నికల ఫలితాలపై, ముఖ్యంగా ఈవీఎంల వినియోగంపై ప్రజల్లో, ప్రతిపక్షాల్లో అనుమానాలు తలెత్తాయి. అప్పటి నుంచి వరుసగా 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలపైనా అపనమ్మకం ఏర్పడింది. కేంద్రంలో పాలకపక్షం పలు నియోజకవర్గాల్లో ఈవీఎంలను తమకు అనుకూలంగా వాడుకొని, అనుకున్న ఫలితాలు సాధిస్తున్నదనే ఆరోపణలున్నాయి. కాగా, 195152 తొలి సాధారణ ఎన్నిక నుంచీ పేపర్ బ్యాలెట్లతో చట్టసభలకు, స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహి స్తూ వచ్చారు. అప్పటి నుంచి 2004 వరకూ అంటే 52 ఏండ్ల పాటు దేశంలో పార్లమెంటు, వివిధ రాష్ట్రాల శాసనసభల ఎన్నికలను పేపర్ బ్యాలెట్లతో నిర్వహించారు. అయితే, బ్యాలెట్ పత్రాల పద్ధతిలో నిర్వహించిన ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగినట్టు ఆరోపణలు వచ్చాయి. అవి ఆరోపణలు మాత్రమే కాదు, వాస్తవాలని తర్వాత జరిగిన విచారణలో రుజువైంది. బ్యాలెట్ పత్రాలతో మాత్రమే ఎన్నికలు నిర్వహించిన కాలంలో లోక్‌సభ, అనేక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజున అక్రమాలు జరిగేవన్నది బహిరంగ రహస్యమే. ఆయా ప్రాంతాల్లో ఆధిపత్యం ఉన్న రాజకీయపక్షాలు, నేతలు పోలింగ్ బూత్‌లను ఆక్రమించుకోవడం, కార్యకర్త లు, గూండాల సాయంతో పోలింగ్ అధికారుల నుంచి బ్యాలెట్ పత్రాలను గుంజుకోవడం, వాటిపై తమ అభ్యర్థులకు ఓటు ముద్రలు వేసుకోవడం భారత ప్రజాస్వామ్య చరిత్రలో భాగమే. కొన్ని ప్రాంతాల్లో బ్యాలెట్ పత్రాలు చించివేయడం, బ్యాలెట్ పెట్టెల్లో సిరా వంటి ద్రవాలు పోయడం, బ్యాలెట్ పత్రాల కట్టలు, పెట్టెలను సమీపంలోని కాల్వలు, చెరువుల్లోకి విసిరేయడం వంటి ప్రజాస్వామిక అపశృతులు



ఇప్పటికీ ప్రజలకు గుర్తున్నాయి. కానీ, బ్యాలెట్ పత్రాలతో జరిపే ఎన్నికల్లో అక్రమాలు ఎన్నడూ అన్ని ప్రాంతాల్లో విస్తారంగా జరగలేదు. బీహార్, యూపీ, పశ్చిమబెంగాల్, హర్యా నా వంటి ఉత్తరాది రాష్ట్రాల్లో బ్యాలెట్ పేపర్ల పద్ధతిలో జరిగే అనేక ఎన్నికల్లో అక్రమాలు జరిగిన విషయం అందరికీ తెలిసిందే. ఆధునిక టెక్నాలజీ ప్రవేశపెట్టడం ద్వారా ఈ ఎన్నిక ల అక్రమాలను తొలగించవచ్చనే ఆశతో పాశ్చాత్య ప్రపంచంతో పాటు ఇండియాలో కూడా 1980ల ఆరంభం నుం చీ ఈవీఎంలను దశలవారీగా ప్రవేశపెట్టారు. 1982లో కేరళలోని పరావూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలను ప్రవేశపెట్టడంతో దేశంలో ఎలక్ట్రానిక్ యంత్రాల వినియోగం ఆరంభమైంది. అప్పటి నుంచి ఈవీఎంలను దేశవ్యాప్తంగా వినియోగించడానికి 22 ఏండ్లు పట్టింది. కేరళలోని పరావూరులో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగం రాజ్యాంగబద్ధంగా లేదని సుప్రీంకోర్టు ఆ ఫలితాన్ని కొట్టివేసినా, మరుసటి సంవత్సరం 1983లో జరిగిన ఉమ్మడి ఏపీ శాసనసభ ఎన్నికల్లో షాద్‌నగర్ అసెంబ్లీ స్థానంలో మొదటిసారి ప్రవేశపెట్టి పోలింగ్ నిర్వహించారు. అయితే, తెలుగునాట పూర్తిగా అన్ని స్థానాల్లో ఈవీఎంల వినియోగం మాత్రం 2004 జమిలి ఎన్నికల నుంచీ మొదలైంది. ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని సవరించడంతో ఈవీఎంల వినియోగానికి చట్టబద్ధత వచ్చింది. దేశంలోని రెండు ప్రధాన జాతీయపక్షాలైన కాంగ్రెస్, బీజేపీల పాలనాకాలంలో జరిగిన ఎన్నికలపై జనంలో అనుమానాలు తలెత్తుతూనే ఉన్నాయి. 2009లో కాంగ్రెస్, యూపీఏ భాగస్వామ్య పక్షాల సంఖ్యాబలం పార్లమెంట్, అసెంబ్లీలలో పెరిగేలా ఈవీఎంలను అప్పటి కాంగ్రెస్ సర్కారు తమకు అనుకూలంగా వాడుకుందని, పెద్ద ఎత్తున పోలింగ్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. మరిప్పుడు ఈవీఎంల వినియోగంలో బీజేపీ అక్రమాలకు పాల్పడుతున్నదని కాంగ్రెస్ ఆరోపిస్తూనే, 2009లో ఎలాంటి అక్రమాలు జరగలేదని బుకాయించింది. 1984 డిసెంబర్ లోక్‌సభ ఎన్నికల తర్వాత మొదటిసారి ఒక జాతీయపక్షానికి మెజారిటీ సీట్లు రావడం 2014లోనే జరిగింది. బీజేపీ మొదటిసారి సాధారణ మెజారిటీ 272 సీట్లను దాటి 282 స్థానాలు కైవసం చేసుకున్నది. 2014, మే నెలలో నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక ఐదేండ్ల పాటు అనేక రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. వరుసగా అత్యధిక రాష్ట్రాల్లో బీజేపీ సొంతంగా లేదా మిత్రపక్షాలతో కలిసి మెజారిటీ సీట్లు దక్కించుకున్నది. ఎన్నడూ విజయం అందుకోలేని హర్యానాలోనూ బీజేపీకి అధికారం దక్కింది. అలాగే, 2017లో జరిగిన ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికల్లో బీజే పీ భారీ విజయం సాధించింది. యోగి ఆదిత్యనాథ్ మొదటి ఐదేండ్ల పాలన అసమర్థతకే పేరుగాంచింది. ఈ రాష్ట్రంలో బీజే పీ సర్కారు సాగించిన దౌర్జన్యాలు, జులుం ప్రజలకు వెగటు పుట్టించాయి. ఇంత జరిగినా 2022 ఎన్నికల్లో యోగి నాయకత్వంలో బీజేపీ వరుసగా రెండోసారి మెజారిటీ సాధించి కొత్త రికార్డు సృష్టించింది. మోదీ మొదటి పర్యాయం పాలనపై ప్రజ ల్లో అసంతృప్తి పెరిగింది. అయినా 2019 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ బలం అనూహ్యంగా 282 నుంచి 303 సీట్లకు ఎగబాకింది. ఆ తర్వాత అనేక రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో సైతం బీజేపీ విజయాలు సాధించింది. అన్నిటికన్నా ఆశ్చర్యం కలిగించే అంశం ఏమంటే 2018 చివరలో జరిగిన రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారం కోల్పోయింది. కానీ, ఆరు నెలలు దాటాక జరిగిన 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఇవే రాష్ట్రాల్లో అత్యధిక ఎంపీ స్థానాలను కైవసం చేసుకోగలిగింది. అలాగే, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అంచనాలకు విరుద్ధంగా రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ల్లో ఆ పార్టీ తిరుగులేని మెజారిటీ సాధించింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో పదేండ్ల మోదీ పాలన తర్వాత కేవలం 240 సీట్లు దక్కించుకొని మ్యాజిక్ ఫిగ ర్‌కు దూరమై మిత్రపక్షాలపై ఆధారపడే పరిస్థితి ఏర్పడిం ది. కానీ, కొద్ది నెలలకే 2024లో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన హర్యానా, మహారాష్ట్రల్లో బీజేపీ దిగ్భ్రాంతి కలిగించే రీతిలో మిత్రపక్షాలతో కలిసి భారీ సంఖ్యలో సీట్లు సాధించింది. అంతకు కొన్ని నెలల ముందు జరిగిన 18వ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఈ రెండు రాష్ట్రాల్లో ఎక్కువ స్థానా ల్లో పరాజయాలే ఎదురయ్యాయి. అయినా, కొద్ది నెలల్లో నే ఈ రాష్ట్రాల్లో విజయం సాధించడం దేశ ప్రజలను ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఈ పదకొండు సంవత్సరాల్లో (20142025) పార్లమెంట్, అనేక రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో అంచనాలకు మించిన విజయాలు సాధించడం తో ఈ రెండురకాల ఎన్నికల పోలింగ్ నిర్వహణకు ఉపయోగించే ఈవీఎంల వినియోగం సక్రమంగా జరుగుతున్నదా? అనే అనుమానం బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల తారక రామారావు, సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు అఖిలేశ్ యాదవ్ సహా అనేక మంది బీజేపీయేతర రాజకీయ పక్షాల నాయకులకు వస్తున్నది. ఐరోపా దేశాలు సహా అనేక ప్రజాస్వామ్య రాజ్యాల్లో ఈవీఎంల పనితీరు, వాటి దుర్వినియోగంపై జనంలో విశ్వాసం, నమ్మకం సన్నగిల్లింది. కేటీఆర్ చెప్పినట్టు ఇంగ్లండ్, జర్మనీ, ఇటలీలు తమ దేశాల్లో ఈవీఎంల సాయంతో ఎన్నికలను పూర్తిగా నిర్వహించడం లేదు. అమెరికాలో సైతం అనేకరకాల మెషిన్లను వాడే సంప్రదాయం ఉన్నప్పటికీ ఇండియాలో మాదిరిగా ఒకే రకమైన ఈవీఎంలను వాడటం లేదు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ప్రజాతంత్ర వ్యవస్థకు ప్రాణప్రదమైన ఎన్నికల్లో ఉపయోగించే యంత్రాలపై జనంలో అపనమ్మకం పెరుగుతున్నప్పుడు బ్యాలెట్ పత్రాల పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరాన్ని భారత ఎన్నికల సంఘం గుర్తిస్తే మంచిది. ఇకనైనా ఈవీఎంలు తొలగించి పేపర్ బ్యాలెట్ వినియోగంపై ఎన్నికల సంఘం అన్ని రాజకీయపక్షాలతో సమావేశం ఏర్పాటుచేయాలి. ఎన్నిక ల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం తగ్గితే ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం.

# శాంతిదూత కాదు.. యుద్ధ పిపాసి

ఒకసారి ఓడి నాలుగేళ్ళ తర్వాత తిరిగి అధికారంలోకి వచ్చి, అమెరికా శ్వేతసౌధంలోకి అడుగుపెట్టడం చాలా అరుదైన అంశం. అలాంటి అరుదైన అవకాశం దక్కిన అమెరికా అధ్యక్షుల్లో గ్రోవర్ క్లీవ్ లాండ్ ఒకరు కాగా, ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరొకరు. ట్రంప్ రెండవసారి అధికారంలోకి రావడానికి అమెరికాలో స్థిరపడ్డ భారతీయులూ తమవంతు కృషిచేసారు. ఎన్నికల వరకు భారత్ తన మిత్రదేశం, మోడీ తన మిత్రుడంటూ పొగిడిన ట్రంప్‌కు అధికారం రాగానే అహం నెత్తికెక్కింది. అక్రమ వలసదారులంటూ అత్యంత చులకన చేసి, కొంత మంది భారతీయులకు సంకెళ్ళు వేసి యుద్ధ విమానాల్లో భారత్‌కు పంపించి, అత్యంత అవమానకరంగా ప్రవర్తించిన ట్రంప్ భారత్‌పై ఇంకా తన అక్కసును వెళ్ళగక్కుతూ భారత్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయాలని ప్రయత్నించడాన్ని ప్రపంచ దేశాలన్నీ గుర్తించాలి. అధ్యక్ష ఎన్నికల ముందు వరకు రష్యాకు అనుకూలంగా, పుతిన్ కు రహస్య మిత్రుడిగా పేరొందిన ట్రంప్ తన అవసరం తీరగానే రష్యా పైన, రష్యాకు చిరకాల మిత్రదేశమైన (%శ్రీశీఅస్త్రఅఎవ ఖశ్రీశ్రీఎ =బంంఖు%) భారత్‌పైన అసూయతో రగిలిపోతూ, టారిఫ్‌ల రూపంలో అర్థరహితమైన ఆంక్షలు విధించడం అనైతికం. ఏఏదేశాలు ఎవరితో స్నేహం చేయాలో, ఎవరి వద్ద ఆయుధాలు కొనాలో నిర్ణయించడానికి అమెరికాకున్న హక్కేమిటి? అర్హతలేమిటి? ప్రపంచాన్ని శాసించమని ట్రంప్‌కు ఎవరు అధికారమిచ్చారు? ఇతర దేశాలపై అమెరికా కర్ర పెత్తనమేమిటి? ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలకు అమెరికా ప్రత్యక్ష, పరోక్ష ప్రమేయం కారణం కాదా? రష్యా- ఉక్రెయిన్ యుద్ధానికి అమెరికా నాయకత్వంలోని నాటో దేశాల నిర్వాకమే మూల కారణం. రష్యాతో చమురు ఒప్పందం కుదుర్చుకోవడమే భారత్ చేసిన తప్పిదంగా అమెరికా భావించడం, భారత్ రష్యాతో ఆయుధ, ఇతర వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం మానుకోకపోతే అధిక టారిఫ్‌లు విధిస్తానని ప్రకటించి, అనుకున్న విధంగానే భారత్‌పై రెండు విడతలుగా 50% వరకు సుంకాలు విధించడం, ఇదే సందర్భంలో చిరకాల ప్రత్యర్థిగా భావించే చైనాపై కేవలం 30 శాతం టారిఫ్ విధించి, టారిఫ్ అమలుకు ఎక్కువ గడువును ప్రకటించడం ట్రంప్ ద్వంద్వ ప్రమాణాలకు దర్పణం పడుతున్నది. మిత్ర దేశమంటూనే భారత్‌కు వెన్నుపోటు పొడవడం ద్వారా ప్రపంచానికి ట్రంప్ ఇచ్చే సంకేతమేమిటి? భారత్ ఆర్థికంగా బలపడకూడదనే ఏకైక లక్ష్యమే ట్రంప్‌లో అగుపిస్తున్నది. రష్యాఉక్రెయిన్ యుద్ధానికి భారత్ కు సంబంధం ఏమిటి? భారత్ రష్యాతో వాణిజ్య సంబంధాలు కలిగి ఉండడం వలన రష్యా ఆర్థికంగా బలపడి ఉక్రెయిన్‌పై యుద్ధం చేయగలుగుతుందనే ట్రంప్ వాదన సత్యదూరం. ఉక్రెయిన్‌కు అమెరికా, నాటో దేశాలు ఆయుధ సహకారం అందించకపోతే ఇన్ని సంవత్సరాలుగా ఉక్రెయిన్ రష్యాతో యుద్ధం చేయగలిగి ఉండేదా? నాటోలో చేరాలనే జెలెన్ స్కీ నిర్ణయమే పుతిన్ ఆగ్రహానికి, ఉక్రెయిన్‌తో యుద్ధానికి మూలకారణం. ఇప్పటికైనా ఉక్రెయిన్ అధ్యక్షుడు తమ దేశం నాటోలో చేరబోదనే హామీ ఇవ్వగలడా? అమెరికా అందుకు ఉక్రెయిన్ ను ఒప్పించగలదా? ఉక్రెయిన్- రష్యా యుద్ధానికి చరమగీతం పలుకుతానని ప్రగల్భాలు పలికిన డొనాల్డ్ ట్రంప్, యుద్ధం ఆపలేక చివరికి ఉరిమురిమి మంగళం మీద పడినట్టు నెపమంతా భారత్‌పై నెట్టి, ప్రతీకార సుంకాలతో భారత్‌ను బెదిరించడం దశాబ్దాల ప్రజాస్వామ్య అమెరికా చరిత్రకు మాయనిమచ్చ. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీనుంచి తప్పుకుని ట్రంప్‌కు మద్దతునిచ్చిన రిపబ్లికన్ పార్టీ నాయకురాలు నిక్కీ హేలీ భారత్‌పై ట్రంప్ విధిస్తున్న వాణిజ్య సుంకాలను తప్పుబడుతూ, భారత్ వంటి బలమైన దేశంతో సంబంధాలను తెంపుకోరాదని సూచించడం గమనార్హం. అమెరికాలో ఇప్పటి వరకు ఎంతో మంది అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. కాని ట్రంప్ వంటి నాయకుడొస్తే ఏం జరుగుతుందో బహుశా అమెరికన్లు ఊహించి ఉండరు. ఇప్పటివరకు తాను ఆరు యుద్ధాలను ఆపానని, తాను లేకపోతే అణ్వాయుధ యుద్ధం జరిగి ఉండేదని, భారత్- పాక్ మధ్య కూడా తానే మధ్యవర్తిత్వం వహించి, యుద్ధాన్ని నివారించానని ట్రంప్ పదేపదే పేర్కొనడంలో ఎలాంటి ఔచిత్యం లేదు. నోబెల్ శాంతి బహుమతి కోసం ట్రంప్ ఇంతగా దిగజారిపోవడం సిగ్గుచేటు. ఉగ్రవాద దేశమైన పాక్‌కు మద్దతునీయడమే కాకుండా ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాక్ సైనికాధిపతి మునీర్‌తో కలిసి శ్వేతసౌధంలో విందారగించడం ట్రంప్ దిగజారుడు తనానికి నిదర్శనం. అన్ని రంగాల్లోను అభివృద్ధి సాధించానని చెబుతున్న అమెరికా నేడు ఆర్థికంగా పతనమైపోయింది. ఇతర దేశాల బలహీనతలపై దెబ్బకొట్టి, కొర్రీలుపెట్టి పరాన్నజీవిలా మనుగడ సాగించే దుస్థితి అగ్రరాజ్యానికి ఏర్పడడం దౌర్భాగ్యం.తమ వద్దే ఆయుధాలు కొనాలని అమెరికా వాంఛించడం మూర్ఖత్వం. శాంతి వచనాలు వల్లించే అగ్రరాజ్యాధినేత ట్రంప్‌కు ఆయుధాలమ్మడం సమంజసమేనా? ఒక యుద్ధ పిపాసికి నోబెల్ శాంతి పొందాలన్న ఆశ, ఆరాటం ఎందుకు? అమెరికాపట్ల భారత్ జాగరూకత వహించాలి. భారత్‌పై కక్షతో అమెరికా అధ్యక్షుడు పాక్‌కు ఆయుధ ,ఆర్థిక సహాయం చేసే అవకాశముంది. ఆర్థికంగా పతనమై, ప్రజల తిరుగుబాటుతో ఛిన్నాభిన్నమవుతున్న పాక్‌కు అమెరికా వత్తాసు పలకడమేమిటి? భారత్ ఆర్థిక వ్యవస్థను మృత ఆర్థిక వ్యవస్థగా పేర్కొనడమే కాకుండా భారత్‌లో అమెరికా కంపెనీలను పెట్టుబడులు పెట్టవద్దని, భారతీయులకు ఉద్యోగావకాశాలివ్వరాదని ట్రంప్ బెదిరించడం హాస్యాస్పదం. అమెరికా ఆర్థిక వ్యవస్థలో భారతీయుల స్థానం కీలకమైనది. ఈ విషయాన్ని విస్మరించడం ట్రంప్ హ్రస్వదృష్టికి నిదర్శనం. అమెరికా ఆంక్షలకు తలొగ్గకుండా, భారత్ ఎప్పటి మాదిరిగానే రష్యాకు మిత్రదేశంగా మెలగాలి. అమెరికా దురహంకారానికి లొంగకుండా భారత్ అన్ని రంగాల్లో స్వావలంబన సాధించాలి.



# అభివృద్ధిపేరిట ఆదివాసీ హక్కుల హననం

కొండకోనల్లో గలగలాపారే సెలయేళ్ళ మధ్య, పచ్చని ప్రకృతివడిలో జీవించే ఆదివాసీల హక్కులు, సంస్కృతులు, భాషలు, జీవనశైలుల గురించి చైతన్యం కల్పించాలనే లక్ష్యంతో ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచ ఆదివాసీ దినం ముఖ్యఉద్దేశాన్ని మరచి మూడు దశాబ్దాలకు పైగా అయింది. పాలకులు దీన్ని ఒక జాతరలాగా లేదా ఒక పండుగగా దీన్ని మార్చేశారు. అభివృద్ధి పేరుతో జరుగుతోన్న విధ్వంసం వారి జీవితాల పాలిట శాపంగా మారింది. నేటికీ విద్య, ఉద్యోగ, ఉపాధి, వైద్యావకాశాలు గానీ, కనీస మౌలిక సదుపాయాలు గానీ వారికి అందుబాటులోకి రాలేదు. తమదైన ప్రత్యేక ఆచార వ్యవహారాలను, హక్కులను కోల్పోతున్నారు. తాము పోరాడి సాధించుకున్న హక్కులు క్రమంగా ఒక్కొక్కటిగా కనుమరుగవుతున్నాయి. అటవీ వనరులపై ఆదివాసీల హక్కుల పరిరక్షణకు సంబంధించిన సమస్యలపై 1982 ఆగస్టు 9వ తేదీన జెనీవాలో 26 మందితో ఒక సమావేశాన్ని నిర్వహించారు. 140 దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలోనే అంతర్జాతీయ ఆదివాసీ దినం తేదీని ఖరారు చేశారు. ఐక్యరాజ్యసమితి అంచనా (%ఖఅఌవస చీఫ్‌ఱశీఅం ఖంంవంంఎవత్%) ప్రకారం నేటికి ఐదువేల ఆదివాసీ తెగలు, 6700 భాషలు మనుగడలో ఉన్నాయి. మన దేశంలో 467 ఆదివాసీ తెగలు ఉండగా, వాటిలో 92% ఈనాటికీ అడవిపైనే ఆధారపడి, అర్ధాకలితో జీవిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 37 కోట్ల మంది ఆదివాసీలు వివిధ రకాల వివక్షలు ఎదుర్కొంటున్నారు. ఆదివాసీల హక్కులు, సంస్కృతుల రక్షణ కోసం ఐక్యరాజ్య సమితి ఆమోదించిన తీర్మానాలు, విధానాలు, అభివృద్ధి ఆశయాలు ఆచరణలో తుంగలో తొక్కేస్థితి. ఆదివాసీల అభివృద్ధిపై ఐక్యరాజ్యసమితిలో సంతకం చేసిన భారతదేశంలో ఆదివాసీలపై అనుసరిస్తున్న అత్యంత అమానుష విధ్వంసకాండ ఫలితంగా నిలువనీడ కూడా లేని పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వం చేపడుతోన్న ఆదివాసీ వ్యతిరేక చర్యలు వారిని నిత్యనిర్వాసితులుగా తయారు చేసింది. ద్రౌపది ముర్ముకి రాష్ట్రపతి పదవి ఇచ్చినంత మాత్రానే మోడీ ప్రభుత్వం ఆదివాసీలకు ఎంతో చేసినట్లు ప్రచారం చేస్తోంది. కానీ కనీసం రాష్ట్రపతి స్వగ్రామంలో సైతం కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడాన్ని కప్పిపెడుతోంది కేంద్రంలోని ప్రభుత్వం. 805 ఆదివాసీ గ్రామాలను 5వ షెడ్యూల్లో చేర్చాలని 1980లో వేసిన భూరియా కమిషన్ చేసిన సిఫార్సులను సైతం బుట్టదాఖలు చేశారు. ఐదవ షెడ్యూల్‌లో ఈ ఆదివాసీ గ్రామాలు లేకపోవడం వల్ల 1 ఆఫ్ 70 లాంటి చట్టాలు అమలు కావడం లేదు. ఆదివాసీ హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం, తమ సంస్కృతీ సాంప్రదాయాల పరిరక్షణ కోసం శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాటం ఫలితంగా ఆదివాసీలు అనేక హక్కులు సాధించుకోగలిగారు. ఆ ఉద్యమాల ఫలితంగా 1 ఆఫ్ 70 చట్టం, పెసా చట్టం, 2006 అటవీ హక్కుల చట్టాలు ఆదివాసీలు సాధించుకోగలిగారు. కానీ ఆచరణలో అవి అమలు చేయడంలేదు. ఇక అడవులనూ, వనరులనూ, ఖనిజాలనూ కార్పొరేట్లకు ధారాదత్తం చేసే ప్రయత్నంలో మోడీ ప్రభుత్వం చేస్తోంది. అదానీకి, అంబానీకి, మిట్టల్‌కు అటవీ సంపద కట్టబెడుతోంది మోడీ ప్రభుత్వం. అంతకంటే ఘోరంగా 2019లో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం చట్టప్రకారం ఆదివాసీలుగా నిర్ధారించబడని వారంతా నేరస్థులు. కనుక వారిని అడవుల నుంచి గెంటివేయాలన్న తీర్పు ఆదివాసీల నెత్తిన కత్తిలా వేలాడుతూనే ఉంది. అటవీ, అటవీయేతర భూములను, ఉమ్మడి భూములను ప్రైవేటు కంపెనీలకు ధారాదత్తం చేయడానికి పెసా, అటవీ హక్కుల గుర్తింపు చట్టాలు ఆటంకంగా వున్నందున వీటిని నిర్దాక్షిణ్యంగా రద్దు చేయడానికి అటవీ సంరక్షన నియమాల పేరుతో 2023 లో తీసుకొచ్చిన చట్టంతో ఆదివాసీలు ఇప్పటి వరకు పోరాడి సాధించుకున్న అన్ని హక్కులూ అణచివేతకు గురవుతాయి. మరోవైపు ఆపరేషన్ కగార్ పేరుతో, మావోయిస్టు రహిత భారత్‌ను సృష్టిస్తామంటూ మోడీ ప్రభుత్వం ఆదివాసీలపై యుద్ధం ప్రకటించింది. గత మార్చిలో చత్తీస్ గఢ్ రాష్ట్రంలో 7000 ఎకరాల్లోని చెట్ల నరికివేతకు నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్రలో గత మే నెలలో 2324 ఎకరాల్లో 1,23,000 చెట్లు నరికివేతకు నిర్ణయం తీసుకుంది. మరోవైపు గత ఫిబ్రవరి, మార్చి నెలల్లో బైలదిల్లా 1, బైలదిల్లా 2, బైలదిల్లా 3 గనులను ప్రైవేటుపరం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన దంతెవాడ, కాంకేరు జిల్లాల్లో 7000 ఎకరాల గనులు 50 సంవత్సరాలకు లీజుకిచ్చారు. బాక్సైట్ ఖనిజాల కోసం తూర్పు కనుమలు జల్లెడ పడుతున్నారు. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం టెండర్లు పిలిస్తే 58 జాతీయ, అంతర్జాతీయ బహుళజాతి సంస్థలు దానికి హాజరయ్యారంటే ఆదివాసీ ప్రాంతాల్లో జరుగుతున్నదేమిటో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు ఎపిఒ అభివృద్ధి పేరుతో ప్రభుత్వం చేస్తోన్న చర్యలు ఆదివాసీల జీవితాల్లో కల్లోలం సృష్టిస్తున్నాయి. అటవీ భూములలో టైగర్ జోన్లు, ఎలిఫెంట్ జోన్లు, ఎకో టూరిజం సౌకర్యాలు వంటి కొన్ని అటవీయేతర కార్యకలాపాలను ప్రభుత్వం అనుమతిస్తోంది. వీటికి ప్రపంచ బ్యాంకు నిధులను సమకూరుస్తోంది. అభివృద్ధి ప్రాజెక్టుల కారణంగా భారత దేశంలో గత 50 ఏళ్ళలో దాదాపు 5 కోట్ల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఆదివాసీ ప్రాంతాల్లోని దీర్ఘకాలిక పోషకాహార లోపం, రక్తహీనత వారిని అనారోగ్య కుహరంలోకి నెడుతోంది.

# ధరాలి విపత్తుకు ఎవరిది బాధ్యత?



ధరాలి. ఇది నేడు దేశమంతా సంచలనమైన పేరు. గత మూడు రోజుల క్రితం అంటే మంగళవారం మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు జరిగిన మహా విపత్తు కోట్లాది మందిని కంటతడి పెట్టించింది. ఆ సమయంలో జరిగిన ఆ విపత్తు దృశ్యాలు అందరి నోరు మాట రాకుండా చేశాయి. హఠాత్తుగా కొండల మీదినుంచి మహా వరద, దానితో పాటు రాళ్లు, రప్పలు, బురద కొన్ని క్షణాల్లోనే ఆ ప్రాంతాన్ని ముంచెత్తాయి. కొన్ని సెకన్ల కింద రంగు రంగుల భవనాలు ఎంతో అందంగా కనిపించాయి. కానీ ఆ వరద ముంచెత్తడంతో ఆ ఆనవాళ్లు కూడా మిగలకుండాపోయాయి. ఇప్పటి వరకు మృతుల సంఖ్యను ఖచ్చితంగా ప్రకటించలేదు. అయిదుగురు మరణించారు. వంద మంది గల్లంతయ్యారని అధికారికంగా ప్రకటించారు. అయితే ఈ సంఖ్య ఎంత మాత్రం వాస్తవం కాదని ప్రత్యక్షంగా అక్కడకు వెళ్లిన పత్రికా ప్రతినిధులు ప్రకటిస్తున్నారు. ఆ సంఘటన గురించిన వివరాలు, ఇప్పటకే మనలో చాలా మందికి అందాయి. వందల వేల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ధరాలి ఘటన కొత్తది కాదు. ఇటువంటి ఘటనలు చాలా జరిగాయి. గత 50 ఏళ్లలో కానీ, అంతకు ముందు కానీ ఈ ప్రాంతంలో ఇటువంటి ఘటనలు అరుదుగా జరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా పెద్ద సంఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వాలు, స్వతంత్ర అధ్యయన సంస్థలు ఆ సంఘటనలను అధ్యయనం చేసి తగు సిఫారసులు చేస్తుంటాయి. ఉత్తరాఖండ్‌లో అటువంటి అధ్యయనాలు జరిగాయి. భవిష్యత్‌లో వరదలు, కొండచరియలు పడిపోవడం లాంటి జరగకుండా ఉండాలంటే లేదా అటువంటివి సహజమైనప్పుడు తక్కువ నష్టం జరిగే విధంగా చర్యలు ఉండాలని ఎన్నో సిఫారసులు ఉన్నాయి. ధరాలి ఘటన కన్నా ముందు ఉత్తరాఖండ్‌లో హిందువుల పవిత్ర క్షేత్రమైన కేదార్‌నాథ్ దేవాలయం ప్రాంతంలో 2013, జూన్ 16, 17 తేదీల్లో మహా వరద సంభవించింది. ఒకేసారి 260 మిలియన్ లీటర్ల నీరు కొండల నుంచి కిందికి రావడంతో వందల గ్రామాలు జలమయమయ్యాయి. ఇందులో దాదాపు 6వేల మంది మరణించారు. లక్షల మందికి పైగా సురక్షితంగా బయటపడ్డారు. ఈ సంఘటన అనంతరం కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐడిఎం) చాలా లోతైన అధ్యయనం జరిపి ఒక సమగ్రమైన నివేదికను రూపొందించింది. అందులో ప్రధానంగా మూడు సిఫారసులను చేసింది. అయితే ఆ మూడు అంశాలు కూడా ఒకే విషయం పైన కేంద్రీకరించినవి. అందులో ఒకటి, ఎక్కడైతే వరదలు తరచుగా వచ్చే అవకాశముందో, వాటిని గుర్తించి, నూతనంగా వచ్చే నిర్మాణాలను నియంత్రించాలి. రెండోది, కొత్త నిర్మాణాలు, ప్రాజెక్టులు కట్టేటప్పుడు వాటిని ఎక్కడ నిర్మించాలో, ఎక్కడ నిర్మించకూడదో కూడా సరైన పరిశోధనల ద్వారా గుర్తించాలి. దీనికి ఒక చట్టపరమైన రూపం ఇవ్వాలి. మూడోది, నది ఒడ్డున, పరీవాహక ప్రాంతంలో ఎటువంటి కట్టడాలు రాకుండా చూడాలి. అయితే 2013 తర్వాత మళ్లీ 2021 లో నందాదేవి క్షేత్రం దగ్గర రిషి గంగ, దౌలిగంగ నదులు హఠాత్తుగా ఉప్పొంగి ఫిబ్రవరి 7 రెండు వందల మంది చనిపోయారు. ఈ నదులకు అడ్డంగా రెండు జలవిద్యుత్ కేంద్రాలను నిర్మిస్తున్నారు. ఆ పని సాగుతున్నది. అందులో పని చేస్తున్న వాళ్లందరూ జలసమాధి అయ్యారు. మళ్లీ ఇప్పుడు అంటే గత మూడు రోజుల క్రితం ధరాలి ఘటన జరిగింది. ఇక్కడ ఒక నిమిషం ఆగి ఆలోచిద్దాం. ధరాలి దృశ్యాలను చూసిన వారందరికీ ఒక విషయం గుర్తు చేయదలచుకున్నాను. ఆ దృశ్యాలలో వరదలో కొట్టుకుపోతున్నవన్నీ ఆధునిక భవనాలు. అవి రంగులతో మెరుస్తున్నవి. రెండోది అవి నది ఒడ్డుననే ఉన్నాయి. కొన్నైతే నదీ ప్రవాహాన్ని అడ్డుకట్టవేసి కట్టినట్టు కనిపిస్తున్నది. అంటే 2013 లో కేదార్‌నాథ్‌లో జరిగిన ఘోర దుర్ఘటన అనంతరం నియమించిన కమిటీ నివేదిక సిఫారసులను రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కినట్టు చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. ఇంకొక విషయం, ఇక్కడ ఇండియన్ ఆర్మీ క్యాంపు కూడా ఉంది. అది కూడా వరదలో కొట్టుకుపోయింది. అంటే కేంద్ర ప్రభుత్వ సంస్థలు కూడా ఆ సిఫారసులను పట్టించుకోలేదు. ధరాలి ఘటనకు ప్రకృతి ప్రకోపం, వాతావరణ పరిస్థితులు కూడా కారణమే. కాని ఆస్తినష్టం, ప్రాణనష్టం జరగడానికి మాత్రం ప్రభుత్వమే కారణం. అయితే ప్రభుత్వాలు అధ్యయన సంస్థలు, నిపుణులు అందించిన సిఫారసులను అమలు చేసినట్లయితే భారీ నష్టం జరగదు. ఇంకొక విషయం కూడా మనం ఇక్కడ ప్రస్తావించుకోవాలి. కేంద్ర ప్రభుత్వ మరో సంస్థ నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ (ఎన్ఆర్ఎస్ఎ) భారత దేశంలోని కొండ ప్రాంతాల్లో వరద, ఇతర ప్రమాదాల స్థలాలను కారణాలను తప్ప ఇమేజ్‌ల ద్వారా గుర్తించి ఒక వివరమైన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేసింది. అందులో ప్రత్యేకించి మూడు ప్రాంతాలను గుర్తించింది. మొదటిది వాయువ్య రాష్ట్రాలైన జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లు ఉన్న ప్రాంతం. రెండోది ఈశాన్య రాష్ట్రాలు, మూడోది, పశ్చిమ కనుమలు కలిగిన మహారాష్ట్ర, కర్నాటక, కేరళ. అయితే ఇందులో ప్రమాదకరమైన ప్రాంతం వాయువ్య ప్రాంతం అంటే జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్. అంతకు ముందు అధ్యయనం జరిపిన ఎన్ఐడిఎం కాని, ఎన్ఆర్ఎస్ఎ కానీ కొన్నివిషయాలను స్పష్టం చేశాయి. ఈ ప్రాంతం కొండలు చాలా మెత్తటి మట్టి కలిగి ఎప్పుడైనా పడిపోవడానికి అవకాశముండే ప్రాంతం. అంతేకాకుండా, కొండల కాలం రీత్యా ఇవి చాలా కొత్తవి. అందువల్ల ఈ ప్రాంతాలలో ఆధునిక కట్టడాలు రాకూడదు. హోటళ్లు, ఇతర భవనాలు కట్టడం వల్ల అక్కడ భూమి ఉనికిలో మార్పులు వస్తాయి. అంతేకాకుండా అడవిని నరకడం వల్ల మట్టి మరింత కిందికి జారడానికి అవకాశం వస్తుంది. వీటన్నింటికీ తోడు ఇప్పటికే 45 పైగా జల విద్యుత్ కేంద్రాలు ఉత్తరాఖండ్‌లో పని చేస్తున్నాయి. దీని వల్ల కూడా మట్టిలో కదలికలు, భూమిలో ప్రకంపనలు వస్తాయి. దీనికి తోడు ఆధునిక సౌకర్యాల కోసం, రవాణా సౌకర్యాల కోసం ఎన్నో రోడ్లు వచ్చాయి. దీనితో కూడా పర్యావరణ మార్పులు వచ్చాయి. కొన్ని చోట్ల నదుల మార్గాలే మారిపోయాయి. ఈ కారణాల రీత్యా 1970లో అలకానంద వరదలు, 1978 భగీరథ నది వరదలు, 1991లో ఉత్తరకాశి భూకంపం, 1998లో మల్పా కొండచరియల విపత్తు, 1999లో ఛమోలి భూకంపం, 2003లో వరుణవత్ కొండచరియల ఘటన, 2009లో మున్షియాని కొండచరియల ప్రమాదం, 2012లో అసిగంగ, భగీరథ నదుల వరదలు. ఇట్లా ఎడతెగకుండా వరదలు, కొండచరియలు, భూకంపాలు వస్తూనే ఉన్నాయి. వేలాది మంది పొట్టన పెట్టుకుంటూనే ఉన్నాయి. ఇప్పటి వరకు సైన్స్ డెవెక్ట్ సంస్థ అంచనా ప్రకారం 60 వేల మంది మరణించారు. ప్రతి సంవత్సరం దాదాపు కోట్లాది మంది వరదలకు గురవుతున్నారు. ఈ ప్రమాదాల వల్ల దాదాపు 99 బిలియన్ డాలర్ల ఆస్తి నష్టం జరిగినట్టు సైన్స్ డెవెక్ట్ అంచనా వేసింది. అందుకే ధరాలి ఘటనను విడిగా చూడడానికి వీలు లేదు. ప్రభుత్వ విధానాలలో మార్పులు రానంత వరకు, అధ్యయన సంస్థలు, శాస్త్ర సాంకేతిక సంస్థల నివేదికను అమలు చేయనంత వరకు ధరాలి లాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయి.




# మెగాస్టార్ మూవీకి ప్రత్యేక ప్రమోషన్

మెగాస్టార్ చిరంజీవి -అనీల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా షూటింగ్ వేగంగా ముందుకు సాగుతోంది. ఆర్ఎఫ్‌సిలో షూటింగ్ సాగుతోంది. నయనతార ఇందులో హీరోయిన్‌గా నటిస్తుండగా, ఈ కాంబినేషన్ పై అభిమానుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవితో చేస్తున్న ఈ ప్రాజెక్ట్ విషయంలో అయితే ఈ ప్రమోషన్‌కి మరింత వెయిట్ కలిగింది. సినిమా షూటింగ్ దశలోనే నయనతార క్యారెక్టర్ ఇంట్రడక్షన్‌తోనే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. ఇక తాజాగా.. ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించిన మరో స్పెషల్ సర్ప్రైజ్ బయటకు వచ్చింది. ప్రముఖ ఛానల్ జీ తెలుగు లో ప్రసారమయ్యే ఓ ప్రత్యేక కార్యక్రమంలో చిరంజీవి ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా హాజరయ్యారు. ఈ ఎపిసోడ్ త్వరలోనే టెలికాస్ట్ కానుండగా, ఇప్పటికే రిలీజైన ప్రోమో వైరల్‌గా మారింది. అసలే బుల్లితెర ప్రేక్షకులకి చిరంజీవి ప్రత్యక్షంగా కనిపించడం అంటేనే పండుగ లాంటిది. దీంతో మెగా అభిమానులు, టీవీ వీక్షకులు ఈ ఎపిసోడ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొత్తానికి ఈ సినిమాని డిజైన్ చేయడంలో అనిల్ రావిపూడి ప్రత్యేకమైన వ్యూహంతో ముందుకెళు‌తున్నట్లు– తెలుస్తోంది. టార్గెటెడ్ ప్రోమోషన్ రూపంలో సినిమా మీద బజ్‌ను నెమ్మదిగా పెంచుతున్నాడు. ఇది థియేటర్ల వద్ద మంచి ఓపెనింగ్స్ రాబట్టేందుకు ఉపయోగపడేలా ఉన్నది.




## దడక్ సీక్వెల్‌లో త్రిప్తి డిమ్రి

మరాఠిలో సూపర్ హిట్ అయిన సినిమా సైరాత్. రెండు వేరు వేరు కులాల మధ్య జరిగిన ప్రేమ కథగా వచ్చిన ఈ సూపర్ హిట్ సినిమా అనేక భాషల్లో రీమేక్ అయి హిట్ అయింది. అలా బాలీవుడ్ లోను దడక్ పేరుతో రీమేక్ చేసారు. శశాంక్ ఖైతాన్ దర్శకత్వంలో ఇషాంత్ కట్టర్ హీరో గా నటించగా ప్రముఖ నిర్మాత కరణ్ జోహార్ నిర్మించగా అజయ్, అతుల్ సంగీతం అందించారు. అలనాటి అందాల తార శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ ఈ సినిమాతోనే సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ– ఇచ్చింది. అయితే ఇప్పుడు ఈ సినిమాకు స్వీక్వెల్ గా దఢక్ 2 ను వస్తోంది. అయితే తీసిందే రీమేక్ సినిమా దానికి మళ్ళీ సీక్వెల్, ఏంటో బాలీవుడ్ మేకర్స్ వెర్రి అనే కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. సరైన కథలు లేక ఇలా రీమేక్స్ తో గడిపేస్తున్నారు అని టాక్ వినిపిస్తోంది. పోనీ సీక్వెల్ ను అయినా ఫస్ట్ పార్ట్ లో నటించిన వారితో చేస్తున్నారా అంటే అది లేదు. సిద్ధాంత్ చతుర్వేది హీరోగా యానిమల్ ఫెమ్ త్రిప్తి డిమ్రి హీరోయిన్ గా తెరకెక్కుతోంది దఢక్ 2. అందుకు సంబంధించి ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేసారు. ఈ సీక్వెల్ కు సాజిద్ ఇక్బాల్ దర్శకత్వం వహిస్తుండగా ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్ పై కరణ్ జోహార్ నిర్మిస్తున్నాడు. జీ స్టూడియోస్ సమర్పణలో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ ఈ నెల 11న రిలీజ్ కానుంది. అలాగే ఈ ఏడాది ఆగస్టు 1న రిలీజ్ కాబోతుంది



## నిర్మాతగానూ సక్సెస్ అందుకుంటున్న నాని

నటుడిగా మాత్రమే కాదు, నిర్మాతగా కూడా దూసుకుపోతున్నాడు నాని. నాని నిర్మించిన ప్రతీ సినిమా ఒక ప్రత్యేకతను కలిగి ఉండడంతో నిర్మాతగా ఆయన తీసే సినిమాలపై కూడా ప్రేక్షకులలో ఆసక్తి నెలకొంది. ఇటీవల 'కోర్ట్' మరియు 'హిట్ 3' వంటి సినిమాలతో నిర్మాతగా నాని భారీ విజయాలు అందుకున్నాడు. ముఖ్యంగా హిట్ ఫ్రాంఛైజీ తన ప్రొడక్షన్ హౌస్ నుంచే కొనసాగుతుండటం గమనార్హం. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు సాధించాయి. అయితే ఈ ఫేజ్‌లో నటుడిగా కన్నా నిర్మాతగా నాని ఎక్కువ సక్సెస్‌లో ఉన్నాడన్నది పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. నాని సినిమా ఎంపికలో తన టేస్ట్‌కి తగిన కథలనే సెలెక్ట్ చేస్తాడు. కథను నిర్మాతగా కాకుండా, ఒక సాధారణ ప్రేక్షకుడిగా వినడం వల్లే అతడి జడ్జ్‌మెంట్ నూరుకి నూరుపాళ్లు సక్సెస్ అవుతుంది. 'అ!' సినిమాతో నిర్మాతగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన నాని, తాజాగా హిట్ సినిమాతో తన స్థాయిని పెంచుకున్నాడు. నాని ..శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో చిరంజీవితో ఓ భారీ సినిమాను ప్రొడ్యూస్ చేయడానికి సిద్ధమవుతున్నాడు. ఇది అధికారికంగా ప్రకటించనప్పటికీ, ఇండస్ట్రీ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్ గురించి జోరుగా చర్చ నడుస్తుంది..అయితే ఈ ప్రాజెక్టు కన్నా ముందు ఒక చిన్న బడ్జెట్ సినిమా కూడా నాని నిర్మాణంలో రాబోతున్నట్టు– సమాచారం. అయితే, దాని వివరాలు ఇంకా బయటకు రాలేదు. నటుడిగా నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ప్యారడైజ్' అనే సినిమా చేస్తున్నాడు. తర్వాత సుజిత్ డైరెక్షన్‌లో మరో భారీ సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. నాని నిర్మాతగా తీసే ప్రతి ప్రాజెక్ట్‌కి తన మార్క్ టచ్ ఇవ్వడం, కాస్టింగ్ నుంచి క్రూ సెలెక్షన్ వరకు ప్రతీ స్టెప్‌లోను తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్లే ఆయన నిర్మాణంలో వస్తున్న సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి.




# సిద్ధూ కొత్త సినిమా బడాస్

టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని వరుస సినిమాలతో అలరిస్తున్నారు యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ . తాజాగా ఆయన మరో కొత్త సినిమాను ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ ఓ ఆసక్తికర పోస్టర్‌ను పంచుకుంది. 'బడాస్' పేరుతో ఇది రానున్నట్లు– తెలిపింది. రవికాంత్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్–టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది 'బడాస్' విడుదల కానుంది. మీరు ఇప్పటివరకూ హీరోలను, విలన్‌లను చూసి ఉంటారు. కానీ, ఇప్పుడు వారికి మించి చూస్తారు. ఈసారి కనికరం లేకుండా ఫైర్ సెట్ చేస్తాడు అని నిర్మాణ సంస్థ ప్రకటించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నారు సిద్ధూ జొన్నలగడ్డ. ఇటీవల 'జాక్' సినిమాతో ప్రేక్షకులను పలకరించారు. అయితే ఆ చిత్రం ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ప్రస్తుతం ఆయన 'తెలుసు కదా'లో నటిస్తున్నారు. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలు. నీరజ కోన దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది.




## బ్యాడ్ గర్ల్ మూవీకి సెన్సార్ ఓకే

తమిళం నుంచి వస్తున్న వివాదాస్పద చిత్రం బ్యాడ్ గర్ల్. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్, కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో అంజలి శివరామన్ కథానాయికగా నటిస్తుంది. వర్షా భరత్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా విడుదలకు సెన్సార్ పలు అడ్డంకులు తెలిపిన విషయం తెలిసిందే. ఈ సినిమా విషయంలో సెన్సార్ బోర్డు మీదా కోర్టు వరకు కూడా వెళ్లాడు వెట్రిమారన్. అయితే ఎన్నో వివాదాలు ఎదుర్కోన్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ చెప్పిన పలు కట్‌లకు చిత్రబృందం అంగీకరించడంతో సెన్సార్ సర్టిఫికెట్ ఇచ్చింది బోర్డు. ఈ క్రమంలోనే ఈ చిత్రం విడుదలకు సిద్ధంమైంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు– చిత్రబృందం ప్రకటించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ టీమ్ పోస్ట్ పెట్టింది. స్కూల్ స్టేజీ నుంచే తోటి విద్యార్థులలాగే తనకు ఓ బాయ్‌ఫ్రెండ్ ఉండాలనుకునే ఓ అమ్మాయి కథ ఈ చిత్రం. ఆచారాలు, కట్టుబాట్లు పాటించే కుటుంబంలో పుట్టిన ఈ అమ్మాయి తనకు నచ్చిన వాడిని ఎలా ఏంపిక చేసుకుంది. ఈ క్రమంలో ఆ అమ్మాయి జీవితంలో ఎదురైన సంఘటనలు ఏంటి అనేది ఈ సినిమా కథ. ఏ గ్రాస్ రూట్ ఫిల్మ్ కంపెనీ ప్రొడక్షన్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది




## మీతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వార్ 2'ఒకటి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ (కి) ప్రధాన పాత్రల్లో నటించారు. కియారా అడ్వాణీ హీరోయిన్‌గా కనిపించనున్నారు. తాజాగా ఆమె ఈ సినిమాపై పోస్ట్ పెట్టారు. ప్రపంచం దీన్ని ఎప్పుడు చూస్తుందా అని ఆసక్తిగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇటీవల ఈ సినిమా షూటింగ్ పూర్తయినట్లు– తెలుపుతూ తారక్, హృతిక్‌లు పోస్ట్‌లు పెట్టారు. అందులో హృతిక్ పోస్ట్‌ను షేర్ చేసిన కియారా..ఈ సినిమా విషయంలో మీరెంత ఆసక్తిగా ఉన్నారో నేనూ అలానే ఉన్నాను. మీతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఎన్టీఆర్‌తో కలిసి అయాన్ ముఖర్జీ సృష్టించిన అద్భుతాన్ని ప్రపంచం ఎప్పుడు చూస్తుందా అని ఎదురుచూస్తున్నాను. మన టీ–మ్ మొత్తం ఈ సినిమాకు ప్రాణం పోసిందని రాసుకొచ్చారు. ఇటీవల ఈ సినిమాపై పోస్ట్ పెట్టిన ఎన్టీఆర్.. హృతిక్ ఎనర్జీ తననెంతో ఆకర్షించిందని తెలిపారు. ఈ సినిమా షూటింగ్ సమయంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు– చెప్పారు.

# బీచ్‌లో హాట్‌గా, స్టైలిష్‌గా డీజే టిల్లు భామ..

ఇంతకీ డీజే టిల్లు సినిమాలో రాధికా పాత్రతో సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసింది నేహా శెట్టి. ఈ సినిమాతో సూపర్ పాపులారిటీ సంపాదించుకున్న నేహాశెట్టి చివరగా విశ్వక్ సేన్ నటించిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రంలో నటించింది. కాగా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్‌ను పక్కన పెట్టేసి సరదాగా షికారు చేసే పనిలో పడింది టిల్లు భామ. సముద్ర తీరంలో విహరిస్తూ బీచ్ అందాలను ఆస్వాదిస్తూ సేద తీరుతుంది. ఇంతకీ ఈ బ్యూటీ ఎక్కడికెళ్లిందనే కదా మీ డౌటు. ప్రపంచ ప్రఖ్యాత పర్యాటక ప్రదేశం మాల్దీవులకు వెళ్లింది నేహాశెట్టి. బీచ్‌లో బికినీలో ఓ వైపు ఎంజాయ్ చేస్తూనే.. మరోవైపు స్టైలిష్ అవుట్‌ఫిట్స్‌లో మెరిసింది. ఇప్పుడీ స్టిల్స్, వీడియోలు నెట్టింట రౌండప్ చేస్తూ కుర్రకారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి తర్వాత మరే సినిమాకు సైన్ చేయలేదు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com